


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక **PEN POWER TELUGU DAILY** ప్రశ్నించడం మన హక్కు





సంపుటి : 11 సంచిక :22 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : కాకినాడ బుధవారం 25 సెప్టెంబర్ 2024 వెల : 5/-రూ॥

VOLUME : 11 ISSUE :22 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : KAKINADA WED 25 SEPTEMBER 2024 PRICE : 5/- RS

Simultaneously Published form Kakinada,Visakhapatnam, Ongole Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur


## నమ్మకం లేకుంటే జగన్ తిరుమలకు ఎందుకు వెళ్లినట్లు?

### ట్విట్టర్ లో చంద్రబాబు ఫైర్

- అప్పట్లో తిరుమల సందర్శించినపుడు డిక్లరేషన్ ఇవ్వని విషయం గుర్తుచేసిన సీఎం
- సంప్రదాయాలపై నమ్మకం ఉంటే డిక్లరేషన్ ఇవ్వాల్సిందని వ్యాఖ్య
- శ్రీవారి భక్తుల మనోభావాలను కించపరిచారంటూ మండిపాటు



పెన్ పవర్ డెస్క్:హిందూ సంప్రదాయాలపై నమ్మకంలేనపుడు సీఎం హోదాలో జగన్ తిరుమలకు ఎందుకు వెళ్లినట్లు అంటూ ఏపీ సీఎం చంద్రబాబు ట్విట్టర్ వేదికగా మండిపడ్డారు. గతంలో జగన్ తిరుమల పర్యటనను ప్రస్తావిస్తూ... హిందూయేతరులు శ్రీవారి దర్శనానికి వెళ్లినపుడు ముందుగా డిక్లరేషన్ ఇవ్వడం సంప్రదాయమని, అందరూ దానిని పాటిస్తారని గుర్తుచేశారు. అయితే, క్రిస్టియన్ అయిన జగన్ మాత్రం డిక్లరేషన్ ఇవ్వకుండానే శ్రీవారిని దర్శించుకున్నాడని మండిపడ్డారు. శ్రీవారి భక్తుల మనోభావాలను కించపరిచారని ఆరోపించారు. గత ప్రభుత్వంలో దేవాలయాల్లో జరిగిన ఘటనల పట్ల జగన్ నిర్లక్ష్యంగా వ్యవహరించారని అన్నారు."వెంకటేశ్వర స్వామిపై నమ్మకం ఉన్న అన్యమతస్థులు కూడా తిరుమలకు వెళ్లొచ్చు. అయితే, ముందుగా శ్రీవారిపై నమ్మకం ఉందని

వివరాలు 2లో..



## తిరుమల లడ్డూ వ్యవహారంపై విచారణకు సిట్ ఏర్పాటు

సిట్ చీఫ్‌గా గుంటూరు రేంజ్ ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి నియామకం

ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసిన ఏపీ ప్రభుత్వం

సిట్ బృందంలో పలువురు కీలక అధికారులకు చోటు

పెన్ పవర్ డెస్క్: వైసీపీ ప్రభుత్వ హయాంలో తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీలో జంతు కొవ్వు కలిసిన నెయ్యిని వాడిన వివాదం ఏపీలో రాజకీయ ప్రకంపనలు సృష్టిస్తున్న విషయం తెలిసిందే. ఈ అంశంలో నిజానిజాలు తేలాలంటూ హిందూ ధార్మిక సంస్థలు, సామాన్యుల నుంచి పెద్ద ఎత్తున డిమాండ్లు వినిపిస్తున్న నేపథ్యంలో ఏపీ ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. తిరుమల లడ్డూ వ్యవహారంపై విచారణకు ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్) ఏర్పాటు చేసింది.

వివరాలు 2లో..



## విశాఖలో రెండ్రోజుల పాటు మంత్రి నారా లోకేశ్ పర్యటన

- నేడు,రేపు విశాఖలో పర్యటించనున్న మంత్రి లోకేశ్
- నేడు ఉదయం 10 గంటలకు సీఐఐ సదస్సుకు హాజరు
- ఐటీ కంపెనీల ప్రతినిధులతో సమావేశం
- పార్టీ శ్రేణులతో కీలక భేటీ

వివరాలు 2లో..

# వైకాపా నేతలు.. సనాతన ధర్మం జోలికి రావొద్దు

### ప్రకాశ్ రాజ్ ఇష్టం వచ్చినట్టు మాట్లాడొద్దు..

### లడ్డూ ఇష్యూ... హీరో కార్తీ వ్యాఖ్యలపై పవన్ ఆగ్రహం

### వైవీ సుబ్బారెడ్డి విచారణకు హాజరు కావాల్సిందే: పవన్ కల్యాణ్

- తిరుమల లడ్డూ అపవిత్రం అయిందంటే చాలా ఆవేదన కలుగుతోందన్న పవన్
- భూమన తిరుమలలో హైడ్రామా చేశారని విమర్శ
- పొన్నవోలు మదమెక్కి మాట్లాడారని మండిపాటు



పెన్ పవర్ డెస్క్:వైకాపా పాలనలో ఆలయాల్లో తప్పు జరిగిందని చెబితే అపహాస్యం చేసేవారని ఉప ముఖ్య మంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. అపవిత్రం జరిగినప్పుడు బాధ్యత ఉన్న వ్యక్తులు సమాధానం చెప్పాలన్నారు. తిరుమల లడ్డూ కల్తీ ఘటన నేపథ్యంలో పవన్ ప్రాయశ్చిత్త దీక్ష చేపట్టారు. దీనిలో భాగంగా విజయవాడ ఇంద్రకీలాద్రి దుర్గగుడిలో ఆలయ మెట్లను పవన్ శుభ్రం చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ వైకాపా నేతల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

**పొన్నవోలు వ్యాఖ్యలు బాధాకరం**

"నాపై విమర్శలు కాదు.. అపవిత్రం జరిగిందని తెలిసినప్పుడు మీ బాధ్యతేంటి? లడ్డూ ప్రసాదంలో అపవిత్రం జరిగిందంటే చాలా ఆవేదన కలుగుతోంది. ఇప్పటికీ వైకాపా నేతలు బాధ్యత లేకుండా మాట్లాడుతున్నారు. సున్నిత అంశాలపై ఆ పార్టీ నేత పొన్నవోలు సుధాకర్‌రెడ్డి వ్యాఖ్యలు బాధాకరం. ఇలాంటి పరిస్థితుల్లో పొగరుగా మాట్లాడితే ఊరుకునేది లేదు. విమర్శించే వైకాపా నేతలకు చెబుతున్నా.. సనాతన ధర్మం జోలికి రావొద్దు. తప్పు జరిగితే ఒప్పుకోండి.. లేకపోతే సంబంధం లేదని చెప్పండి.

**ప్రకాశ్‌రాజ్.. విషయం తెలుసుకుని మాట్లాడండి..**

సున్నితాంశాలపై నటుడు ప్రకాశ్‌రాజ్ విషయం తెలుసుకుని మాట్లాడాలి. ఆయనతో పాటు అందరికీ చెబుతున్నా.. విమర్శలకు ముందు ఏం జరిగిందో తెలుసుకోండి. సనాతన ధర్మంపై ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే ఊరుకునేది లేదు" అని పవన్ వ్యాఖ్యానించారు.

**ధర్మారెడ్డి కనిపించట్లేదు..**

"తిరుమలను ఇష్టారాజ్యంగా మార్చేశారు. మాజీ ఈవో ధర్మారెడ్డి ఎక్కడో కనిపించట్లేదు. విచారణకు రావాలంటే సుబ్బారెడ్డికి రికార్డులు ఇవ్వాలట.

వివరాలు 2లో..


## ఏపీలో వైన్ షాపులకు రెండు, మూడు రోజుల్లో నోటిఫికేషన్



- వైన్ షాపులను ప్రభుత్వమే నిర్వహించేలా గత ప్రభుత్వ చట్టం
- చట్టాన్ని సవరిస్తూ ఆర్డినెన్స్ తీసుకొచ్చిన కూటమి ప్రభుత్వం
- గవర్నర్ ఆమోదముద్ర వేసే అవకాశం

పెన్ పవర్ డెస్క్:ఏపీలో కొత్త వైన్ షాపుల నోటిఫికేషన్ కు రంగం సిద్ధమవుతోంది. నోటిఫికేషన్ విడుదలకు ఎక్సైజ్ శాఖ సన్నాహాలు చేస్తోంది. రెండు, మూడు రోజుల్లో నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశం ఉంది. వైన్ షాపులను ప్రభుత్వమే నిర్వహించేలా గత వైసీపీ ప్రభుత్వం చట్టం చేసిన సంగతి తెలిసిందే. ఆ చట్టాన్ని సవరించి ఆర్డినెన్స్ తీసుకురావడానికి కేబినెట్ ఆమోదం తెలిపింది.

వివరాలు 2లో..



## జానీ మాస్టర్ కస్టడీ పిటిషన్‌పై విచారణ పూర్తి... తీర్పు వాయిదా

- మహిళా కొరియోగ్రాఫర్‌పై లైంగిక ఆరోపణల కేసు
- గోవాలో జానీ మాస్టర్‌ను అరెస్ట్ చేసిన నార్సింగి పోలీసులు
- ఐదు రోజుల పాటు కస్టడీకి అప్పగించాలని పోలీసుల పిటిషన్

వివరాలు 2లో..

## దేవినేని అవినాశ్, తలశిల రఘురాం విచారణకు సహకరించడం లేదు

- టీడీపీ కేంద్ర కార్యాలయంపై దాడి కేసు
- దేవినేని, తలశిలను విచారించిన పోలీసులు
- తెలియదు, మర్చిపోయాం అంటూ సమాధానాలు చెప్పారన్న సీఐ



వివరాలు 2లో..



## ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కు మద్దతు ప్రకటించిన కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్

- సనాతన ధర్మంపై పవన్ వ్యాఖ్యలను సమర్థించిన బీజేపీ ఎంపీ
- పవన్ శక్తిమంతమైన మాటలు మాట్లాడారన్న బండి సంజయ్
- సనాతనం ధర్మ జోలికొస్తే మౌనంగా ఉండబోమన్న కేంద్ర సహాయ మంత్రి

పెన్ పవర్ డెస్క్:"హిందూ ధర్మం జోలికి ఎవరూ రావొద్దు. హిందువులకు మనోభావాలు ఉండవా? ఆలయాలలో అపవిత్రమైన పనులు జరుగుతుంటే చూస్తూ ఊరుకోవాలా...

వివరాలు 2లో..

## ఏపీలో నామినేటెడ్ పోస్టుల భర్తీ.. 20 కార్పొరేషన్లకు ఛైర్మన్ల నియామకం

- జనసేనకు 3, బీజేపీకి ఒక పోస్టు కేటాయింపు
- ఆర్టీసీ ఛైర్మన్‌గా కొనకళ్ల నారాయణ
- వక్ఫ్ బోర్డు ఛైర్మన్‌గా అబ్దుల్ అజీజ్
- శాప్ ఛైర్మన్‌గా రవి నాయుడు
- 20 సూత్రాల అమలు కమిటీ ఛైర్మన్‌గా లంకా దినకర్

వివరాలు 2లో..

పెన్ పవర్ డెస్క్:ఏపీలో పలు నామినేటెడ్ పోస్టులను భర్తీ చేస్తూ ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇవాళ మొత్తం 20 కార్పొరేషన్లకు ఛైర్మన్లను నియమించింది. అలాగే ఒక కార్పొరేషన్‌కు వైస్ ఛైర్మన్, వివిధ కార్పొరేషన్లకు సభ్యులను కూటమి ప్రభుత్వం ప్రకటించింది. ఇందులో జనసేన నుంచి ముగ్గురు, బీజేపీ నుంచి ఒకరికి అవకాశం దక్కింది. ఇక ఆర్టీసీ ఛైర్మన్‌గా కొనకళ్ల నారాయణ, వక్ఫ్





## శ్రీలంక కొత్త ప్రధానిగా హరిణి అమరసూర్య ప్రమాణం

అమరసూర్యతో ప్రమాణం చేయించిన దేశాధ్యక్షుడు

బండారు నాయకే తర్వాత ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన మహిళా నేత అమరసూర్య

కేబినెట్ మంత్రులుగా మరో ఇద్దరు ప్రమాణం

వివరాలు 2లో..




## భారత్ కు దూరమేనా....

అనుర కుమార దిసనాయకే... వామపక్ష భావాలున్న ఒక నాయకుడు శ్రీలంక అధ్యక్షుడిగా ఎన్నికవడం ఇదే తొలిసారి.అనుర కుమార దిసనాయకే, జనతా విముక్తి పెరమునె (జేవీపీ) పార్టీకి చెందినవారు. లోతైన వామపక్ష భావజాలం కలిగిన పార్టీగా జేవీపీ పేరుగాంచింది.ఎక్కువగా మధ్యేవాద, మితవాద నాయకులే పాలిస్తున్న శ్రీలంకను ఇప్పుడు ఒక వామపక్ష నాయకుడు పాలించనుండటం అక్కడి రాజకీయల్లో వచ్చిన చెప్పుకోదగిన మార్పు.జేవీపీకి ఉన్న భారత వ్యతిరేక వైఖరి.. వామపక్ష ధోరణి కారణంగా దిసనాయకే ప్రభుత్వం ఇప్పుడు శ్రీలంకను చైనాకు చేరువ చేసి, భారత్‌కు దూరం చేస్తుందా? అనేది చాలామందికి కలుగుతున్న ప్రశ్న.అధ్యక్ష ఎన్నికల్లో మొత్తం 38 మంది అభ్యర్థులు పోటీ చేశారు. కొత్త అధ్యక్షుడిని ఎన్నుకోవడానికి శ్రీలంక చరిత్రలో తొలిసారి ప్రాధాన్యత ఓట్లను లెక్కించాల్సి వచ్చింది.దిసనాయకే, పొరుగు దేశాలైన చైనా, భారత్‌లతో ఎలా వ్యవహరిస్తారనేది కీలకంగా మారనుంది.జనతా విముక్తి పెరమునెకి భారతదేశంపై అనుకూల దృక్పథం లేదు. లంక అధ్యక్ష ఎన్నికల్లో విజయం సాధించి అనుర కుమార దిసనాయకే అందరి దృష్టినీ ఆకర్షించారు.గత ఎన్నికల్లో కేవలం 3 శాతం ఓట్లకే పరిమితమైన ఈయన, ఈసారి ఏకంగా అధ్యక్ష పీఠాన్ని కైవసం చేసుకున్నారు.అనుర కుమార దిసనాయకే 1968 నవంబర్ 24న అనురాధపురం జిల్లాలోని తంబుతెగామ ప్రాంతంలో జన్మించారు.తంబుతెగామ కామినీ మహా విద్యాలయం, తంబుతెగామ సెంట్రల్ కాలేజీలో చదువుకున్నారు. ఆ తర్వాత పెరదేనియా యూనివర్సిటీలో చేరారు.అనుర కుమారకు చదువుకునే రోజుల నుంచే రాజకీయాలపై ఆసక్తి ఉండేది.ఈయన 19 ఏళ్ల వయసులో, శ్రీలంకలోని వామపక్ష పార్టీ జనతా విముక్తి పెరమునె(జేవీపీ)లో చేరారు.అనంతరం పెరదేనియా యూనివర్సిటీ నుంచి బయటికొచ్చేసి, కెళని యూనివర్సిటీలో చేరారు.జేవీపీ ఈయన్ను సోషలిస్ట్ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ నేషనల్ ఆర్గనైజర్‌గా నియమించింది. ఆ పార్టీ సెంట్రల్ వర్కింగ్ కమిటీలోనూ చోటు కల్పించింది.2000లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో గెలిచి తొలిసారి పార్లమెంట్‌లో అడుగుపెట్టారు.ముఖ్యంగా 1980లలో, శ్రీలంక వ్యవహారాల్లో భారతదేశ ప్రమేయాన్ని ఆ పార్టీ తీవ్రంగా విమర్శించింది. శ్రీలంక అంతర్యుద్ధం సమయంలో తమిళ వేర్పాటువాద ఉద్యమాలకు మద్దతు ఇవ్వడంలో భారత్ పాత్ర వారికి నచ్చలేదు.శ్రీలంక విషయంలో భారత్ ఆధిపత్య వైఖరిని ప్రదర్శించిందని జేవీపీ ఆరోపించింది.వామపక్ష ధోరణి కారణంగా దిసనాయకే సహజంగా భారత్ కంటే చైనా వైపు ఎక్కువ మొగ్గు చూపుతారనేది సాధారణ భావన.శ్రీలంక పట్ల భారత్ అనుసరిస్తున్న విధానాన్ని కూడా జనతా విముక్తి పెరమునె చాలా కాలం విమర్శించింది.శ్రీలంక అధ్యక్ష ఎన్నికల ప్రచారం చివరి దశలో సెప్టెంబర్ 16న జరిగిన రాజకీయ చర్చా కార్యక్రమంలో భారత్‌పై ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు.ఒకవేళ తాను అధ్యక్షుడిగా ఎన్నికైతే శ్రీలంకలో అదానీ గ్రూపు పెట్టుబడులున్న పవన విద్యుత్ ప్రాజెక్టును రద్దు చేస్తానని ఆయన అన్నారు.శ్రీలంక సార్వభౌమత్వానికి ఈ ప్రాజెక్ట్ విరుద్ధమని ఆయన వ్యాఖ్యానించారు.ఈ పరిణామాలన్నీ అనుర కుమార దిసనాయకేపై భారత్‌కు వ్యతిరేకి అనే ముద్ర వేశాయి.భారత్‌పై జేవీపీకి వ్యతిరేక వైఖరి ఉన్నప్పటికీ, 'దిసనాయకే'ను భారత విధానకర్తలు దూరం పెట్టలేదు.భారత్ కొంతకాలం నుంచి దిసనాయకేతో సంప్రదింపులు జరుపుతోంది. ఈ ఏడాది ఆరంభంలో ఆయనను భారత్‌కు ఆహ్వానించింది. భారత్‌లోని కీలక నాయకులతో ఆయన సమావేశమయ్యారు. శ్రీలంక కొత్త అధ్యక్షుడితో సంబంధాలు కొనసాగించడానికి భారత్ ఆసక్తితో ఉందని దీన్నిబట్టి అర్థం అవుతోంది. తమ పొరుగు దేశాల్లో జరిగే పరిణామాల గురించి భారత్ ఎప్పుడూ జాగ్రత్తగా ఉంటుంది" అని ప్రొఫెసర్ జేవియర్ అన్నారు.భారత ప్రభుత్వం ఫిబ్రవరిలో దిసనాయకేను దిల్లీకి ఆహ్వానించింది. ఆయన అప్పుడు పంజాబ్‌లో కూడా పర్యటించారు. చాలామంది ప్రముఖ నేతలను కలిశారు. భారత్ పట్ల జేవీపీకి ఉన్న చారిత్రక వైఖరి గురించి వారికి స్పష్టంగా తెలుసు. శ్రీలంక అధ్యక్ష ఎన్నికల విషయంలో భారత్ మొదటి నుంచి అప్రమత్తంగానే ఉంది.అధ్యక్ష ఎన్నికల షెడ్యూల్ ప్రకటించి, ఎన్నికల ప్రక్రియ జరుగుతున్నప్పుడు శ్రీలంకలోని భారత రాయబారి సంతోష్ ఝా మాట్లాడుతూ.. "మేం ఏ అభ్యర్థికీ మద్దతు ఇవ్వడం లేదు. ఎవరు గెలిచినా కొత్త అధ్యక్షుడితో కలిసి పని చేసేందుకు సిద్ధంగా ఉన్నాం" అని అన్నారు.దిసనాయకేను సంతోష్ ఝా వ్యక్తిగతంగా కలవడం అనేది శ్రీలంక కొత్త ప్రభుత్వంతో కలిసి పనిచేయాలనే భారత ప్రభుత్వ ఉద్దేశాన్ని చాటుతోంది.ఎన్నికల ఫలితాలు వచ్చిన వెంటనే భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కూడా దిసనాయకేకు శుభాకాంక్షలు తెలిపారు.దిసనాయకే, భారత్‌ల మధ్య కీలక వివాదాంశం శ్రీలంకలోని అదానీ పవన విద్యుత్ ప్రాజెక్ట్. 2023 ఫిబ్రవరిలో ఈ ప్రాజెక్టును ఆమోదించారు.తన ఎన్నికల ప్రచార సభల్లో దిసనాయకే ఈ ప్రాజెక్టును ప్రస్తావించారు.శ్రీలంక సార్వభౌమత్వానికి ఈ ప్రాజెక్ట్ విరుద్ధమని ఆయన వ్యాఖ్యానించారు.భారత్‌కు చెందిన అదానీ గ్రీన్ ఎనర్జీ కంపెనీ ఈ ప్రాజెక్టులో 442 మిలియన్ డాలర్లు (సుమారు రూ. 3,700 కోట్లు) పెట్టుబడి పెడుతోంది. మన్నార్, పూనగారిలో విండ్ ఫార్మ్‌ను అభివృద్ధి చేస్తోంది.పర్యావరణం, విద్యుత్ అధిక ధరల కారణంగా అనేక వర్గాల నుంచి ఈ ప్రాజెక్టుపై వ్యతిరేకత వ్యక్తమవుతోందిఇప్పుడు దిసనాయకే కూడా ఈ ప్రాజెక్టును వ్యతిరేకించడంతో భారత వ్యతిరేక వైఖరిని అనుసరించే అవకాశం ఉందని కొందరు అంచనా వేస్తున్నారు.'అదానీ ప్రాజెక్టు విషయానికొస్తే అదొక వివాదాస్పద అంశం. జేవీపీ మాత్రమే కాకుండా పర్యావరణ బృందాలు, ఇతర రాజకీయ పార్టీలు కూడా దీనిపై ఆందోళనల వ్యక్తంచేశాయి. కాబట్టి ఈ విషయంలో దిసనాయకే వ్యతిరేకతను మొత్తంగా భారత వ్యతిరేక వైఖరిగా చూడకూడదు. మోదీ, అదానీలు ఈ ప్రాజెక్టును పునఃపరిశీలించాలి" అని కొలంబో యూనివర్సిటీ ఎమెరిటస్ ప్రొఫెసర్ జయదేవ ఉయాంగోడ అన్నారు.ఈఅంశంపై జాఫ్నా యూనివర్సిటీకి చెందిన అహిలాన్ కదిర్‌గామర్ కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.దిసనాయకే విదేశాంగ విధాన నిర్ణయాలను ప్రభావితం చేసే మరో కీలక అంశం శ్రీలంక ఎదుర్కొంటున్న తీవ్ర ఆర్థిక సంక్షోభం.పెరుగుతున్న ద్రవ్యోల్బణం, విదేశీ నిల్వలు అడుగంటడం, అంతర్జాతీయ రుణదాతల వద్ద భారీగా తీసుకున్న అప్పుల కారణంగా శ్రీలంకకు ఇప్పుడు వీలైనంత సహాయం అవసరం

# వైకాపా నేతలు.. సనాతన ధర్మం జోలికి రావొద్దు

- మొదటి పేజీ తరువాయి

సనాతన ధర్మంపై పోరాటం చేస్తే నన్నెవరూ ఆపలేరు. ఈ నేల అన్ని మతాలను గౌరవిస్తుంది" అని పవన్ అన్నారు.

**లడ్డూ ఇష్యూ... హీరో కార్తీ వ్యాఖ్యలపై పవన్ ఆగ్రహం**

తమిళ హీరో కార్తీ కొత్త సినిమా 'సత్యం సుందరం' ప్రీ రిలీజ్ ఈవెంట్ లో లడ్డూలపై జోకులు పేలడం పట్ల ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. లడ్డూను ఉద్దేశించి కార్తీ చేసిన వ్యాఖ్యలను ఖండించారు. వివరాల్లోకి వెళితే... హీరో కార్తీ తాజా చిత్రం 'సత్యం సుందరం' ప్రీరిలీజ్ ఈవెంట్ నిన్న హైదరాబాద్ లో జరిగింది. ఈ ఈవెంట్ లో... 'లడ్డూ కావాలా నాయనా' అని కార్తీని యాంకర్ ప్రశ్నించింది. దీనికి సమాధానంగా ఇప్పుడు లడ్డూ గురించి వద్దు... అది చాలా సెన్సిటివ్ మ్యాటర్ అని కార్తీ చెప్పారు. 'మీకోసం మోతిచూర్ లడ్డూ తెప్పిస్తాం' అని యాంకర్ అడగడంతో... ఇప్పుడు లడ్డూ గురించి వద్దు అని కార్తీ నవ్వుతూ అన్నారు. ఈ సందర్భంగా అక్కడ నవ్వులు విరబూశాయి. ఈ ఘటనపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సినిమా వాళ్లు మాట్లాడేటప్పుడు సనాతన ధర్మానికి మద్దతుగా మాట్లాడాలని... లేకపోతే నోరు మూసుకుని కూర్చోవాలని అన్నారు. లడ్డూ మీద నిన్న ఒక సినిమా ఫంక్షన్ లో జోకులేశారని...

అలాంటి మాటలు మాట్లాడే ప్రయత్నం చేయొద్దని హెచ్చరించారు. మీమీద తనకు గౌరవం ఉందని... మీ నటన తనకు నచ్చుతుందని చెప్పిన పవన్... ఒక మాట మాట్లాడే ముందు వెయ్యిసార్లు ఆలోచించుకోవాలని అన్నారు. సినీ ప్రేక్షకులు కూడా సనాతనధర్మాన్ని గౌరవించాలని... మీరు అభిమానించే హీరోలకంటే ధర్మం గొప్పదనే విషయాన్ని గుర్తుంచుకోవాలని హితవు పలికారు.

## శ్రీలంక కొత్త ప్రధానిగా హరిణి అమరసూర్య ప్రమాణం

**పెన్ పవర్ డెస్క్:**శ్రీలంక కొత్త ప్రధానిగా 54 ఏళ్ల హరిణి అమరసూర్య నియమితులయ్యారు. ఈరోజు ఆమె ప్రమాణ స్వీకారం చేశారు. నేషనల్ పీపుల్స్ పవర్‌కు చెందిన 54 ఏళ్ల హరిణి అమరసూర్యతో ఆ దేశాధ్యక్షుడు అనుర కుమార దిసనాయకే ప్రమాణ స్వీకారం చేయించారు. మరో ఇద్దరిని కేబినెట్ మంత్రులుగా నియమించారు. సిరిమావో బండారు నాయకే తర్వాత శ్రీలంకలో ప్రధాని పదవి చేపట్టిన మహిళా నేత హరిణి అమరసూర్య కావడం గమనార్హం. ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన హరిణికి న్యాయ, విద్య, కార్మిక, పరిశ్రమలు, శాస్త్ర సాంకేతిక శాఖ, ఆరోగ్యం, పెట్టుబడులు వంటి కీలక శాఖలను కేటాయించారు.అధ్యక్ష ఎన్నికల అనంతరం అధికార మార్పిడిలో భాగంగా దినేశ్ గుణవర్ధన తన ప్రధాని పదవికి నిన్న రాజీనామా చేశారు. శ్రీలంకలో హక్కుల కార్యకర్తగా, యూనివర్సిటీ అధ్యాపకురాలిగా గుర్తింపు పొందిన హరిణి ఆ దేశ మూడో మహిళా ప్రధానిగా చరిత్రను సృష్టించారు. సిరిమావో బండారునాయకే, చంద్రికా కుమారతుంగ తర్వాత మరో మహిళ శ్రీలంక ప్రధాని పీఠం అధిష్ఠించడం ఇదే ప్రథమం.

## జానీ మాస్టర్ కస్టడీ పిటిషన్‌పై విచారణ పూర్తి... తీర్పు వాయిదా

**పెన్ పవర్ డెస్క్:**లైంగిక వేధింపుల కేసులో అరెస్టైన జానీ మాస్టర్ కస్టడీ పిటిషన్‌పై రంగారెడ్డి కోర్టులో వాదనలు పూర్తయ్యాయి. కోర్టు... తీర్పును రేపటికి వాయిదా వేసింది. జానీ మాస్టర్‌ను ఐదు రోజుల పాటు తమ కస్టడీకి అప్పగించాలని నార్సింగి పోలీసులు నిన్న పిటిషన్ దాఖలు చేశారు. ఈ కస్టడీ పిటిషన్‌పై కోర్టు ఈరోజు విచారణ జరిపింది. విచారణ అనంతరం తీర్పును వాయిదా వేసింది.ఓ మహిళా కొరియోగ్రాఫర్‌పై లైంగిక వేధింపుల కేసులో ఈ నెల 19న నార్సింగి పోలీసులు గోవాలో అరెస్ట్ చేశారు. పీటీ వారెంట్‌పై గోవా నుంచి అతనిని హైదరాబాద్‌కు తరలించారు. ఆ తర్వాత అతనిని రంగారెడ్డి కోర్టులో హాజరుపరచడంతో... కోర్టు అతనికి 14 రోజుల జ్యుడిషియల్ రిమాండ్ విధించింది.

## నమ్మకం లేకుంటే జగన్ తిరుమలకు ఎందుకు వెళ్లినట్లు?

- మొదటి పేజీ తరువాయి

డిక్లరేషన్ ఇవ్వాలి. అన్యమతస్థులు ఎవరైనా సరే దీనికి అతీతులు కారు. అయితే, జగన్ మాత్రం ఈ పద్ధతిని పాటించలేదు. ప్రజలు అధికారం ఇచ్చింది సంప్రదాయాలకు వ్యతిరేకంగా పనిచేయడానికి కాదు అనే విషయం జగన్ గుర్తించలేదు. సంప్రదాయాన్ని గౌరవించకపోతే తిరుమల ఎందుకు వెళ్లారని ప్రశ్నించినందుకు మమ్మల్ని బూతులు తిట్టారు. రథం కాలిపోతే.. తేనెటీగలు కారణమని అన్నారు. తిరుమల పోటులో అగ్ని ప్రమాదం జరిగితే ఏమవుతుందంటూ నిర్లక్ష్యంగా మాట్లాడారు. అధికారంలో ఉన్నామనే అహంకారంతో భక్తుల మనోభావాలు దెబ్బతీశారు. అందుకే భగవంతుడికి అందరం క్షమాపణ చెప్పాలి. ఇక ఆయనే చూసుకుంటాడు. అపచారం చేసి ఆ అబద్ధాలను నిజాలుగా చేయాలని చూడటం స్వామి ద్రోహం" అని చంద్రబాబు ట్వీట్ చేశారు.

## ఏపీలో నామినేటెడ్ పోస్టుల భర్తీ.. 20 కార్పొరేషన్లకు చైర్మన్ల నియామకం

- మొదటి పేజీ తరువాయి

బోర్డు ఛైర్మన్‌గా అబ్దుల్ అజీజ్, శాప్ ఛైర్మన్‌గా రవి నాయుడిని, 20 సూత్రాల అమలు కమిటీ ఛైర్మన్‌గా లంకా దినకర్‌ను ప్రభుత్వం నియమించింది.99 మందితో మొదటి నామినేటెడ్ పదవుల జాబితాను ప్రకటించిన కూటమి ప్రభుత్వం బీసీ, ఎస్సీ, మైనార్టీ, ఎస్టీలకు పెద్ద పీట వేసింది. 11 మంది క్లస్టర్ ఇంఛార్జ్‌లకు పదవులు ఇచ్చింది. ఇందులో ఒక క్లస్టర్ ఇంఛార్జ్‌కు ఏకంగా ఛైర్మన్ పదవి దక్కడం గమనార్హం. అలాగే మరో ఆరుగురు యూనిట్ ఇంఛార్జ్‌లకు కూడా పదవులు దక్కాయి. ఇక తాజాగా ప్రకటించిన 99 పదవుల్లో యువతకు ప్రాధాన్యం దక్కింది. పార్టీ కోసం క్షేత్ర స్థాయిలో కష్టపడిన సామాన్య కార్యకర్తలకు సీఎం చంద్రబాబు పదవులు కట్టబెట్టారు.

**20 కార్పొరేషన్ల చైర్మన్లు వీరే..**

ఏపీఎస్ ఆర్టీసీ చైర్మన్ – కొనకళ్ల నారాయణ
వక్ఫ్ బోర్డు – అబ్దుల్ అజీజ్
శాప్ – రవి నాయుడు
హౌసింగ్ బోర్డు – బత్తుల తాతయ్య బాబు
20 సూత్రాల అమలు కమిటీ – లంకా దినకర్ (బీజేపీ)
ఏపీ ట్రైకార్ – బొరగం శ్రీనివాసులు
ఏపీ మారిటైమ్ బోర్డు – దామచర్ల సత్య
ఎస్ఈఈడీఏపీ – దీపక్ రెడ్డి
విత్తనాభివృద్ధి సంస్థ – మన్నె సుబ్బారెడ్డి
ఏపీఐఐసీ – మంతెన రామరాజు
మార్క్ ఫెడ్ – కర్రోత్తు బంగార్రాజు
ఏపీ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ – నూకసాని బాలాజీ
పద్మశాలి వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ – నందం అబద్దయ్య
ఏపీ అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ – పీలా గోవింద సత్యనారాయణ
లెదర్ ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ – పిల్లి మాణిక్యాలరావు
ఏపీ స్టేట్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ కౌన్సిల్ – పీతల సుజాత
ఏపీ స్టేట్ సివిల్ సప్లయ్స్ కార్పొరేషన్ – తోట మెహర్ సీతారామ సుధీర్(జనసేన)
ఏపీ ఎంఎస్ఎంఈ డీసీ – తమ్మిరెడ్డి శివశంకర్(జనసేన)
ఏపీ టీఐడీసీవో – వేములపాటి అజయ్ కుమార్ (జనసేన)
ఏపీటీపీసీ – వజ్జ బాబురావు
ఏపీఎస్ ఆర్టీసీ వైస్ చైర్మన్ – పీఎస్ మునిరత్నం

## ఏపీలో వైన్ షాపులకు రెండు, మూడు రోజుల్లో నోటిఫికేషన్

- మొదటి పేజీ తరువాయి

గవర్నర్ ఆమోదం కోసం ఆర్డినెన్స్ ను రాష్ట్ర ప్రభుత్వం రాజ్ భవన్ కు పంపనుంది. దీనికి రేపే గవర్నర్ ఆమోదం తెలిపే అవకాశం ఉంది. మొత్తం 3,736 షాపులకు ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేయనుంది.

## తిరుమల లడ్డూ వ్యవహారంపై విచారణకు సిట్ ఏర్పాటు

- మొదటి పేజీ తరువాయి

సిట్ చీఫ్‌గా గుంటూరు రేంజ్ ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠిని నియమించింది. ఈ మేరకు నేడు ఉత్తర్వులు జారీ చేసింది.ఈ ప్రత్యేక దర్యాప్తు బృందంలో విశాఖ రేంజ్ డీఐజీ గోపీనాథ్ జెట్టి, కడప ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఉండనున్నారు. వీరితో పాటు మరికొందరు డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలు ఉండనున్నారని ప్రభుత్వం వివరించింది.కాగా లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వాడకం వ్యవహారంపై సిట్ వేస్తామని ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ఇదివరకే సంకేతాలు ఇచ్చారు. సిట్ చీఫ్ ఎంపికపై కసరత్తు పూర్తవడంతో ప్రభుత్వం ఇవాళ ఈ ప్రకటన చేసింది.

## దేవినేని అవినాశ్, తలశిల రఘురాం విచారణకు సహకరించడం లేదు

- మొదటి పేజీ తరువాయి

**పెన్ పవర్ డెస్క్:**టీడీపీ కేంద్ర కార్యాలయంపై దాడి చేసిన కేసులో వైసీపీ నేతలు దేవినేని అవినాశ్, తలశిల రఘురామ్ లను మంగళగిరి పోలీసులు విచారిస్తున్న సంగతి తెలిసిందే. అయితే వీరిద్దరూ విచారణకు సహకరించడం లేదని సీఐ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ విషయాన్ని సుప్రీంకోర్టు దృష్టికి తీసుకువెళతామని చెప్పారు. అవినాశ్, రఘురాంలను పోలీసులు ఈరోజు విచారణకు పిలిచారు. ఉదయం 10 గంటల నుంచి 11 గంటల వరకు తలశిల రఘురాంను విచారించారు. ఆ తర్వాత మధ్యాహ్నం 12 గంటల నుంచి 1.30 గంటల వరకు అవినాశ్ ను విచారించారు. పోలీసులు రఘురాంను 7 ప్రశ్నలు, అవినాశ్ ను 11 ప్రశ్నలు అడిగారు. అయితే అన్ని ప్రశ్నలకు గుర్తులేదు, మర్చిపోయాం, తెలియదు అని వారు సమాధానాలు చెప్పారని సీఐ తెలిపారు.

## ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కు మద్దతు ప్రకటించిన కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్

- మొదటి పేజీ తరువాయి

సనాతన ధర్మంపై అడ్డగోలుగా మాట్లాడితే మాత్రం చూస్తూ ఊరుకునేది లేదు" అంటూ ఇవాళ (మంగళవారం) ఇంద్రకీలాద్రి వేదికగా ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నిప్పులు చెరిగిన సంగతి తెలిసిందే. తాజాగా, పవన్ కల్యాణ్ కు కేంద్ర సహాయ మంత్రి, బీజేపీ సీనియర్ నేత బండి సంజయ్ సంపూర్ణ మద్దతు ప్రకటించారు.ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ శక్తిమంతమైన మాటలు మాట్లాడారని, సంపూర్ణంగా ఆయనకు మద్దతుగా నిలుస్తానని బండి సంజయ్ పేర్కొన్నారు." సనాతన ధర్మంతో ఎవరైనా పెట్టుకుంటే మా హిందువులమంతా న్యాయబద్ధంగా గొంతు విప్పుతాం. లౌకికవాదం అనేది రెండు మార్గాలు ఉన్న వీధి లాంటిది. ఇతరులు మమ్మల్ని కొడుతుంటే దెబ్బలు తింటామని భావిస్తున్నారేమో అది జరగదు. పంచింగ్ బ్యాగ్స్ మాదిరిగా మౌనంగా ఉండబోము" అని బండి సంజయ్ వ్యాఖ్యానించారు.ఈ మేరకు ఎక్స్ వేదికగా బండి సంజయ్ స్పందించారు. "పరిత్రాణాయ సాధూనాం వినాశాయ చ దుష్కృతామ్. ధర్మసంస్థాపనార్థాయ సంభవామి యుగే యుగే" అని జోడించారు.

## విశాఖలో రెండ్రోజుల పాటు మంత్రి నారా లోకేశ్ పర్యటన

**పెన్ పవర్ డెస్క్:**ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ రెండ్రోజుల పాటు విశాఖలో పర్యటించనున్నారు. రేపు, ఎల్లుండి ఆయన విశాఖలో పలు కార్యక్రమాలకు హాజరుకానున్నారు. సెప్టెంబరు 25వ తేదీ ఉదయం 10 గంటలకు సీఐఐ సదస్సులో పాల్గొంటారు. తన పర్యటన సందర్భంగా పలు ఐటీ కంపెనీల ప్రతినిధులతో భేటీ కానున్నారు. టీడీపీ కార్యకర్తలు, నేతలతో సమావేశం నిర్వహించనున్నారు.

**సీఎం చంద్రబాబును కలవనున్న కొత్తగా నామినేటెడ్ పోస్టులకు ఎంపికైన నేతలు**

కూటమి ప్రభుత్వం ఇవాళ 99 మందితో నామినేటెడ్ పోస్టుల తొలి జాబితా ప్రకటించింది. ఈ నేపథ్యంలో, కొత్తగా నామినేటెడ్ పోస్టులకు ఎంపికైన వారు రేపు సీఎం చంద్రబాబును కలవనున్నారు. నూతనంగా ఎంపికైన కార్పొరేషన్ల చైర్మన్లు రేపు ఉండవల్లిలోని సీఎం నివాసానికి రావాలని పిలుపు అందింది. ఈ సమావేశంలో కార్పొరేషన్ల చైర్మన్లకు చంద్రబాబు దిశానిర్దేశం చేయనున్నారు.

# స్వర్ణాంధ్ర సాధనలో భాగస్వామ్యం కావాలి: కలెక్టర్ నాగరాణి



**పోడూరు, పెన్ పవర్, సెప్టెంబర్ 24:** స్వర్ణాంధ్ర విజన్ - 2047 ప్లాన్‌పై ప్రభుత్వానికి సూచనలు/అభిప్రాయాలను అందజేసి.. ప్రతి ఒక్కరు భాగస్వామ్యులు కావాలని మంగళవారం ఒక ప్రకటనలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ప్రజలకు పిలుపునిచ్చారు. స్వర్ణాంధ్ర 2047 కోసం ప్రజలు, విజ్ఞులు, విభిన్న రంగాల్లో విశిష్ట ప్రతిభ చూపే వ్యక్తులు, సంస్థల తరపున ప్రతినిధులు, విద్యార్థినీ విద్యార్థులు తమ అమూల్యమైన సూచనలు, సలహాలు ఇవ్వడం ద్వారా స్వర్ణాంధ్ర సాధనలో పాలుపంచుకోవాలని కలెక్టర్ చదలవాడ నాగరాణి సూచించారు.

10 YEAR ANNIVERSARY 2014 - 2024
పెన్ పవర్
ఉభయ గోదావరి
కాకినాడ । డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ । తూర్పు గోదావరి । పశ్చిమ గోదావరి । ఏలూరు

# స్వయం ఉపాధి యూనిట్ల స్థాపనకు బ్యాంకర్లు తోడ్పాటును అందించాలి. కలెక్టర్








**అమలాపురం, పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 24:** వ్యవసాయ ఆధారిత ప్రాంతం కోనసీమ జిల్లాలో ప్రాథమిక రంగ సెక్టర్ గా ఉన్న వ్యవసాయం, వాటి అనుబంధ స్వయం ఉపాధి యూనిట్ల స్థాపనకై రుణాల కల్పనలో ప్రాధాన్యం ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ బ్యాంకర్లకు పిలుపునిచ్చారు. మంగళవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా సంప్రదింపుల కమిటీ, జిల్లాస్థాయి సమీక్షా కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వార్షిక రుణ ప్రణాళికగా 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను వివిధ రంగాలకు కలిపి రూ. 14, 259 కోట్లు లక్ష్యంగా నిర్దేశించిందిగా జూన్ 30 నాటికి రూ. 5,965 కోట్ల మేర రుణాల కల్పనతో సుమారుగా 41.80 శాతం మేర లక్ష్య సాధన జరిగిందన్నారు. ప్రతి బ్యాంకు బ్రాంచి మేనేజర్లు తమకు నిర్దేశించిన వార్షిక రుణ లక్ష్యాలు చేరుకోవాలన్నారు. తొలుతగా గత సమావేశంలో మినిట్స్ పై తీసుకున్న చర్యలను సమీక్షించారు. అదేవిధంగా పేదరిక నిర్మూలనే ధ్యేయంగా ప్రభుత్వ ప్రాధాన్య పథకాల అమల్లో భాగస్వాములు కావాలని బ్యాంకర్లకు జిల్లా కలెక్టర్ సూచించారు. అత్యంత కీలకమైన వ్యవసాయం, పారిశ్రామిక రంగాలతో పాటు స్వయం ఉపాధి కల్పన పథకాలకు ప్రాధాన్యమివ్వాలని జిల్లా కలెక్టర్ బ్యాంకుల ప్రతి నిధులకు సూచించారు. ఈ సందర్భంగా వార్షిక రుణ ప్రణాళిక లక్ష్యాల సాధన, వ్యవసాయం, ఎంఎస్ఎంఈ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలు-బ్యాంకు లింకేజీ, ఆర్థిక సాక్షరత కార్యక్రమాలు, సుస్థిర అభివృద్ధి లక్ష్యాల్లో బ్యాంకింగ్ రంగానికి సంబంధించిన అంశాల్లో పురోగతి తదితరాలపై చర్చించారు. తొలుత ఎల్డీఎం వర్మ జీవనోపాదులు పెంపు, గ్రామీణ శిక్షణ కార్యక్రమాలు, వార్షిక రుణ ప్రణాళికలో సాధించిన పురోగతి, ప్రస్తుతం నడుస్తున్న యూనిట్లులో ఉత్పాదకను పెంపుదలకే చేపట్టిన చర్యలు, ప్రధాన మంత్రి ఉపాధి కల్పనా పథకం, మత్స్య, పశుసంవర్ధక శాఖలలో ప్రభుత్వ రుణంతో ముడి పడి ఉన్న పథకాల అమలు తీరు, స్వయం సహాయక సంఘాల ద్వారా ఉత్పాదకత యూనిట్లు మంజూరు, టీడ్కో గృహ నిర్మాణాల రుణాల కల్పన రీపేమెంట్, ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన, ప్రధానమంత్రి ముద్ర యోజన నాబార్డ్ ద్వారా యూనిట్లు స్థాపన ప్రధాన మంత్రి సూర్య ఘర్ యోజన చిన్న తరహా అభివృద్ధి బ్యాంకు ద్వారా యూనిట్లు స్థాపన, ఇత్యాది అంశాలలో పురోగతిని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. జిల్లాలో మొత్తం 294 బ్యాంకు బ్రాంచిలు వున్నట్టు తెలిపారు. 2024-25 ఆర్థిక సంవత్సర వార్షిక రుణ ప్రణాళిక లక్ష్యాల సాధనను వివరించారు. చిన్న, మధ్య తరహా సంస్థలకు సంబందించిన లక్ష్యాలు, సాధించిన ప్రగతిని తెలియజేశారు. బ్యాంకులు, బ్రాంచీల వారీగా ప్రగతి ప్రజా సంక్షేమం లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన వివిధ పథకాలు, కార్యక్రమాలు విజయవంతంగా అమలు చేయడంలో బ్యాంకులది కీలకపాత్రని, ప్రభుత్వ ప్రాధాన్యతల ఆధారంగా బ్యాంకులు, బ్రాంచీల వారీగా లక్ష్యాల సాధనకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రవేశపెట్టిన పథకాల ద్వారా పూర్తి స్థాయిలో సమాజానికి ప్రయోజనాలు లభించేలా బ్యాంకులు కృషి చేయాలన్నారు. ఎప్పటికప్పుడు దరఖాస్తులను పరిష్కరిం చాలని, అర్హులైన వారిని స్వయం ఉపాధి దిశగా నడిపించేందుకు కృషి చేయాలన్నారు. ఆర్థిక సాక్షరత కార్యక్రమాలను క్రియాశీలకంగా నిర్వహించి సమాజంలో ఆర్థిక అక్షరాస్యతపై పూర్తిగా అవగాహనను పెంపొందించాలన్నారు. బ్యాంకుల సేవలపై అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజల జీవన ప్రమాణాల ను పెంచేందుకు ప్రభుత్వం అమలు చేసే వివిధ సంక్షేమ పథకాలు, ఎగు మతుల కార్యక్రమాల ద్వారా సమాజ ఆర్థిక అభివృద్ధిలో బ్యాంకులు కీలక పాత్ర పోషించాలని, సమష్టి భాగస్వామ్యంతో ప్రజల ఆర్థిక సాధికారత కు కృషి చేయాలని కోరారు. రుణాల మంజూరుకు సంబంధించిన దరఖాస్తు లను త్వరతగతిన పరిష్కరించి అర్హులకు మేలు జరిగేలా చూడాలన్నారు. సూర్య ఘర్ పథకం ను సముద్ర తీర లంక ప్రాంత గ్రామాలలో ఎక్కువగా యూనిట్లు గ్రౌండ్ చేయాలని ఇన్వర్టర్ సౌకర్యం కూడా కల్పనకు యోచన చేయాలని సూచించారు. జిల్లా వార్షిక రుణ ప్రణాళికను జిల్లా కలెక్టర్ ఈ సంద ర్భంగా ఆవిష్కరించారు ఈ సమావేశంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏజీఎం హనుమకుమారి యు బి ఐ రీజినల్ మేనేజర్ సాయి మనోహర్ డీఆర్డీఏ పీడి డాక్టర్ శివ శంకర్ ప్రసాద్, ప్రియం వదా, జిల్లా వ్యవసాయ అధికారి వి బోసు బాబు, జిల్లా పశుసంవర్ధక అధికారి వెంకట్రావు, నాబార్డ్ ఏజీఎం స్వామి నాయుడు, జీఎం డీఐసీ పీకే ప్రసాద్, వివిధ బ్యాంకుల ప్రతినిధులు జిల్లాస్థాయి అధికారులు హాజరయ్యారు.

# గత ప్రభుత్వంలో రాష్ట్రం అంధకారంలో ఉంది





## - కేంద్ర మంత్రి శ్రీనివాస్ వర్మ

## -వైసీపీ అభివృద్ధి, సంక్షేమం గాలికి వదిలేసారు : ఎమెల్యే పితాని

**పెనుమంట్ర, పెన్ పవర్, సెప్టెంబర్ 24:** గత ఐదేళ్లలో రాష్ట్రం అంధకారంలో అప్పులు ఊబిలో కూరుకుపోయి లక్షల కోట్లు దోచుకున్నారని కేంద్ర భారీ పరిశ్రమలు ఉక్కు పరిశ్రమల శాఖ మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ ధ్వజమెత్తారు. పశ్చిమగోదావరి జిల్లా ఆచంట మండలం కరుగోరుమిల్లి గ్రామంలో ఎన్డీఏ కూటమి పాలన100 రోజులు పూర్తయిన సందర్భంగా ఏర్పాటు ఇది మంచి ప్రభుత్వం ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ భాగంగా 7000 పింఛన్ పంపిణీ చేసిన ఘనత ఓటమి ప్రభుత్వాని కుటమి ప్రభుత్వాన్నిదే అన్నారు. ఒకే రోజులో 13 500 సభల నిర్వహించి 4500 కోట్ల రూపాయలు చేసిన ఘనత పవన్ కళ్యాణ్ కి దక్కుతుందన్నారు. కేంద్రంలో నరేంద్ర మోడీ రాష్ట్రానికి రాజధాని నిర్మాణానికి ప్రాజెక్ట్ నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తారని చెప్పారు. రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు.

మాజీ మంత్రి ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ మాట్లాడుతూ 100 రోజుల పాలనలో అభివృద్ధి సంక్షేమం నిర్వహించామన్నారు మెగా డీఎస్సీ ద్వారా నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు డీఎస్సీ నోటిఫికేషన్ చేసామని, ల్యాండ్ టైటిలింగ్ రద్దుచేసి రైతులకు భూ హక్కు కల్పించిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు. డ్వాక్రా మహిళలకు 5 లక్షల రుణాన్ని 10 లక్షలు పెంచిన ప్రభుత్వం చంద్రబాబు ప్రభుత్వం అని రానున్న రోజుల్లో ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీ నిలబెట్టుకుంటామని అమలు చేస్తామన్నారు. రాష్ట్రానికి అప్పులు మిగిల్చిన జగన్మోహన్ రెడ్డి సర్కార్ లక్షల కోట్ల రూపాయలు దారి మళ్ళించాయని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అల్లం పద్మావతి సూర్యప్రకాష్, జె.డ్పి.టి.సి ఉప్పలపాటి సురేష్ బాబు, ఎంపీపీ దిగిమర్తి సూర్యకుమారి మాజీ సీడ్ కార్పొరేషన్ డైరెక్టర్ సలాది మురళీకృష్ణ, మండల తాసిల్దార్ డి సంధ్య, ,ఎంపీడీవో నరసింహప్రసాద్,మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కేతా మీరయ్య,జనసేన మండల అధ్యక్షులు జవ్వాది బాలాజీ, బిజెపి మండల అధ్యక్షులు యం. సుబ్బారావు, వైస్ ఎంపీపీ ఎర్రగొప్పుల నాగరాజు,తాళం శ్రీనివాస్, ప్రసాద్ రెడ్డి, బిజెపి నాయకులు ప్రసాద్ రెడ్డి, మాధవిలత మరియు బిజెపి జనసేన టిడిపి కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్యానికి పెద్దపీట: కలెక్టర్ నాగరాణి


## -రెండు రోజుల్లో జిల్లాలో 1,074 మందికి స్క్రీనింగ్ టెస్టు, ఉచితంగా పరీక్షలు మందులు



**పోడూరు, పెన్ పవర్, సెప్టెంబర్ -24:** పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్యంపై ప్రభుత్వం సిద్ధిపేట వేసింది అని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. పారిశుద్ధ్య కార్మికులు ఆరోగ్యాన్ని ఫణంగా పెట్టి సమాజానికి ఎంతో సేవ చేస్తున్నారని వారు ఆరోగ్యంగా ఉంటేనే సమాజం ఆరోగ్యంగా ఉంటుందనే మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచనలో భాగంగా జిల్లా వ్యాప్తంగా పారిశుద్ధ్య కార్మికులకు మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాల్లో భాగంగా సోమ, మంగళవారాల్లో జిల్లా వ్యాప్తంగా ఏడు వైద్య శిబిరాలను నిర్వహించి 1,074 మంది పారిశుద్ధ్య కార్మికులకు వైద్య పరీక్షలను నిర్వహించడం జరిగిందని తెలిపారు. మొదటి రోజు సోమవారం భీమవరం మున్సిపల్ కార్యాలయంలో, ఏరియా హాస్పిటల్స్ తాడేపల్లిగూడెం, పాలకొల్లు, నర్సాపురం, ఆకువీడు, పెనుగొండలలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాలు నందు 505 మందికి, రెండో రోజు మంగళవారం భీమవరం ప్రభుత్వ ఆసుపత్రితో పాటు మిగతా ఏరియా హాస్పిటల్స్ లో ఏర్పాటుచేసిన వైద్య శిబిరాలు నందు 569 మందికి వైద్య పరీక్షలను నిర్వహించడం జరిగిందని తెలిపారు. గత రెండు రోజులుగా నరసాపురంలో 181 మందికి, తాడేపల్లిగూడెంలో 261, ఆకివీడులో 43, పెనుగొండలో 100, తణుకులో 164, భీమవరంలో 216, పాలకొల్లులో 109 మంది పారిశుద్ధ్య కార్మికులకు వైద్య పరీక్షలను నిర్వహించడం జరిగిందని, రిపోర్టులు ఆధారంగా వారికి వైద్య సహాయం అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి విభాగంలో స్పెషలిస్ట్ డాక్టర్లను అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. ఏదైనా వ్యాధిని గుర్తిస్తే వారు పూర్తిగా ఆరోగ్యవంతలు అయ్యే వరకు నిరంతర వైద్య సహాయం అందించడం జరుగుతుందని తెలిపారు. స్త్రీ వ్యాధులకు, గైనకాలజిస్టులను, జనరల్ మెడిసిన్, డెర్మటాలజీ, ఆర్థోపెడిక్, ఈ ఎన్ టి, ఆప్తమాలజీ విభాగాలలో నిపుణులైన వైద్యులను అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. జిల్లాలోని ప్రతి ఒక్క పారిశుద్ధ్య కార్మికుడు ఆరోగ్యంగా ఉండేందుకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.

# ఇకపై లాభసాటిగా వ్యవసాయం

## -రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్





**రాజమహేంద్రవరం, పెను పవర్, సెప్టెంబర్ 24:** అన్నదాతను ఆదుకోవడమే లక్ష్యంగా సాగులో పెట్టుబడులు తగ్గించి, పంటల దిగుబడిని, రైతన్న ఆదాయాన్ని పెంచడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. మంగళవారం పెరవలి మండలం కాకరపర్రు గ్రామంలో వ్యవసాయ, అనుబంధ శాఖల ఆధ్వర్యంలో నిర్వహిస్తోన్న పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించిన మంత్రి దుర్గేష్ అనంతరం క్షేత్రస్థాయిలో రైతులతో కలిసి పంటను పరిశీలించారు. పొలం పిలుస్తోంది కార్యక్రమ లక్ష్యాలు, వ్యవసాయ, అనుబంధ రంగాల్లో వస్తున్న సాంకేతిక పద్ధతులు, సాగులో మెలకువలు, పంట ఉత్పత్తులు, ఎరువులు, పంట తెగుళ్లపై అవగాహన కల్పించడం, రైతులను చైతన్న పరిచే కార్యక్రమాలు తదితర అంశాలపై అధికారులను అడిగి మంత్రి వివరాలు తెలుసుకున్నారు. అంతకుముందు కాకరపర్రులోని ఒక వ్యవసాయ క్షేత్రంలో డ్రోన్ సాంకేతిక పరిజ్ఞానంతో పురుగుల మందు పిచికారీ చేసే ప్రదర్శన కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ సాగు వ్యయాన్ని తగ్గించడం, సహజ వ్యవసాయాన్ని ప్రోత్సహించడం, మెరుగైన సాగు పద్ధతులు అవలంభించడం, రైతుల ఆదాయ స్థాయిని పెంచడం లక్ష్యంగా పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందన్నారు. వారంలో ప్రతి మంగళ, బుధవారాల్లో రెండు రోజుల పాటు పొలం పిలుస్తోంది కార్యక్రమం జరుగుతుందన్నారు. రైతన్నలకు వ్యవసాయానికి అయ్యే ఖర్చును తగ్గించి, దిగుబడి పెంచే విధంగా ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని వివరించామన్నారు. రైతాంగం అధికంగా ఉన్న ఈ ప్రాంతంలో సాగులో ఎదుర్కొంటున్న పలు సమస్యల పరిష్కారానికి అవసరమైన సలహాలు, సూచనలు అందించామన్నారు. మన వ్యవసాయానికి శాస్త్రీయంగా కొత్త విధానాలు ఏం వస్తున్నాయో తద్వారా పెట్టుబడులు తగ్గించుకోవడం ఎలా, దిగుబడులు పెంచుకోవడం ఎలా అన్న అంశంపై రైతులకు అవగాహన కల్పించామన్నారు. రసాయనాలు వినియోగిస్తే సాగు ఖర్చు అధికమవుతుందని పేర్కొన్నారు. వ్యవసాయ సాగు పద్ధతులపై రైతన్నలకు విజ్ఞానం కల్పించేందుకు ఈ కార్యక్రమం ఉపకరిస్తుందన్నారు. పొలం పిలుస్తోంది కార్యక్రమంలో అందించిన సలహాలు, సూచనలు పాటిస్తే రైతులకు ప్రయోజనకరంగా ఉంటుందని మంత్రి తెలిపారు. గత ఐదేళ్లలో వ్యవసాయ రంగం దెబ్బతిన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో పొలం పిలుస్తోంది అనే మాటలేదని, వ్యవసాయానికి గిట్టుబాటులేకుండా చేశారని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు బూరుగుపల్లి శేషారావు, జిల్లా ప్రాజెక్టు అధికారి బి.తాతారావు, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ మాధవరావు, జిల్లా హార్టికల్చర్ ఆఫీసర్ సత్యకుమారి, మార్కెటింగ్ శాఖ అధికారి ఎన్.సునీల్, ఏడిఎ కొవ్వూరు, పి చంద్రశేఖర్, హార్టికల్చర్ ఆఫీసర్ కొవ్వూరు సిహెచ్ శ్రీనివాస్, ఉద్యానవన పరిశోధనల సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ కే రవీంద్ర కుమార్, ఏరువాక కోఆర్డినేటర్ డాక్టర్ సిహెచ్ నరసింహారావు, తహసిల్దార్ అచ్యుత కుమార్ ,ఎంపీడీవో రమేష్, ఏవో ఎ.మేరీ కిరణ్ , ఏఈఓ ఈ మాసరమ్మ, సర్పంచి లక్ష్మీ, స్థానిక నాయకులు చిట్టూరి శేషారావు,ఎస్ నాగేశ్వరరావు, పెనుమత్స మధు, పెప్పర్ రంగా, అత్తికాల శ్రీనివాస్, జయరావు ప్రసాదు, సుబ్రహ్మణ్య వర్మ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు




**రాజమహేంద్రవరం, పెన్ పవర్, సెప్టెంబర్ 24 :** రాజమండ్రి డివిజన్ అంగన్వాడీ కేంద్రాలలో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహించడం జరిగిందని రెవెన్యూ డివిజన్ అధికారి కేఎస్ శివ జ్యోతి తెలియజేశారు. మంగళవారం ఉదయం స్థానిక ఆర్డిఓ కార్యాలయంలో కమిటీ ఆధ్వర్యంలో ఇంటర్వ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటర్వ్యూ వివరాలను ఆర్డిఓ వివరిస్తూ రాజమండ్రి అర్బన్ కోరుకొండ రంగంపేట రాజానగరం ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడి వర్కర్లు, హెల్పర్లు, మినీ అంగన్వాడి టీచర్ పోస్టులకు ఇంటర్వ్యూలను నిర్వహించామన్నారు. మూడు అంగన్వాడీ వర్కర్ల పోస్టు కోసం 15 మంది , 33 అంగన్వాడి హెల్పర్ల పోస్టులకు 93 మంది, ఒక మినీ అంగన్వాడీ కేంద్రం వర్కర్ పోస్టుకు ఇద్దరు హాజరైనట్లు తెలిపారు. ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె విజయ కుమారి వివరాలు తెలుపుతూ రాజమండ్రి కొవ్వూరు డివిజన్ పరిధిలోని ఐసిడిఎస్ ప్రాజెక్టులో ఖాళీ వివరణ అంగన్వాడి కేంద్రాల పోస్టులకు ఇంటర్వ్యూలను నిర్వహించడం జరిగిందన్నారు ఇందులో భాగంగా మంగళవారం రాజముండ్రి పరిధిలో ఇంటర్వ్యూలు చేపట్టడం జరిగింది అన్నారు, గురువారం కొవ్వూరు డివిజన్ పరిధిలో ఇంటర్వ్యూలను నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ఆర్డీవో అధ్యక్షతన కమిటి సభ్యులు కన్వినియర్ జిల్లా ఐసిడిఎస్ అధికారి కే విజయ్ కుమారి, డిప్యూటీ మర్చిపో డాక్టర్ సుధాకర్, సంబంధిత సిడిపివోలు హాజరయ్యారు.

## మైనారిటీల సంక్షేమంపై చంద్రబాబు చిత్తశుద్ధికి కృతజ్ఞతలు

### -తెలుగుదేశం పార్టీ నూర్బాషా సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ షేక్ సుభాన్



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, సెప్టెంబర్ 24 :** మైనారిటీలకు సంక్షేమ పథకాల పునర్నిర్మాణంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దార్శనికతతో కూడిన ఆదేశాలను అందించినందుకు మైనారిటీ సంఘాల తరపున తెలుగుదేశం పార్టీ నూర్బాషా సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ షేక్ సుభాన్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు.కడప హజ్ హౌస్, గుంటూరు క్రిస్టియన్ భవన్ నిర్మాణంతో పాటు నూర్‌బాషా కార్పొరేషన్ ఏర్పాటు చేయడం మైనారిటీ వర్గాల అభ్యున్నతికి స్మారక సోపానాలు అన్నారు. ఇమామ్‌లకు 10 వేలు, మౌజాన్ లకు 5 వేలు గౌరవ వేతనం, వక్ఫ్ భూముల అభివృద్ధి, మసీదుల నిర్వహణ కోసం నెలకు 5 వేలు రూపాయలు, హజ్ యాత్రికుల కోసం లక్ష రూపాయల ఆర్థిక సహాయం మైనారిటీలకు గణనీయంగా ప్రయోజనం చేకూరుస్తుందన్నారు. ఈ పథకాల ప్రయోజనాలు లబ్ధిదారులకు అందేలా చూడాలన్న సీఎం సంకల్పం నిజంగా అభినందనీయమని దానిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలిందిగా కోరారు.అర్హత ఉన్న ఇమామ్ లను ఖాజీలుగా నియామకం చేయడానికి నిర్ణయం తీసుకోవడం అభినందనీయమని పేర్కొన్నారు.మతపరమైన కార్యక్రమాలను గౌరవించాలని, అనవసర జోక్యాలను నివారించాలని ప్రభుత్వ శాఖలకు సీఎం సూచించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

## లాభసాటి వ్యవసాయ పద్ధతులు అలవర్చుకోవాలి



**కుక్కునూరు,పెన్ పవర్,సెప్టెంబర్ 23 :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పోలం పిలుస్తోంది అనే కార్యక్రమం కుక్కునూరు మండల కేంద్రంలో మండల వ్యవసాయ అధికారి బాలాజీ నిర్వహించారు.ముందుగా పోలం పిలుస్తోందనే పోస్టర్లను వ్యవసాయ శాఖ కార్యాలయం వద్ద ఆవిష్కరించారు. రైతులతో కలిసి పొలం వద్దకు వెళ్లి పంట దిగుబడి ఏ విధంగా పెంచుకోవాలి,సాగులో మెలుకవులు,సోలార్ పద్ధతులు వ్యవసాయం ఎలా చేయాలి అనే అంశాలపై వ్యవసాయ శాఖ అధికారి బాలాజీ రైతులకు తెలిపారు. రైతు కళ్ళల్లో వెలుగు చూడాలనే ఆకాంక్షతో రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయం లాభసాటిగా మార్చేందుకే ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టిందని కూటమి నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ములిశెట్టి నాగేశ్వరరావు, సీనియర్ నాయకులు కోటగిరి సత్యనారాయణ,జనసేన పార్టీ మండల అధ్యక్షులు ములిశెట్టి యుగంధర్,జనసేన ఉపాధ్యక్షులు మంత్రి గోపాలకృష్ణ ,కోశాధికారి లక్ష్మణస్వామి,బిజెపి నాయకురాలు వరలక్ష్మి,పులి శీను,మాచర్ల రమణయ్య, , బాలాజీ,రాంబాబు, పాల్గొన్నారు

## అమరుల త్యాగాలే స్ఫూర్తిగా ప్రజా సమస్యలపై పోరాడుతాం



**జగ్గంపేట, పెన్ పవర్, సెప్టెంబర్ 24 :** అమరుల త్యాగాలే స్ఫూర్తిగా తీసుకొని ప్రజల సమస్యలు పరిష్కారం కోసం పట్టుదలగా పనిచేయాలని సి.పి.ఐ(ఎం.ఎల్) న్యూడెమొక్రసీ రాష్ట్ర కార్యదర్శి చిట్టిపాటి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. మంగళవారం జగ్గంపేట భగత్ సింగ్ నగర్ లో కామ్రేడ్ పైలా చంద్రమ్మ, ఏస్.ముక్తార్ పాషా 4వ వర్ధంతి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భూమి సమస్య కేంద్రంగా ప్రతిఘటన పోరాటం చేస్తున్నామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలుకోసం ఉద్యమించాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి మరుకుర్తి యేసు, ఐ.ఎఫ్.టి.యు జిల్లా నాయకులు గుబ్బల ఆదినారాయణ, రఘువులు, బి.బొజ్జిరెడ్డి, ఎస్.విజయ భాస్కర్ రెడ్డి, పిఓడబ్ల్యు జిల్లా నాయకులు బి.సునీత, సాదల కల్యాణి, భగత్ సింగ్ నగర్ కమిటీ కార్యదర్శి దార్ల వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

# గత ఐదేళ్లు ఒక రాక్షసుడితో పోరాడాం

### - సర్వసభ్య సమావేశంలో టీడీపీ నేతలు



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, సెప్టెంబర్ 24 :** గత ఐదేళ్లూ మనమంతా జగన్ అనే ఒక రాక్షసుడితో పోరాటం చేశామని, పోరాటంలో విజయం సాధించిన తరువాత ప్రజలకు ఆ రాక్షస పాలన నుంచి విముక్తి లభించిందని తెలుగుదేపార్టీ నేతలు అన్నారు. స్థానిక ఆనంద రీజెన్సీలో రాజమండ్రి సిటీ నియోజకవర్గ టీడీపీ సర్వసభ్య సమావేశం మంగళవారం జరిగింది. ముందుగా పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ ఎన్టీ రామారావు విగ్రహానికి నేతలంతా పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో మనందరి కష్టం వల్ల ఘన విజయం సాధించామన్నారు. ఈ ఘన విజయం అందరి సహకారం వల్లే సాధ్యమైందన్నారు. ఆ ఎన్నికలు ఒకఎత్తయి రాష్ట్రం మొత్తం రాజమండ్రి వైపు చూసేలా ఇక్కడి రాజకీయం జరిగిందన్నారు. మహిళల భద్రత కోసం మీ భద్రత మా బాధ్యత కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, ప్రశాంతమైన నగరం కోసం కఠినంగా వ్యవహరిస్తామన్నారు. తాము రాజకీయంగానే కాకుండా తమ భవానీ ఛారిటబుల్ ట్రస్టు ద్వారా కూడా పేదలను ఆదుకుంటున్నామన్నారు. మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి యర్రా వేణు గోపాల రాయుడు తదితరులు మాట్లాడుతూ ఎమ్మెల్యే వాసు చాలా ముందు చూపు ఉన్న వ్యక్తి అని కొనియాడారు. ఆయనపై ప్రజలకు ఉన్న అభిమానం వల్లే ఇంతటి ఘన విజయం ఆయన సొంతమైందన్నారు. ఎన్నికల్లో పార్టీ విజయం కోసం ప్రతి ఒక్కరూ చాలా కష్టపడి పని చేశారన్నారు. రాజమండ్రి గడ్డ టీడీపీ అడ్డా అని మరోసారి నిరూపితమైందన్నారు. 100 రోజుల పాలనలోనే ప్రజలకు మంచి చేసిన ప్రభుత్వంగా కూటమి ప్రభుత్వం మంచి ఖ్యాతి గడిచిందన్నారు. నగర టీడీపీ అధ్యక్షులు రెడ్డి మణేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ సర్వసభ్య సమావేశంలో ఆర్యాపురం బ్యాంకు ఛైర్మన్ చల్లా శంకరరావు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్ కుమార్, టిఎన్‌టియూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వర్రే శ్రీనివాసరావు, ఛాంబర్ మాజీ అధ్యక్షులు దొండపాటి సత్యంబాబు, రాజమండ్రి పార్లమెంట్ కమిటీ ఉపాధ్యక్షులు మజ్జి రాంబాబు, టిఎన్‌టియూసీ జిల్లా మాజీ అధ్యక్షులు నక్కా చిట్టిబాబు, బీసీ సాధికార సమితి శెట్టిబలిజ విభాగం రాష్ట్ర కన్వీనర్ కుడుపూడి సత్తిబాబు, మైనారిటీ సెల్ రాష్ట్ర కార్యదర్శి చాన్ భాషా, జాంపేట కో ఆపరేటివ్ బ్యాంకు ఛైర్మన్ బొమ్మన జయకుమార్ తదితరులు మాట్లాడారు. అధిక సంఖ్యలో మాజీ కార్పొరేటర్లు, డివిజన్ ఇన్‌ఛార్జ్‌లు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కాతేరులో బిజెపి సభ్యత్వ నమోదు



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, సెప్టెంబరు 24:** రాజమండ్రి రూరల్ అసెంబ్లీ నియోజక వర్గంలో బిజెపి సదస్యత అభియాన్ (సభ్యత్వ నమోదు) కార్యక్రమం జోరుగా సాగుతోంది. ఇందులో భాగంగా రాజమండ్రి రూరల్ మండలం కాతేరు గ్రామం ఎస్సీ కాలనీలో విప్పర్తి జ్యోతి ఇంటి దగ్గర నుంచి మంగళవారం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పెద్దఎత్తున ప్రారంభించారు. రూరల్ నియోజక వర్గ బిజెపి కో కన్వీనర్ యానాపు ఏసు, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొల్లి వెంకట నరసింహారావు ఆధ్వర్యంలో సాగిన సభ్యత్వ నమోదు సందర్భంగా కేంద్రం అమలు చేస్తున్న పలు పథకాల గురించి ప్రస్తావించారు. ఈసందర్భంగా నరసింహారావు మాట్లాడుతూ ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం కింద మహిళలకు గ్యాస్ కనెక్షన్లు, వితంతువులకు నెలకు 30కిలోల బియ్యం,ఇంకా బడుగు బలహీన వర్గాలకు ఉపయోగపడే అనేక పథకాలను కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తోందని తెలిపారు. బిజెపి సభ్యత్వం తీసుకుని దేశాభివృద్ధిలో భాగం పంచుకోవాలని, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతిలో భాగస్వామ్యం వహించాలని కోరారు. యానాపు ఏసు మాట్లాడుతూ 88 00 00 2024 నెంబర్ కి మిస్డ్ కాల్ ఇచ్చి, సభ్యత్వ నమోదు చేసుకోవాలని సూచించారు. సభ్యత,సంయోగ్ బి.వి.రామారావు, మహిళా మోర్చా జిల్లా నాయకురాలు ఆకుల నారసవేణి, విప్పర్తి జ్యోతి, జాలిమే రత్నం, అక్క బత్తుల గంగమ్మ. స్వామి రత్న కుమారి, మద్ద కోతుల బేబీ, మద్ద గంగమ్మ, సుందరపల్లి అమ్ములు, మేల్లిమి సురేష్, వి అజయ్, పోలుమాటి గిరి, విప్పత్తి మన్నెమ్మ మద్ద వనులమ్మ, ఇనపాల చంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

# లడ్డు వివాదంపై సిబిఐ విచారణ జరపాలి

### కాంగ్రెస్ నిరసన దీక్షలో సిడబ్ల్యూసి సభ్యుడు గిడుగు రుద్రరాజు



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, సెప్టెంబర్ 24 :** ప్రపంచవ్యాప్తంగా కోట్లాదిమంది హిందువుల ఆరాధ్య దైవమైన తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి లడ్డు ప్రసాదం పై ఏర్పడిన వివాదంపై సిబిఐ విచారణ జరిపించాలని సిడబ్ల్యూసి సభ్యులు గిడుగు రుద్రరాజు డిమాండ్ చేశారు. పిసిసి అధ్యక్షురాలు షర్మిలారెడ్డి పిలుపుమేరకు మంగళవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ టీకే విశ్వేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో నిరసన దీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గిడుగు రుద్దరాజు మాట్లాడుతూ తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి లడ్డు ప్రసాదం పై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేసిన వ్యాఖ్యలతో ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాదిమంది శ్రీవారి భక్తులలో ఆందోళన నెలకొంది అన్నారు. ఈ వివాదంలో నిజాలు నిగ్గు తేల్చేందుకు కూటమి ప్రభుత్వం వెంటనే సిబిఐ విచారణకు ఆదేశించాలని కోరారు. శ్రీవారిని కూడా రాజకీయాల్లోకి లాగడం సరికాదన్నారు. చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వంద రోజులు పూర్తి అవుతుందని అయితే ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చడం లేదన్నారు.. ప్రత్యేక హెూదా, విభజన హామీలు, రైల్వే జోన్, విశాఖ స్టీల్ ప్రైవేటీకరణ నిలుపుదల వంటి సమస్యలతో పాటు సంక్షేమం, అభివృద్ధి పై ఇచ్చిన హామీలను నెరవేర్చడంపై దృష్టి పెట్టడం లేదన్నారు. హామీలను నెరవేర్చలేని దుస్థితిలో తిరుమల లడ్డు నాణ్యత అంశాన్ని తెరపైకి తీసుకువచ్చారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సిట్ ఎందుకు ఏర్పాటు చేయలేకపోయారని ప్రశ్నించారు. తిరుమల లడ్డు నాణ్యత అంశంపై సిబిఐతో సమగ్ర విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కేంద్ర విచారణ సంస్థతో విచారణ జరిపిస్తేనే నిజాలు నిగ్గు తేలుతాయని అన్నారు. తిరుమల తో పాటు దేవాలయాల్లో అందించే ప్రసాదాల్లో నాణ్యతను పాటించాల్సిన అవసరం ఉందన్నారు. అందరి మనోభావాలకు అనుగుణంగా కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందన్నారు. 2014 నుండి 2024 వరకు అనుమతించిన ప్రత్యేక దర్శనాలపై కూడా విచారణ జరిపించి దోషులను శిక్షించాలని డిమాండ్ చేశారు. స్వామివారి కొండను పవిత్రంగా ఉంచాలని కోరారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు టీకే విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ తిరుమల లడ్డు నాణ్యత పై టీటీడీ ఈవో శ్యామలరావు చేసిన ప్రకటన భక్తులలో ఆందోళన కలిగిస్తుంది అన్నారు. ఈ అంశంపై సిబిఐ లేదా సుప్రీంకోర్టు హైకోర్టు సిట్టింగ్ జడ్జిలతో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. సిట్ విచారణపై తమకు నమ్మకం లేదన్నారు. సిబిఐ విచారణ జరిపించే బాధ్యతను బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నగర అధ్యక్షులు బాలేపల్లి మురళీధర్, పిసిసి సభ్యుడు బోడా వెంకట్, పిసిసి కార్యదర్శులు బెజవాడ రంగా రావు, టికె విశ్వేశ్వరరెడ్డి, బాలేపల్లి మురళీధర్ లు దీక్షలో కూర్చోగా కాంగ్రెస్ నాయకులు సంఘీభావం తెలిపారు.

# రైతులకు అండగా పొలం పిలుస్తోంది



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్,సెప్టెంబర్ 24:** రైతులకు అండగా పొలం పిలుస్తోంది అనే కార్యక్రమం నిలుస్తోందని ఎం ఎల్ఏ శ్రీనివాస్ అన్నారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పెంటపాడు మండలం దర్శిపరు గ్రామంలో రైతులతో ఏర్పాటు చేసిన పొలం పిలుస్తోంది కార్యక్రమం లో ఎమ్మెల్యే బొలిశెట్టి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ పెంటపాడు మండలం లో 2024వ సంవత్సరం ఖరీఫ్ లో 20,302 ఎకరాల్లో వరి సాగు చేస్తున్నారని చెప్పారు. ఈ పంట బుకింగ్ కింద రైతులు తాము వేసిన పంటలను వ్యవసాయ శాఖ ఆర్ఎస్కే సిబ్బంది ద్వారా నమోదు చేయించుకోవాలని సలహా ఇచ్చారు. అలాగే ఈ ఖరీఫ్ పంటకాలానికి అన్ని రకాల ఎరువులను కలిపి 5293 మెట్రిక్ టన్నులు అవసరం కాగా ప్రస్తుతం 1423 మెట్రిక్ టన్నుల ఎరువుల నిల్వలు పెంటపాడు మండలంలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు . ఎరువుల లభ్యతకు ఎటువంటి కొరత లేదని తెలియజేశారు. అలాగే ఎలుకల నియంత్రణ గురించి మాట్లాడుతూ పెంటపాడు మండలానికి 13 కిలోల బ్రొమోడియోలిన్ రసాయనాన్ని రైతులకు ఉచితంగా 100% సబ్సిడీపై సరఫరా చేయడానికి తగు చర్యలు తీసుకున్నా మని తద్వారా 20,302 ఎకరాల్లో ఎలుకల నిర్మూలన కార్యక్రమానికి తగు చర్యలు తీసుకున్నామని తెలియజేశారు. పొలంబడి కార్యక్రమం కింద సెప్టెంబర్ 24వ తేదీ నుండి మొదలుపెట్టి ప్రతి మంగళ మరియు బుధవారాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం ప్రతి గ్రామంలో చేపట్టడం జరుగుతుందని ఈ కార్యక్రమంలో సుస్థిర సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి పంటల ఉత్పాదక పెంపొందించడా నికి ఆర్థికంగా లాభదాయ కమైన నిర్ణయాలు తీసుకునే నైపుణ్యం, పరిజ్ఞానంతో రైతులకు సాధికారత కల్పించేందుకు వ్యవసాయ శాఖ అమలు చేస్తున్న కార్యక్రమాల గురించి చెప్పారు. ఇన్ పుట్ సబ్సిడీ కింద ఖరీఫ్ 2024 జూలై మాసంలో కురిసిన అధిక వర్షాలకు 1086.49 హెక్టార్ల విస్తీర్ణంలో పంట నష్టం జరిగిందని దీని నిమిత్తం 1.84 కోట్ల రూపాయలు ఇన్ పుట్ సబ్సిడీ 2297 మంది రైతులకు అందజేయడం కోసం ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపించడం జరిగిందని వివరించారు. ఆగస్టులో కురిసిన వర్షాలకు 23.2 హెక్టార్ల విస్తీర్ణంలో పంట నష్టం జరిగిందని దీని నిమిత్తం 3.94 లక్ష రూపాయలు ఇన్ పుట్ సబ్సిడీ 39 మంది రైతులకు అందజేయడం కొరకు ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపించడం జరిగిందని చెప్పారు. అంతేకాకుండా ఇప్పటివరకు 2236 మంది రైతులు గాను 1.88 కోట్ల రూపాయలు ఇన్ పుట్ సబ్సిడీ ప్రతిపాదనలు కూడా ప్రభుత్వానికి పంపించడం జరిగింది అని చెప్పారు. సిసిఆర్సి కార్డులు పెంటపాడు మండలంలో 2024 -25 వ సంవత్సరానికి సంబంధించి 9150 సిసిఆర్సి కిట్లు లక్ష్యం కాగా ఇప్పటివరకు 8263 సీసీఆర్సి కార్డులు కౌలు రైతులకు మంజూరు చేయడం జరిగిందని చెప్పారు. అలాగే 2024 -25 వ సంవత్సరానికి సంబంధించి కౌలు రైతులకు రైతు మిత్ర గ్రూపులు జాయింట్ లైబిలిటీ గ్రూపుల ద్వారా ఎప్పటి వరకు 470.40 లక్షల రూపాయలు రుణాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. రైతు సేవ కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు గురించి, డ్రోన్ దీదీ పథకం కింద రైతులకు సేవలు అందించే నిమిత్తం 15 వేల మంది మహిళా మహిళా గ్రూపులకు డ్రోన్లు అందించే కార్యక్రమం గురించి కూడా మాట్లాడారు. దర్శిపర్రు గ్రామ రైతులు, గ్రామ సర్పంచ్,పుల్ల బాబి ,పాలూరి వెంకటేశ్వరరావు, దాసరి అప్పన్న కిలపర్తి వెంకట్రావు మరియు వ్యవసాయ శాఖ అధికారులు, పశుసంవర్ధక శాఖ అధికారులు పాల్గొన్నారు.

## కడలి"కి శ్రద్ధాంజలి ఘటించిన వైసీపీ నాయకులు

### -మాజీ ఎంపీ మార్గాన్ని భరత్ రామ్ , వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజమండ్రి పార్లమెంట్ ఇన్ఛార్జ్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, సెప్టెంబర్ 24 :** వైఎస్ఆర్సిపి నాయకులు కడలి వెంకటేశ్వరరావు ఆకస్మిక మృతికి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు . మాజీ ఎంపీ మార్గాన్ని భరత్ రామ్ , వైయస్సార్సీపి రాజమండ్రి పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ గూడూరి శ్రీనివాస్ మంగళవారం స్థానిక రహమత్ నగర్ లోని కడలి వెంకటేశ్వరరావు స్వగృహానికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యావంతుడు, మృదు స్వభావి అయిన కడలి వెంకటేశ్వరరావు మృతి వైసిపి పార్టీకి తీరని లోటు అని అన్నారు. ప్రజా సమస్యలు పరిష్కరించడంలో ఆయన ముందు ఉండే వారిని అన్నారు. రాజకీయాలపై ఉన్న ఆసక్తితో ఉపాధ్యాయ వృత్తిని స్వచ్ఛందంగా వదిలేసి 2014 ఎన్నికల్లో రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గం నుంచి ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేశారు. ఆ తర్వాత వైయస్సార్ కాంగ్రెస్ చేరారని అన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కడలి వెంకటేశ్వరరావు కుటుంబానికి అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన ఆత్మకు శాంతి కలగాలని పేర్కొన్నారు.

## చేతివృత్తి దారులను ప్రోత్సహించండి : ఎంఎల్ఏ



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, సెప్టెంబర్ 24:** చేతివృత్తులను ప్రోత్సహించే విధంగా ప్రభుత్వం అర్బన్ మార్కెట్ ను నిర్వహిస్తోం దని తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. పట్టణంలోని తాలూకా ఆఫీస్ సెంటర్లో మెప్మా ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన అర్బన్ మార్కెట్ దుకాణాలను ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన దుకాణాల్లో సరుకులు కొనుగోలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వినియోగ దారులకు తక్కువ ధరకే వస్తువులు రావడంతో పాటు, చేతివృత్తిదా రులను ప్రోత్సహించేందుకు ఈ అర్బన్ మార్కెట్ ఉపయోగపడుతుం దన్నారు. ప్రతి మంగళవారం నిర్వహించే ఈ అర్బన్ మార్కెట్ను తాడేపల్లిగూడెం పరిసర ప్రజలు వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంచార్జ్ కమిషనర్ మురళీకృష్ణ, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఏపీ షెడ్యూల్ ట్రై కార్ చైర్మన్ గా బొరగం శ్రీనివాసులు నియామకంపై హర్షం



**జీలుగుమిల్లి, పెన్ పవర్, సెప్టెంబర్ 24** పోలవరం నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి బొరగం శ్రీనివాసులుని ఏపీ షెడ్యూల్ ట్రైకర్ చైర్మన్ గా నియమించడం హర్షించదగ్గ విషయమని ఉభయ పశ్చిమగోదావరి జిల్లా జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి ,మాజీ జెడ్పిటిసి గడ్డమణుగు రవికుమార్ అన్నారు. మంగళవారం జీలుగుమిల్లిలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో పలు నామినేటెడ్ పోస్టులను భర్తీ చేయగా అందులో పోలవరం నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి బొరగం శ్రీనివాసులు నీ ట్రై కార్ చైర్మన్గా ప్రకటించింది. గత ప్రభుత్వంలో పోలవరం నియోజకవర్గంలో టిడిపి బలోపేతానికి ఎంతో కృషి చేశారని అన్నారు .ఎన్డీఏ కూటమి లో జనసేన అభ్యర్థి చి రి బాలరాజు గెలుపుకి బొరగం శ్రీనివాసులు పాటుపడ్డారని కొని యాడారు. నియోజకవర్గ కూటమి నాయకులు కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపిన వారిలో టిడిపి మండల అధ్యక్షులు సుంకవల్లి సాయి, జనసేన మండల అధ్యక్షులు పసుపులేటి రాము, పి అంకంపాలెం ఎంపీటీసీ నాలి శ్రీను, కూటమి నాయకులు సిరి శ్రీను, బుడుపుటి చిరంజీవి తదితరులు ఉన్నారు.

# విద్యార్థులలో సామాజిక సేవా దృక్పథం పెంపొందించడమే ఎన్ఎస్ఎస్ లక్ష్యం: ప్రిన్సిపాల్ డాక్టర్ డి. సునీత.





**ఏలేశ్వరం, పెన్ పవర్, సెప్టెంబర్ 24:** స్థానికప్రభుత్వ డిగ్రీ కళాశాల లో జాతీయ సేవా పథకం దినోత్సవం (ఎన్ ఎస్ స్ ) మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి. సునీత అధ్యక్షత జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే సేవాభావం, క్రమశిక్షణ, సమాజం పై అవగాహన కలిగి ఉండాలని తమ కళాశాల తో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, ప్రజలను సమాజ సేవ పట్ల , అనేక సామాజక విషయాలలో చైతన్యపరచడంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు చేసే కృషి వెలకట్టలేనిదని అన్నారు. సమాజసేవ తమ సేవగా భావించే భావజాలం విద్యార్థి దశ నుంచే అలవాటు చేయడం ద్వారా దేశాభివృద్ధికి పునాదులు వేసినట్లు అవుతుందని. పట్టణాల్లోనూ విద్యార్థులకు గ్రామీణ జీవితానికి పరిచయం చేయడంలో ఎన్ఎస్ఎస్ దోహదపడుతుందని తద్వారా దేశాభివృద్ధికి అభ్యున్నతికి విద్యార్థిలోకం దగ్గరవుతుందని అన్నారు. ప్రతిఫలం ఆశించకుండా సమాజ సేవలో నిమగ్నమైన ప్రతి వాలంటీర్ కు ధన్యవాదాలు తెలుపుతూ ఇటువంటి గుణం కలిగే విద్యార్థుల తమ కళాశాలలో ఉండటం చాలా సంతోషదాయకమని అన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ డి. చెన్నా రావు మాట్లాడుతూ మానవసేవే మాధవసేవ అన్నట్లు ప్రతి విద్యార్థి సేవాగుణం కలిగి ఉన్నప్పుడు సమాజంలో సుహృద్భావ వాతావరణం ఏర్పడుతుందని, సేవాగుణం ప్రతి మనిషికి ఆభరణం వంటిదని అటువంటి ఆభరణాలు ధరించే విద్యార్థులు కళాశాలలో అనేకమంది ఉండటం చాలా సంతోషదాయకమని కొనియాడారు. నేడు నీవు చేసే సేవ రేపటి సమాజాభివృద్ధిలో ఒక ప్రధాన భాగమని గుర్తెరిగి నడవాలని కోరారు.

ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ప్రయాగమూర్తి ప్రగడ మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ 1969 సంవత్సరంలో మహాత్మా గాంధీ శత జయంతిని పురస్కరించుకుని భారత ప్రభుత్వ యువజన క్రీడల మంత్రిత్వ శాఖ ద్వారా ఏర్పాటు చేయడం జరిగిందని అప్పట్లో 37 విశ్వవిద్యాలయాల్లో సుమారు 40,000 మంది వాలంటీర్లతో ప్రారంభమై నేడు 657 విశ్వవిద్యాలయాల్లో సుమారు 7.5 కోట్ల వాలంటీర్లు సేవలందిస్తున్నారని అన్నారు. అందులో భాగంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏలేశ్వరం నందు 2023- 2024 విద్యా సంవత్సరంలో 39 కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. ఇందులో ముఖ్యంగా వృద్ధులకు వస్త్ర దానము, పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయక విగ్రహాల ఉచిత సరఫరా, వృద్ధులకు పండ్లు భోజన సరఫరా, స్వచ్ఛభారత్, అంటువ్యాధుల వల్ల వచ్చే అరిష్టాలను అరికట్టే విధానాలను ప్రచారం చేయడం, ఆరోగ్య సూత్రాల ప్రచారము, భయంకరమైన వ్యాధులపై చైతన్యపరచడం జరిగిందన్నారు. ప్లాస్టిక్ నివారణ, పర్యావరణ పరిరక్షణ పై ర్యాలీలు, చెట్లు నాటడం మొదలైన కార్యక్రమాలు నిర్వహించామని వార్షిక రిపోర్టు ద్వారా డాక్టర్ ప్రయాగమూర్తి తెలియ చేశారు. అనంతరం ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు కళాశాల స్థాయిలో ఉత్తమ సేవలు అందించిన ఆరుగురు విద్యార్థులు గొంప శ్రీరాంప్రసాద్, బల్లా శ్రీను, ఎర్రవీర మణికంఠ, కాసా పరిమళ, జొన్నాడ దుర్గాభవాని, డంకాడ సత్యనారాయణ లకు ఉత్తమ సేవా వాలంటీర్ అవార్డులను ప్రిన్సిపల్ చేతుల మీదుగా అందించారు. అనంతరం కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు కె.వెంకటేశ్వరరావు, వి రామారావు, కె. సురేష్, బి.వీరభద్రరావు, డాక్టర్ ఎస్ కే మదీనా, వివిఎస్ ప్రసాద్, శ్రీలక్ష్మి, కె. బంగార్రాజు, కుమారి మేరీ రోజులిన, పుష్ప, సతీష్, అధ్యాపకేతర సిబ్బంది సత్యనారాయణ, ధర్మరాజు , దివ్య, రామలక్ష్మి, కళావతి, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందించడమే ఈ ప్రభుత్వ ధ్యేయం

### -హుకుంపేట గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం

### కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే గోరంట్ల...




**రాజమహేంద్రవరం, రూరల్ పెన్ పవర్, సెప్టెంబర్ 24:** హుకుంపేట గ్రామంలో పంచాయతీ వద్ద ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమంలో రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి పాల్గొన్నారు. ఆ సందర్భంగా గోరంట్ల మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు గడిచిందని, ఈ వంద రోజుల్లో సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ఒక ప్రణాళిక బద్ధంగా ప్రభుత్వం ముందుకెళుతుందని, గత ప్రభుత్వం చెప్పిన ఏ హామీని నెరవేర్చలేదని మద్యపాన నిషేధం అని చెప్పి మద్యం పైన కూడా కోట్లాది రూపాయలు అప్పులు చేసి మనపైన అప్పుల భారం మోపిందని, అన్ని వ్యవస్థలని నిర్వీర్యం చేసిందని అన్నారు. చాలా గ్రామాల్లో సచివాలయ సిబ్బంది ఆఫీస్ కి మాత్రమే పరిమితం అవుతున్నారని, సచివాలయ సిబ్బంది గ్రౌండ్ లెవెల్ లో ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూ ఉండాలని అంగనవాడి కేంద్రాలకు పిల్లలు వెళుతున్నారా లేదా వారికి మెను ప్రకారం ఆహారం అందుతుందా లేదా గ్రామంలో పారిశుధ్యం ఎలా జరుగుతుందో తెలుసుకోవాలని ఆదేశించారు. గ్రామంలో అనేకచోట్ల మురుగునీరు పోయేందుకు డ్రైనేజీలు కట్టేందుకు వీలు లేకుండా ఆక్రమణలకు గురైందని, వాటన్నిటిని గ్రామ పెద్దల సహకారంతో తొలగిస్తామని, కొత్తగా రోడ్లు డ్రైన్లు నిర్మించేందుకు అంచనాల సిద్ధం చేశామని త్వరలోనే పనులు మొదలు పెడతామని తెలిపారు,

గ్రామంలో ఉన్న రైతులందరూ పశుసంవర్ధక శాఖ అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, పశువులకు ఇన్సూరెన్స్ చేయించుకోవాలని విధిగా టీకాలు కూడా వేయించుకోవాలని గోకులం ద్వారా పశువులకు షెడ్లు వేసుకోవచ్చని వీటన్నింటినీ రైతులు వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి జ్యోతి, ఎంపీడీవో డి.శ్రీనివాసరావు, దుద్దుపూడి రామకృష్ణ, బొప్పన నానాజీ, పెండ్యాల రామకృష్ణ, వల్లేపల్లి కృష్ణమూర్తి, సోము రాంబాబు, ఇంటి తాతాజీ, సోము వినాయక్, యలమటి రామకృష్ణ, నరసింహారావు, బొప్పన నాగేశ్వరరావు, వల్లేపల్లి ప్రసాద్ బాబు, గారపాటి నాగేశ్వరరావు, రాణి, బిందు, దుర్గాప్రసాద్, రాము, హీరా సింగ్, శ్రీను, నాని తదితరులు పాల్గొన్నారు.

# పంట పొలాల్లో సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమం.





**ఏలేశ్వరం, పెన్ పవర్, సెప్టెంబర్ 24:** పంట పొలాల్లో సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమాన్ని చేపట్టినట్లు మండల వ్యవసాయాధికారిణి బి జ్యోతి అన్నారు. మండల పరిధి సిరిపురం గ్రామం లో ఎం ఏ ఓ ఆధ్వర్యంలో మంగళవారం సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఒక ఎలుక సంవత్సరంలో 10 కిలోల ఆహారధాన్యాన్ని తింటుంది. కావున అందరు రైతులు ఒక్కసారి తమ పొలాల్లో ఎలుకల మందు బొరియల దగ్గర ఉంచి సామూహికంగా నిర్మూలించాలి అన్నారు.

జిల్లా వనరుల కేంద్రం ఏ ఓ సంజీవ్ మాట్లాడుతూ వరిపొలాల్లో ఎలుకలు కలుగజేయు నష్ట వివరములు గురించి రైతులకు వివరించారు.ఎలుకల నిర్మూలనకు బ్రోమోడయోలోన్ రసాయన మందు వరినూకల ఎరలో 0.005 శాతం మోతాదులో వాడవలసి ఉంటుంది. ప్రస్తుతము కాకినాడ జిల్లాలో వ్యవసాయ శాఖ ద్వారా బ్రోమోడయోలోన్ మందును ఉచితంగా సరఫరా చేయుచున్నారు. హెక్టారుకు 10 గ్రాముల బ్రోమోడయోలోన్ మందును వాడాలి. 100 గ్రాముల విషపు ఎర తయారీకి 2 గ్రాముల బ్రోమోడయోలోన్ మందును 96 గ్రాముల నూకలు, 2 గ్రాముల నూనె కలిపి సజీవ బొరియకు 10 గ్రాముల చొప్పున పొట్లాలు (బూంది పొట్లాలలాగా) పెట్టాలి. రైతులకు మందు మిశ్రమం తయారీ విధానం గూర్చి డెమో రూపంలో వివరించారు. అనంతరం మండల టిడిపి ఇంచార్జ్ సూతి బూరయ్య , సర్పంచ్ పీతల నూకరాజు ద్వార తయారు చేసిన విషపు ఎర పొట్లాలను రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు గొల్లపల్లి నరసింహమూర్తి (బుజ్జి) ,మండల పరిషత్ ఉపాధ్యక్షులు సాదే లోవరాజు , ఉద్యానవన అధికారి డి.శ్రీవల్లి , వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ ఎస్. వరలక్ష్మి , మార్కెటింగ్ సెక్రటరీ విజయకుమార్, సూపరింటెండెంట్ రాంబాబు , ఎఫ్ పి ఓ సీఈవో సురేఖ ,గ్రామ టిడిపి నాయకులు బచ్చల శివ , సంగన ప్రభూజీ , వనుం శ్రీను, ధనేకుల అదృష్ట దీపుడు , చిలకమర్తి ఆదినారాయణ, కాకర జార్జ్, బీజేపీ నాయకులు వెలుగూరి హరేరామ, వార్డు మెంబర్ చిక్కాల నాని , పొలంబడి కొ లాబరేటర్ గోగుల లక్ష్మినారాయణ, రెవిన్యూ అధికారులు సిబ్బంది, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# మేలైన సాగు రైతులకు అందించడమే ధ్యేయం





**పెనుమంట్ర, పెన్ పవర్, సెప్టెంబర్ 24:** తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి నిచ్చే మేలైన సాగు రైతుకు అందించాలని కేంద్ర భారీ పరిశ్రమల ఉక్కు శాఖ మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ అన్నారు. మంగళవారం ఉదయం ఆచంట మండలం కరుగోరుమిల్లి పొలం పిలుస్తుంది కార్యక్రమంలో పాల్గొన్న కేంద్ర పరిశ్రమల శాఖ మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ, మాజీ మంత్రి ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ హాజరయ్యారు. ఆధునిక వ్యవసాయ పద్ధతులపై రైతులకు సర్వేస్ ఇవ్వాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యోచిస్తున్నాయని భూపతి రాజు శ్రీనివాస వర్మ అన్నారు .గత ఐదేళ్ల జగన్ మోహన్ రెడ్డి పాలనలో రైతుల పేరున చెల్లిస్తానన్నా ఇన్సూరెన్స్ ప్రీమియం చెల్లించకపోవడంతో విపత్తులకు రైతులు నష్టపోయారు ఆరోపించారు.

దాల్వా ధాన్యం బకాయిలు చెల్లించకపోవడంతో కూటమి ప్రభుత్వం 1600, కోట్ల రూపాయలు రైతుల బకాయిలను కూటమి ప్రభుత్వం చెల్లించిందన్నారు.ఆధునిక టెక్నాలజీ డ్రోన్ ద్వారా పంట పొలంలో పురుగు మందులు పిచికారీ చేసే విధానం మేలు జరుగుతుందని చెప్పారు.రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు రైతు భరోసా ఇన్సూరెన్స్ చెల్లిస్తున్న దన్నారు.నకిలీ పురుగులు మందులు నకిలీ విత్తనాలు విక్రయాలపై నిగాపించామన్నారు . మాజీ మంత్రి ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంపై రైతులు ఆసక్తి చూపుతున్నారని అన్నారు. ప్రకృతి వ్యవసాయంలో మేలుకోలు తెలిసిన రైతులతో రైతులకు అవగాహన కల్పించాలని కోరారు. వరితోపాటు ఇతర పంటలపై అవగాహన పెంచుకోవాలని అన్నారు. విషతుల్య ఆహారాన్ని వద్దంటూ ఆర్గానిక్ వ్యవసాయంపై ఆసక్తి చూపుతున్నారని చెప్పారు వ్యవసాయ ఖర్చులు తగ్గించి దిగుబడి పెంచేలా పొలం పిలుస్తుంది పొలంబడి కార్యక్రమంలో రైతులకు అవగాహన కల్పించాలని కోరారు కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయంపై ఏర్పాటు చేసిన స్టాల్స్ ను కేంద్రమంత్రి శ్రీనివాస్ వర్మ పితాని సత్యనారాయణ పరిశీలించారు అనంతరం పొలంలో డ్రోన్ సహాయంతో పురుగుల మందు పిచికారిని ప్రదర్శనలో తిలకించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి జెడ్ జెడ్ వెంకటేశ్వరరావు సర్పంచ్ అల్లం పద్మావతి సూర్యప్రకాష్, జడ్పిటిసి ఉప్పలపాటి సురేష్ బాబు ఎంపీపీ దిగమర్తి సూర్యకుమారి, సీడ్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ సలాది మురళీకృష్ణ, టిడిపి మండల అధ్యక్షులు కేతా మీరయ్య, జనసేన మండల అధ్యక్షులు జవాజి బాలాజీ, తమ్మినేడి ప్రసాద్ మరియు రైతులు, జనసేన బిజెపి టిడిపి కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పొలం పిలుస్తోంది పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే జ్యోతుల



**జగ్గంపేట, పెన్ పవర్, సెప్టెంబర్ 24 :** కిర్లంపూడి మండలం బూరుగుపూడిలో జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని ప్రారంభించి పోస్టర్ ఆవిష్కరించారు. ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ వ్యవసాయం లాభ సాటిగా మార్చేందుకు వ్యవసాయాన్ని విస్తరించడానికి కార్యక్రమాలు చేపట్టామన్నారు. ప్రతి మంగళ, బుధవారాల్లో వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు, శాస్త్రవేత్తలు నాయకులు పొలంబాట పట్టి పొలం సాగుపై ఆధునిక యంత్రాలపై సూచనలు, సలహాలు అందిస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్,వ్యవసాయ శాఖ డిప్యూటీ డైరెక్టర్ బివిఎస్ సి హరి, వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఎన్.దైవకుమార్, వ్యవసాయ శాఖ కోఆర్డినేటర్ డాట్ సెంటర్ పెద్దాపురం డాక్టర్ ఎస్.దయాకర్, కీటక శాస్త్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ పి.క్రాంతి, వ్యవసాయ పరిశోధన స్థానం మార్టేరు డాక్టర్ ఎం.సుధారాణి, మండల వ్యవసాయ అధికారి జోకా అమృత, అసిస్టెంట్లు కే.సందీప్ కుమార్, వి.వెంకటేష్, ఎం.మౌనిక, పి.శ్యాం కుమార్, పి.హరికృష్ణ రైతులు, ఎన్డీఏ నాయకులు పాల్గొన్నారు.

## పొలం పిలుస్తోంది పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే జ్యోతుల




**జగ్గంపేట, పెన్ పవర్, సెప్టెంబర్ 24 :** కిర్లంపూడి మండలం బూరుగుపూడిలో జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని ప్రారంభించి పోస్టర్ ఆవిష్కరించారు. ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ వ్యవసాయం లాభ సాటిగా మార్చేందుకు వ్యవసాయాన్ని విస్తరించడానికి కార్యక్రమాలు చేపట్టామన్నారు. ప్రతి మంగళ, బుధవారాల్లో వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు, శాస్త్రవేత్తలు నాయకులు పొలంబాట పట్టి పొలం సాగుపై ఆధునిక యంత్రాలపై సూచనలు, సలహాలు అందిస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్,వ్యవసాయ శాఖ డిప్యూటీ డైరెక్టర్ బివిఎస్ సి హరి, వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఎన్.దైవకుమార్, వ్యవసాయ శాఖ కోఆర్డినేటర్ డాట్ సెంటర్ పెద్దాపురం డాక్టర్ ఎస్.దయాకర్, కీటక శాస్త్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ పి.క్రాంతి, వ్యవసాయ పరిశోధన స్థానం మార్టేరు డాక్టర్ ఎం.సుధారాణి, మండల వ్యవసాయ అధికారి జోకా అమృత, అసిస్టెంట్లు కే.సందీప్ కుమార్, వి.వెంకటేష్, ఎం.మౌనిక, పి.శ్యాం కుమార్, పి.హరికృష్ణ రైతులు, ఎన్డీఏ నాయకులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, సెప్టెంబర్ 24:** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఏపీ నిట్ రిజిస్ట్రార్ డాక్టర్ పి.దినేష్ శంకర్ రెడ్డి సూచించారు. నిట్ విద్యా సంస్థ ప్రాంగణంలో ఈ నెల 17 నుంచి నిర్వహిస్తున్న స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాలను అక్టోబర్ 2వ తేదీ వరకు స్వభావ్ స్వచ్ఛత -సంస్కార్ స్వచ్ఛత నినాదంతో నిర్వహించనున్నారు. దీనిలో భాగంగా మంగళవారం ఇండోర్ స్టేడియం పక్కనున్న క్రీడామైదానంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథి డాక్టర్ దినేష్ శంకర్ రెడ్డి మాట్లాడుతూ ఆరోగ్య వంతమైన భారతదేశాన్ని నిర్మించడానికి ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతను పాటించటంతో పాటు పరిసరాల పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యమివ్వాలని సూచించారు. విద్యార్థులు చెత్తాచెదారాన్ని, ప్లాస్టిక్ వ్యర్థాలను ఎక్కడబడితే అక్కడ పడేయకుండా తరగతి గదులు, ప్రయోగశాలలు, గ్రంథాలయం, భవన సముదాయాల దగ్గర ఏర్పాటు చేసిన చెత్తబుట్టలలోనే వేయాలని సూచించారు. ఏపీ నిట్ ప్రాంగణాన్ని పరిశుభ్రమైన విద్యాలయంగా తీర్చిదిద్దడానికి ప్రతి విద్యార్థి తమవంతు బాధ్యతను సక్రమంగా నిర్వర్తించాలన్నారు. పచ్చదనం వల్లే పర్యావరణ సమతుల్యత సాధ్యమవుతుందని తెలిపారు. తల్లి పేరున విద్యార్థులు మొక్కలను నాటి వాటిని సంరక్షించడంతో పాటు వాతావరణ కాలుష్య నివారణకు కృషి చేయాలని వివరించారు. ముందుగా పలు రకాల మొక్కలను క్రీడా మైదానంలో నాటారు. ఈ కార్యక్రమంలో డీన్ లు డాక్టర్ టి.కురుమయ్య, డాక్టర్ జీబి. వీరేష్ కుమార్, అసోసియేట్ డీన్ లు డాక్టర్ కిరణ్ తీపర్తి, డాక్టర్ వి.సందీప్,ఆచార్యులు డాక్టర్ సునీల్, నిట్ ఆసుపత్రి వైద్యాధికారి ధర్మ తేజ ,సాస్ అసిస్టెంట్లు శ్రీనివాస్, సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ ప్రభుత్వం లో ఉద్యోగులు వేధింపులకు గురయ్యారు...

### బిజెపి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణా రెడ్డి...



**అనపర్తి,పెన్ పవర్,సెప్టెంబర్ 24.** ప్రభుత్వ ఉద్యోగులను వేధింపులకు గురిచేసిన వైసీపీ ప్రభుత్వం వల్ల పాలన అస్తవ్యస్తంగా మారిందని దానిని కూటమి ప్రభుత్వం పాలనను గాడిలో పెట్టిందన్నారు.

పశు సంవర్ధక శాఖ లో పాడేరు డిప్యూటీ డైరెక్టర్ గా పని చేసిన వెంకటస్వామికి గత పది మాసాలుగా జీతం ఇవ్వలేదని ఫిర్యాదు చేయడంతో నల్లమిల్లి రామకృష్ణా రెడ్డి పై విధంగా స్పందించారు.వైసీపీ ప్రభుత్వం లో అకారణంగా రాజకీయ నిర్ణయం తీసుకుని జీతం లేకుండా చేసారు.వచ్చే నవంబరులో రిటైర్మెంట్ ఉందని వెంకటస్వామి కన్నీటి పర్యంతం అయ్యారు వెంటనే ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణా రెడ్డి సంబందిత కార్యదర్శికి, ముఖ్య మంత్రి పేషీ కి జరిగిన సంఘటన వివరించారు.విజయవాడ తూర్పు నియోజకవర్గ పరిధిలో వరదల కారణంగా నష్టపోయిన మహిళలకు ప్రభుత్వ పరంగా సహకారం అందించాలని మహిళలు కోరారు. వారధి కార్యక్రమంలో వినతులను స్వీకరించారు. బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు చిగురు పాటి కుమార స్వామి, బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఆర్ డి విల్సన్ తదితరులు పాల్గొన్నారు.

# గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై విద్యార్థిని లు అప్రమత్తంగా ఉండాలి:సి.ఐ.జేమ్స్ రత్న ప్రసాద్





**కొత్తపేట, పెన్ పవర్ సెప్టెంబర్ 24** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెం మండలం వేదిరేశ్వరం గ్రామంలో ఉన్న జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం గుడ్ టచ్ బ్యాడ్ టచ్, గుడ్ లుక్ బాడ్ లుక్ ,ఫోక్సో చట్టం పై విద్యార్థినులకు అవగాహన సదస్సును ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రావులపాలెం సర్కిల్ ఇన్స్పెక్టర్ జేమ్స్ రత్న ప్రసాద్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో విద్యార్థినులు ఉదయం లేచిన మొదలు సాయంత్రం నిద్రపోయే వరకు ప్రతి అంశంలో అప్రమత్తంగా ఉండాలని ,చదువే ప్రధానంగా భావించాలని, పాఠశాలలకు వచ్చే వేళలలో గాని పాటశాలలో గాని మన చుట్టూ ఉన్న పరిస్థితిని గమనిస్తూ, మన ఏకాగ్రతకు హానిని కలిగించే విషయాలపై మనసు పెట్టకుండా ఉండాలని, ప్రతి విద్యార్థికి వ్యక్తిగత క్రమశిక్షణ చాలా ముఖ్యమని ,గుడ్ టచ్ బ్యాడ్ టచ్, గుడ్ లుక్ బ్యాడ్ లుక్ పై విద్యార్థినులకు ఆయన అవగాహన కల్పించారు. బ్యాడ్ లుక్ వలనే మొదటి ప్రమాదం పొంచిఉంటుదని, అదేవిధంగా ఫోక్సో చట్టం గురించి దాని తీవ్రతను విషదీకరించారు.వివాహం అనేది చదువు పూర్తయిన తర్వాతే విద్యార్థినులు ఆలోచన చేయాలని, తల్లితండ్రులకు కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని,ప్రస్తుత కాలంలో ఇంటర్నెట్ అనేది చాలా ప్రమాదకరమని దానిపై దృష్టి సారించవద్దని ,విజ్ఞానానికి తప్ప వేరే వ్యసనాలకు వాడుకోవద్దని సి.ఐ జేమ్స్ రత్న ప్రసాద్ విద్యార్థినులకు చూసించారు.అనంతరం సి.ఐ జేమ్స్ రత్న ప్రసాద్ ను దుస్సాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలోఎస్.ఎం.సి చైర్మన్ బడుగు సుబ్బాయమ్మ,ఎస్ఎంసి సభ్యులు కే రామకృష్ణారెడ్డి, ఎంపీటీసీ గంటా సుబ్బారావు ,స్కూల్ ఇన్చార్జ్ నంది బాబు, ఉపాధ్యాయులు, రావులపాలెం గర్ల్స్ హై స్కూల్ చైర్మన్ సోమేశ్వరావు , పంచాయతీ కార్యదర్శి సాయిరాం పాల్గొన్నారు.

# ఎలుకల నివారణ సామూహికంగా చేపట్టాలి

**పెద్దాపురం, పెన్ పవర్, సెప్టెంబర్ 24:** ప్రస్తుతం సార్వా వరి పంటలో ఎలుకల బెడదను అరికట్టేందుకు రైతులు సామూహికంగా ఎలుకల నివారణ చర్యలు చేపట్టాలని సచివాలయ వ్యవసాయ సిబ్బంది కె. అమృత వర్షిణి, సిహెచ్ విజయదుర్గ పేర్కొన్నారు. సామూహిక ఎలుకల నివారణ కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండల పరిధిలోని కట్టమూరు గ్రామంలో గల రైతు భరోసా కేంద్రం వద్ద రైతులకు ఎలుకల మందు పంపిణీ చేశారు. వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ రైతులందరూ ఒకేరోజు చేలగట్లపై బొరియల్లో మందును పెట్టడం వల్ల ఎలుకలను నివారించడంతో పాటు పంట నష్టాన్ని తగ్గించుకోవచ్చున్నారు. సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమంలో రైతులందరూ భాగస్వాములై తమ పంటలను ఎలుకల బారి నుంచి కాపాడుకోవాలని సూచించారు. ఎలుకలు వల్ల వరి పిలకలు దశలో 40 నుంచి 60 శాతం మేర నష్టం కలుగుతుందని, పూత దశలో అయితే 5 నుంచి పది శాతం మేర నష్టం కలగజేస్తాయన్నారు. ఎలుకలు చాలా తెలివైన జీవులని, ఇవి విత్తనాలను, నారు మొక్కలను, ఆకులు, కాండాలను, పూతను నాశనం చేస్తాయని వీటి నివారణకు సంబంధించి పొగపెట్టె విధానం, ఎలుకల సహజ



శత్రువులను పెంపొందించే విధానం ఎర పద్ధతి లేదా రసాయన మందులు వినియోగం ద్వారా వీటిని నివారించవచ్చున్నారు. బ్రోమోడియోలిన్ మందును వినియోగించి ఎలుకలు కలుగులో పెట్టడం ద్వారా ఎలుకలను నివారించవచ్చున్నారు. 96 శాతం నూకలు, 2 శాతం నూనె, 2 శాతం



బ్రోమోడియోలిన్ మందును కలిపి విషపు ఎరను తయారుచేసి పెట్టాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యురాలు గుత్తుల సూర్యావతి, పెట్ల వీరభద్రరావు, గరగ విజయకుమార్, మాదిరెడ్డి రామకృష్ణ, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# రహదారి నిర్మాణ పనులకు అధికారులు తోడ్పాటును అందించాలి. జె సి టీ నిషాంతి

**అమలాపురం పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 24:** జాతీయ రహదారి 216 అభివృద్ధికి సంబంధించి గత మూడు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న అభ్యంతరాలను సమయ స్ఫూర్తిగా వ్యవహరిస్తూ ప్రత్యేక దృష్టి సారించి పరిష్కార దిశగా చర్యలు తీసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిషా%శీ%తి రెవెన్యూ అధికారులు, జాతీయ రహదారుల ఇంజనీర్లను ఆదేశించారు. మంగళవారం ఆమె స్థానిక కలెక్టరేట్ నందు జాతీయ రహదారులు, రెవెన్యూ, తాసిల్దారులు, సర్వేలతో సమావేశం నిర్వహించి పెండింగ్ అంశాలపై సుదీర్ఘంగా చర్చించి పరిష్కార దిశగా మార్గ నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పెండింగ్ అంశాలపై చట్టపరమైన చర్యల ద్వారా ముందుకు వెళ్లి రహదారి నిర్మాణ పనులు పునరుద్ధరణకు తోడ్పాటు అందించాలని ఆదేశించారు. జాతీయ రహదారి నిర్మాణంలో అడ్డంకిగా ఉన్న నిర్మాణాలకు నిబంధనల మేరకు ఆర్ అండ్ బి విభాగం ద్వారా గణించి, చెల్లిస్తూ ముందుకు సాగాలన్నారు. మామిడికుదురు, రాజోలు మండలాల్లో ఈ యొక్క పెండింగ్ అభ్యంతరాలు ఎక్కువగా ఉన్నట్లు ఆమె స్పష్టం చేశారు.



సున్నితమైన అంశాలు క్లెయిమ్స్, అభ్యంతరాలపై క్షుణ్ణంగా విశ్లేషించి తగు పరిష్కార మార్గాలు చూపుతూ పూర్తిస్థాయిలో పెండింగ్ అంశాలను పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రహదారులు భవనాలు శాఖ



216 జాతీయ రహదారి పిడి శ్రీనివాసరావు, ఏ ఈ వెంకటరమణ, ఆర్ అండ్ బి ఎస్ ఇ బి రాము, తాసిల్దార్లు బి మృత్యుంజయరావు, సునీల్ కుమార్, ప్రసాద్, సర్వేయర్లు పాల్గొన్నారు.

# పొలం పిలుస్తుంది కార్యక్రమంలో కార్మిక శాఖ మంత్రి సుభాష్




**రామచంద్రపురం/అమలాపురం పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 24:** రైతు సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తెలిపారు. మంగళవారం రామచంద్రపురం మండలం వెల్ల గ్రామం లో వ్యవసాయ మరియు అనుబంధ శాఖల ఆధ్వర్యంలో నిర్వహించిన పొలం పిలుస్తుంది కార్యక్రమంలో మంత్రి పాల్గొని రైతులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రైతు సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. నిరంతరం ప్రజల మధ్య ఉంటూ ప్రజల సమస్యలను తెలుసుకుంటూ వాటికి పరిష్కార మార్గాలు చూపుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. పొలం పిలుస్తుంది కార్యక్రమం వ్యవసాయ మరియు అనుబంధ శాఖల ఆధ్వర్యంలో ప్రతి మంగళవారం బుధవారం నిర్వహించడం జరుగుతుందని.. రైతుల సమస్యలకు అన్ని శాఖల సమక్షంలో పరిష్కార మార్గాలు చూపుతూ వ్యవసాయాన్ని లాభసాటిగా చేయడం పొలం పిలుస్తోంది కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమన్నారు. రైతులు ప్రకృతి వ్యవసాయం పైపు మొగ్గు చూపాలని.. పది



ఎకరాలు ఉన్న రైతు ఒక ఎకరం అయినా ప్రకృతి వ్యవసాయ పద్ధతులలో సాగు చేయాలని సూచించారు. ప్రకృతి వ్యవసాయంలో దిగుబడి తక్కువ వచ్చినా.. ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులకు అధిక ధర లభిస్తుందని.. వ్యవసాయ ఖర్చు కూడా తక్కువ ఉంటుందన్నారు. పంట పూర్తయిన తర్వాత వ్యవసాయ క్షేత్రాలను బీడు కింద వదిలేయకుండా నవధాన్యాలను చల్లడం ద్వారా భూమి సారవంతమై తదుపరి పంటకి దిగుబడి ఎక్కువ వస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సిఎల్ఎస్ యాప్ ను రైతుల కోసం తీసుకొచ్చిందని.. పంటల్లో వచ్చే పురుగులు తెగుళ్ల ఫోటోలు తీసి యాప్ ద్వారా అప్లోడ్ చేస్తే సంబంధిత పురుగు, తెగుళ్లకు సంబంధించి ఎటువంటి మందులు వాడాలో, పంట పొలాల్లో ఎటువంటి యాజమాన్య పద్ధతులు పాటించాలో శాస్త్రవేత్తలు చెబుతారని తెలిపారు. గతంలో ట్రాక్టర్లు గ్రూపులకు ఇచ్చేవారని వీటివల్ల ఇబ్బందులు తలెత్తేవని.. ఈసారి సబ్సిడీ కింద వ్యక్తిగతంగా ట్రాక్టర్లు అందిస్తామన్నారు. రైతులకు 50 శాతం రాయితీతో బరకాలు అందిస్తామని పేర్కొన్నారు. త్వరలో ప్రారంభమవునున్న ధాన్యం



కొనుగోలులో రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని.. సరిపడా గోనె సంచులు తదితర సామాగ్రి అందుబాటులో ఉంచాలని.. రైతులు ఏ రైస్ మిల్లుకు తమ ధాన్యాన్ని అమ్ముకోవాలో వారే నిర్ణయించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. రైతులకు నీటి సమస్యలు తలెత్తకుండా కాలువలు డ్రైనేజీ పూడికతీతలు తీయించాలన్నారు. సమీప పొలాలలోని తెగుళ్లను పరిశీలించి రైతులకు సూచనలు సలహాలు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.బుధవారం రామచంద్రపురం లైన్స్ క్లబ్ లో నియోజకవర్గస్థాయిలో వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరుగుతుందని రైతులు తమ సమస్యలను మంత్రి అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కార మార్గాలు పొందాలని తెలిపారు.
ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం 100 రోజుల పాలన 'ఇది మంచి ప్రభుత్వం '



**కొత్తపేట,పెన్ పవర్, సెప్టెంబర్ 24** కొత్తపేట నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఆదేశాలుతో కూటమి ప్రభుత్వం 100 రోజుల పాలనలో జరిగిన అభివృద్ధి సంక్షేమాన్ని స్థానిక కూటమి నాయకులు ప్రజలకు తెలియజేశారు.'ఇది మంచి ప్రభుత్వం 'అనే కార్యక్రమంలో భాగంగా మంగళవారం కొత్తపేట కమ్మిరెడ్డి పాలెం లో సచివాలయ సిబ్బందితో టిడిపి నాయకులు ఇంటింటికి వెళ్లి ప్రజలను కలుసుకొని వారి యొక్క సమస్యలను తెలుసుకున్నారు. వంద రోజులు పాలనలో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమం అభివృద్ధి ని టిడిపి నాయకులు ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో బీర ఇస్సాక్ ,మిద్దె ఆదినారాయణ ,గుబ్బల మూర్తి ,మండేపూడి వెంకటేశ్వరరావు ,మట్ట బాలు ,బీరా జగపతి సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చెకుముకి సైన్స్ సంబరాలు పోస్టర్ ఆవిష్కరణ యు.టి.ఎఫ్.



**చింతూరు, పెన్ పవర్, సెప్టెంబర్ 24:**ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో చింతూరు యు.టి.ఎఫ్.భవన్ లో చెకుముకి సైన్స్ సంబరాలు 2024 కు సంబంధించిన పోస్టర్ ఆవిష్కరణ జిల్లా కార్యదర్శి పండా కిష్టయ్య తో ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ 8, 9, 10వ, తరగతి చదువుతున్న విద్యార్థులందరూ ఈ టేలెంట్ పరీక్ష లో పాల్గొన్నవచ్చుని, ఈ పరీక్ష తెలుగు, ఆంగ్లం భాషలలో నిర్వహించడం జరిగిందని, పాఠశాల స్థాయిలో సెప్టెంబర్ 25వ తేదీన పరీక్ష నిర్వహించడం జరిగిందని, పాఠశాల స్థాయిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను ఎంపిక చేసి మండల స్థాయిలో అక్టోబరు 1వ తేదీన చెకుముకి సైన్స్ పరీక్ష నిర్వహించడం జరిగిందని, మండల స్థాయిలో అత్యధిక మార్కులు పొందిన విద్యార్థులను, జిల్లా స్థాయిలో అక్టోబరు 27వ తేదీన పరీక్ష ఉంటుందని, జిల్లా స్థాయిలో మొదటి స్థానం పొందిన విద్యార్థులను ఎంపిక రాష్ట్ర స్థాయిలో నవంబర్ 9, 10వ, తేదీన టేలెంట్ పరీక్ష జనవిజ్ఞాన వేదిక ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో కవిత, ముత్తయ్య, పి కన్నారావు , రాంబాబు, సోమరాజు పాల్గొన్నారు.

## పొలం పిలుస్తుంది రైతులకు అవగాహన సదస్సు



**ఆత్రేయపురం పెన్ పవర్ సెప్టెంబర్ 24** మండలం లో లొల్ల గ్రామాలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు.ముదునూరి సుబ్బరాజు రైతు క్షేత్రంను అధికారులు సందర్శించారు. అనంతరం వరి పంటలో ఈ సమయంలో వచ్చే బాక్టీరియా ఆకు ఎండు తెగులు , సుడిదోమ జీవతచక్రం గురించి మండల వ్యవసాయ అధికారి జె. భార్గవ్ మహేష్ రైతులకు వివరించారు.కొత్తపేట ఏ డి ఏ - ఎం. వి.రామారావు బాక్టీరియా ఆకు ఎండు తెగులు నివారణకు బ్యాటాక్స, కాపర్ హైడ్రాక్సైడ్ 2.5జి /లీటరు నీటికి,ప్లాంటోమైసిన్, స్ట్రెప్టోమైసిన్ 1జి /లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి అనీ అదే విధంగా యూరియా ను తగ్గించుకోవాలి అని తెలియజేయ్యడమైనది.రైతులు వ్యక్తిగత పనిముట్లు ముడి జింక్, టార్పలిన్లు కావాలని ఈ సమావేశంలో అడగడం జరిగింది.ఈ కార్యక్రమంలో వెటర్నరీ డాక్టర్ సుబ్బారావు , ఏఎంసీ ప్రసాద్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## వేగేశ్వరపురం, ప్రక్కిలంక గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం





**తాళ్ళపూడి, పెన్ పవర్, సెప్టెంబర్ 24:**వేగేశ్వరపురం, ప్రక్కిలంక గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడమైనదని ఏఓ రుచిత తెలిపారు. ప్రతీ మంగళ, బుధ వారాలలో వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ శాఖలు గ్రామాలలో పర్యటించటం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా రైతులకు మెరుగైన విస్తరణ సేవలు అందించుట, సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించుట, సేంద్రీయ, ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించుట జరుగుతుందని తెలిపారు. వేగేశ్వరపురం గ్రామంలో గ్రామ సర్పంచ్ కొమ్మిరెడ్డి పరశురామారావు, తెలుగుదేశం పార్టీ నాయకులు కైగాల శ్రీనివాసరావు, బీజేపీ నాయకులు ఇందుగుల రామకృష్ణ ప్రక్కిలంక గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులు నాయుడు హనుమంతరావు, కందుల బాల నాగేశ్వరరావు, వెటర్నరీ డాక్టర్ బాలాజీ శంకర్, ఏపీసీఎన్ఎఫ్ సిబ్బంది మణికంఠ, గ్రామ సహాయకులు, వెటర్నరీ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

### ఉద్యోగ భరోసా కల్పించాలని వినతిపత్రం



**చాగల్లు, పెన్ పవర్, సెప్టెంబర్ 24:**చాగల్లు గ్రామంలోని లిక్కర్ డిపో దగ్గర ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా బ్రాందీ షాపుల్లో పనిచేసే సేల్స్ మేన్స్, సూపర్వైజర్లు 35 మంది వచ్చి డిపో ఇంచార్జ్ మేనేజర్ సురేష్, సీఐ అంతాక్షరి లకు ఉద్యోగ భరోసా కల్పించాలని వినతిపత్రం అందజేశారు. వైన్ షాపుల్లో పనిచేసే సూపర్వైజర్లను, సేల్స్ మేన్ లను కొత్త బ్రాందీ షాపుల విధానంలో ప్రభుత్వం కొనసాగించాలని, లేని పక్షంలో ఉద్యోగ భరోసా కల్పించాలని కోరారు.

### ఫిజియోథెరపీని సద్వినియోగం చేసుకోండి మండల విద్యాశాఖాధికారి చౌదరి



**పెద్దాపురం, పెన్ పవర్, సెప్టెంబర్ 24 :** స్థానిక మున్సిపల్ సెంటర్ సమీపంలో గల మహాత్మా గాంధీ పాఠశాల ఆవరణలో నిర్వహిస్తున్న భవిత కేంద్రంలో మంగళవారం ఫిజియోథెరపీ శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని మండల విద్యాశాఖాధికారి వి.ఆర్.కె చౌదరి సందర్శించి ఫిజియోథెరపీ ప్రక్రియను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పమండల పరిధిలోని శారీరక వైకల్యం, మెదడు పక్షవాతం గల బాలల తల్లిదండ్రులు భవిత కేంద్రంలో నిర్వహించే ఈ ఫిజియోథెరపీ సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం ఆయన బాలల తల్లిదండ్రులతో మాట్లాడి పిల్లల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం.ఎల్. శివజ్యోతి, భవిత కేంద్రం నిర్వాహకులు బి.దుర్గాప్రసాద్ రెడ్డి,బి. ఆనంద్, డాక్టర్ అపర్ణ తదితరులు పాల్గొన్నారు.

# రెండుగా చీలిన తాడేపల్లిగూడెం వైసిపి

## వడ్డీ వెంట క్యాడర్

## బలహీనపడుతున్న కొట్టు వర్గం

**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, సెప్టెంబర్ 24:** తాడేపల్లిగూడెం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రెండుగా చీలింది. వారిలో ఉన్న విభేదాలు తారస్థాయికి చేరుకుంటున్నాయి. తాడేపల్లిగూడెం పట్టణం, రూరల్, పెంటపాడు మండలానికి చెందిన వైసీపీ శ్రేణులు రెండు వర్గాలుగా విడిపోయారు. మాజీ మంత్రి కొట్టు సత్యనారాయణ మాట్లాడే తీరుకు చాలామంది నాయకులు ఆవేదనకు గురవుతూ వస్తున్నారు. ఈ నేపథ్యంలో వైసీపీ శ్రేణులకు ప్రత్యామ్నాయం దొరికింది. రాష్ట్ర ఆక్వా బోర్డు ఉపాధ్యక్షుల వడ్డి రఘురాం నాయుడు వైసీపీ శ్రేణులకు అండగా నిలబడుతున్నారు. శ్రేణుల్లో ఎవరికి ఏ ఇబ్బంది వచ్చినా నేనుంటానంటూ ముందుకు రావడంతో వడ్డీ నాయకత్వాన్ని వైసీపీ శ్రేణులు ఆహ్వానిస్తున్నారు. నియోజవర్గంలో నానాటికి వడ్డీ అనుచర గణం పెరగడం కొట్టుకు మింగుడు పడటం లేదు. అయితే ఇటీవల కాలంలో నియోజకవర్గంలోని ముఖ్య నాయకులను తీసుకుని వెళ్లి పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి కలిశారు. ప్రతి ఒక్కరిని నియోజకవర్గ పరిస్థితులపై జగన్ ఆరా తీసినట్లు తెలిసింది. అందరూ కలిసికట్టుగా పార్టీ సిద్ధాంతం కోసం పని చేయాలని హితవు పలికినట్లు సమాచారం. పెంటపాడు మండలం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి అనుకూలమైనది. పెంటపాడు ప్రతి ఎన్నికల్లో వైసీపీకి 1000కి పైగా ఓట్లు ఆధిక్యత వస్తూ ఉండేది. గత ఐదేళ్ల కాలంలో మాజీ మంత్రి కొట్టు తన దుందుడుకు వ్యవహారం,అవినీతి పాలన, పార్టీ కోసం పని చేసే నాయకులను పట్టించుకోకపోవడం వంటి కారణాలతో మండలంలో వైఎస్ఆర్ కాంగ్రెస్





పార్టీ బలహీనపడింది. పెంటపాడు గ్రామంలో సొసైటీ మాజీ అధ్యక్షులు నల్లిమిల్లి వీర రాఘవరెడ్డి తనయుడు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగానికి జిల్లా ఉపాధ్యక్షులు నల్లిమిల్లి విజయానంద రెడ్డి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అహర్నిశలు శ్రమించారు. పార్టీ కోసం కష్టపడి రెడ్డి సామాజిక వర్గాన్ని చిన్నచూపు చూస్తూ వెలమ సామాజిక వర్గానికి పెద్దపీట వేస్తూ వచ్చారు. దీంతో రెడ్డి సామాజి వర్గం లో కొందరు ఎన్నికల సమయంలో వైసీపీకి గుడ్ బై కొట్టి జనసేనలో చేరారు. అదే సమయంలో అంజిరెడ్డి వర్గాన్ని జనసేనలోకి ఆహ్వానించిన పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉన్నారు. పార్టీ కోసం కష్టించే అంజిరెడ్డి వంటి వారిపై కొట్టుకు చిన్న చూపు ఉంటూనే ఉంది. దీంతో అంజిరెడ్డి అనుచరగణం వడ్డీ రఘురాం నాయకత్వానికి జై కొడుతున్నారు. ఇదే కోవలో మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు ముఖ్య నాయకులు వడ్డీ వెంట నడవడానికి సిద్ధమయ్యారు. దీంతో నానాటికి కొట్టు వర్గం బలహీనపడుతూ వస్తోంది.గూడెం మండలంలో ముఖ్య నాయకులు వడ్డీ రఘురాం నాయకత్వానికి జై కొడుతున్నారు. ప్రధానంగా మండల పరిషత్ అధ్యక్షులు, జడ్పిటిసి, సర్పంచులు, ఎంపీటీసీలు కొట్టుకు గుడ్ బై కొట్టి వడ్డీ వెంట నడుస్తున్నారు. చాలామంది బహిరంగంగా రఘురాం చేపడుతున్న కార్యక్రమాలకు హాజరవుతున్నారు. గూడెం మండలంలో వస్తున్న చీలికలు గ్రహించి ఇటీవల కాలంలో మాజీ మంత్రి కొట్టు సత్యనారాయణ పార్టీ క్యాడర్ను పట్టించుకునే ప్రయత్నాన్ని ప్రారంభించారు. అయితే ఇప్పటికే క్యాడర్ చేజారడంతో కొట్టు శిబిరం పేలవంగా కనిపిస్తుంది. ఇటీవల కాలంలో మాజీ మంత్రులతో గూడెంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి నాయకులు ఎక్కువగా హాజరు కాకపోవడంతో అక్కడకు హాజరైన నాయకులు సమాచారం. ఇక రానున్న కాలంలో వైసీపీలో విభేదాలు తారాస్థాయికి చేరుకుని ఎవరు నియోజవర్గ నాయకునిగా నిలబడతారని దానిపై సర్వత్ర చర్చనీయాంశంగా మారింది.

# ఘనంగా అఖండ అనుసమారాధన

**పెనుమంట్ర,పెన్ పవర్,సెప్టెంబర్24:** మండలంలోని మార్టేరు గ్రామంలో నరసాపురం కాలువ గట్టుపై వేం చేసియున్న శ్రీవిద్య గణపతి ఆలయం వద్ద ఆదివారం అఖండ అనుసమారాధన ఘనంగా జరిగింది. గ్రామంలోని 21 మంది దాతలు స్వామివారికి సమర్పించిన 21 రకాల వంటకాలను అనుసమారాధనలో భక్తులకు వడ్డించారు. సుమారు ఎనిమిది వేలమంది కి పైగా భక్తులు అన్న ప్రసాదం స్వీకరించారు. ఈ సందర్భంగా సందర్భంగా ఆచంట నియోజకవర్గం వైయస్సార్సీపి పరిశీలకు రాలు, ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్పర్సన్ మేడపాటి షర్మిల రెడ్డి స్వామి వారిని దర్శించుకుని భక్తులకు అన్నప్రసాదాన్ని వడ్డన చేశారు. 11 రోజుల పాటు గణపతి గణపతికి పూజలు నిర్వహించిన అనంతరం ప్రతిష్ట చేసిన



గణపతి ప్రతిమను ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నరసాపురం కాలువలో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు సొసైటీ మాజీ అధ్యక్షులు కొవ్వూరి బ్రహ్మేశ్వర్ రెడ్డి, గ్రామ ఉప సర్పంచ్ కర్రి వేణుబాబు, ఎంపీటీసీ సభ్యులు గుడిమెట్ల లక్ష్మణ్ రెడ్డి, కొవ్వూరి బాబ్జి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# యార్లగడ్డలో పొలం పిలుస్తుంది కార్యక్రమం ప్రారంభం





**వై రామవరం,పెన్ పవర్, సెప్టెంబర్ 24 :** పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా మంగళవారం యార్లగడ్డ గ్రామంలో వరి, మొక్కజొన్న క్షేత్రాలను రైతులతో పాటు సందర్శన చేయడం జరిగిందని మండల వ్యవసాయ అధికారిణి ఉషారాణి తెలిపారు. జీరో బడ్జెట్ నేషనల్ ంంఫార్మింగ్ టీం నీమాస్త్రం మరియు జిల్లేడు ఆకుల కషాయం తయారీ విధానం, ఉపయోగాలను వివరించడం జరిగిందని తెలిపారు. పై అధికారుల ఆదేశాల మేరకు ముందుగా యార్లగడ్డ రైతు సేవా కేంద్రంలో వ్యవసాయ శాఖ నుండి రైతులకు చేపడుతున్న సేవలను వివరించడం జరిగిందన్నారు. పశు సంవర్ధక శాఖ ద్వారా రైతులకు వారి యొక్క పాడిపశులకు,మేకలకు,కోళ్లకు సీజనల్ వ్యాధుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను బస్సు వైద్యాధికారి యు.వీరేంద్ర రైతులకు తెలియజేశారు. యార్లగడ పంచాయతీలో ఉన్న వ్యవసాయ చెక్ డాములు రిపేర్ లో ఉన్న ఎడల తెలియజేయాలని నీటిపారుదల శాఖ ఏఈ రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యార్లగడ్డ సర్పంచ్ పల్లాల పద్మావతి,పంచాయతీ కార్యదర్శి, అందరూ వివిఎలు, వీహెచ్ఏలు,రైతులు పాల్గొన్నారు.

# నా యొక్క సహాయ సహకారాలు అందిస్తా

## - సమస్యల పై ఎమ్మెల్యే కలిసిన ఎరుకల సంక్షేమ సంఘం

**రాజమహేంద్రవరంరూరల్, పెన్ పవర్, సెప్టెంబర్ 24:** నాయక సహాయ సహకారాలు ప్రతి ఒక్కరికి అందజేస్తానని రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి హామీ ఇచ్చారు. మంగళవారం ఎరుకుల సమస్యలపై తూర్పుగోదావరి జిల్లా ఎరుకల సంక్షేమ సంఘం ప్రెసిడెంట్ ఎరుకుల మానుపాటి రామకృష్ణ, సంఘ సభ్యులుఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరికి వారి కుల సమస్యలపై వివరించారు. ఈ సందర్భంగా బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ ఎరుకల కులానికి రావలసిన లోన్ల విషయంలోనూ, పెన్షన్ల విషయంలోనూ నా యొక్క సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. కమ్యూనిటీ హాల్ విషయంలోనూ, ఏకలవ్య విగ్రహ విషయంలోనూ సానుకూలంగా ఎమ్మెల్యేగా స్పందించారన్నారు. ఈ కార్యక్రమంలో బుర్రిలంక గ్రామ ఎరుకల సంఘం ప్రెసిడెంట్ ఎలుబుడి వెంకటేశ్వరులు,జిల్లా క్రమశిక్షణ కమిటీ అధ్యక్షులు వలపు ప్రసాద్, జిల్లా క్రమశిక్షణ కమిటీ మెంబర్ మానుపాటి వెంకటేశ్వర్లు, బుర్రిలంక గ్రామ ఎరుకల పెద్దలు పాల్గొన్నారు.



# పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి: ఆదినారాయణ

## లంకలకోడేరు, అరట్లకట్లలో పొలం పిలుస్తోంది కార్యక్రమం

**పోడూరు, పెన్ పవర్, సెప్టెంబర్ 24:** టిడిపి, జనసేన, బిజెపి (ఎన్డీఏ) కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని పాలకొల్లు మండల తెలుగు రైతు సంఘం అధ్యక్షుడు నెక్కంటి ఆదినారాయణ రైతులకు సూచించారు. రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఆదేశాల మేరకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం పాలకొల్లు మండలం లంకలకోడేరు అరట్లకట్ల గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం స్థానిక వ్యవసాయ శాఖ అధికారులు రైతులు సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి రైతే వెన్నెముక అన్నారు. మన రాష్ట్రం వ్యవసాయ ఆధారిత రాష్ట్రమని అందులోనూ పశ్చిమగోదావరి జిల్లా ముఖ్యమైనదిగా పెరుగాంచిందన్నారు. లాభసాటి వ్యవసాయాన్ని అభివృద్ధి పరిచేందుకు రైతులు సాగులో మెలకువలు, సూచనలు తెలుసుకుని శాస్త్రీయమైన పద్ధతిలో లాభాలను పొందేందుకు పొలం పిలుస్తుంది కార్యక్రమం ప్రభుత్వం చేపట్టిందన్నారు. రైతులంతా కార్యక్రమానికి హాజరై వ్యవసాయ అధికారులు తెలియజేసిన సూచనలు సలహాలు పాటిస్తూ సత్ఫలితాలు పొందాలని సూచించారు.



కార్యక్రమంలోటిడిపి నాయకులు చొప్పల కుటుంబరావు, ఆకుల స్వామి సురేష్, కొడకా కోటేశ్వరరావు, చొప్పల వెంకట్రావు, మాదు సుబ్బారావు, మాదు శ్రీనివాసరావు, ఇర్రింకి లక్ష్మయ్య, వ్యవసాయ శాఖ అధికారులు, ఆర్ఎస్కే సిబ్బంది పొత్తూరి కుమార స్వామిరాజు, చింతపల్లి సత్యనారాయణ, చింతపల్లి శ్రీనివాసు, ఆంజనేయులు, పోలిశెట్టి సుబ్రహ్మణ్యం, చింతపల్లి శ్రీనివాసు, కొండేటి రాంబాబు, ఇల్లా నాగేశ్వరరావు పోలిశెట్టి సుబ్బారావు, పోలిశెట్టి రామకృష్ణ, ముప్పిడి ఆశీర్వాదం, రైతులు పాల్గొన్నారు.

# మరిడమ్మ దేవస్థానం ఏసీగా విజయలక్ష్మి బాధ్యతలు స్వీకరణ



**పెద్దాపురం, పెన్ పవర్, సెప్టెంబర్ 24 :** పెద్దాపురం మరిడమ్మ అమ్మవారి దేవస్థానం అసిస్టెంట్ కమీషనర్ గా కె. విజయలక్ష్మిని నియమిస్తూ రాష్ట్ర దేవాదాయశాఖ కమీషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఆమె తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం హితకారిణి సమాజం ఏసీగా పనిచేస్తూ బదిలీపై ఇక్కడికి వచ్చారు. ప్రస్తుతం ఇక్కడ పనిచేస్తున్న చేబ్రోలు రామ్మోహనరావు అన్నవరం దేవస్థానానికి బదిలీపై వెళ్లారు. తొలుత దేవస్థానం అధికారులు ఆమెకు మేళతాళాలు, వేదమంత్రాలతో సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించగా వేద పండితులు ఆశీర్వచనం పలికారు. అమ్మవారి దర్శనానంతరం కార్యాలయంలో ప్రస్తుత అసిస్టెంట్ కమీషనర్ చేబ్రోలు రామ్మోహనరావు నుంచి ఆమె బాధ్యతలు స్వీకరించారు.

# గోరింటలో పొలం పిలుస్తోంది



**పెద్దాపురం, పెన్ పవర్, సెప్టెంబర్ 24:** తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి సాధించే దిశగా రైతులను ముందుకు నడిపించడమే పొలం పిలుస్తోంది కార్యక్రమం ప్రధాన లక్ష్యమని మండల వ్యవసాయాధికారి కొమ్మోజు సంజయ్ కుమార్ అన్నారు. మండల పరిధిలోని గోరింట గ్రామంలో మంగళవారం నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. గ్రామ సర్పంచ్ పచ్చిపాల నేరీకుమారి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఏవో సంజయ్ కుమార్ మాట్లాడుతూ అన్నదాతను ఆదుకోవడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని, సాగు విషయంలో రైతులకు శాస్త్రీయ అంశాలపై అవగాహన కల్పించేందుకు పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా ప్రస్తుతం ఉన్న వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో వరి పంటలో తెగుళ్ళు, చీడపీడల నివారణపై రైతులకు అవగాహన కల్పించారు. అలాగే సామూహిక ఎలుకల నివారణ కార్యక్రమంలో భాగంగా రైతులకు ఎర తయారు చేసే విధానం వివరించి ఎలుకల మందును రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారిణి డాక్టర్ మస్తాంభి, ఉద్యాన శాఖ సహాయకుడు ఎన్. సత్యనారాయణ, ఏఇవో ఎన్.వి.వి. ప్రసాద్, గ్రామ వ్యవసాయ సహాయకులు సాహితి, శ్రీవాణి అఖిల్, ఏపిసిఎన్ఎఫ్ సిబ్బంది బంగారు శేషబాబు, కె.వి.వి సత్యనారాయణ, కె. రామకృష్ణ, కోటేశ్వరరావు, కర్రి వీరభద్రరావు, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక



**పెద్దాపురం / సామర్లకోట, పెన్ పవర్, సెప్టెంబర్ 24 :** పెద్దాపురం నియోజకవర్గ స్థాయిలో ఇటీవల నిర్వహించిన ఖోఖో, కబడ్డీ పోటీల్లో సామర్లకోట పట్టణంలోని అయోధ్య రామపురంలో గల మున్సిపల్ ఉన్నత పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనపరచి జిల్లాస్థాయికి ఎంపికైనట్లు పాఠశాల హెచ్ఎం తోటకూర సాయి రామకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్కూల్ గేమ్స్ ఆఫ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీల్లో అండర్ - 14 విభాగం ఖోఖోలో ఎం. శివ, గౌతం, కామేష్, అండర్ - 17 విభాగంలో జి. రాకేష్ ఎంపిక అయ్యారన్నారు. అలాగే కబడ్డీ అండర్ - 14 విభాగంలో డి. రంజిత్, అండర్ - 17 విభాగంలో కె. అభిరామ్, కార్తీక్ రెడ్డి, సాయి సత్య, మనోజ్, సూర్య ఎంపిక కాగానే, అథ్లెటిక్స్ అండర్ -14 విభాగంలో 400 మీటర్ల పరుగు పందెం పోటీల్లో ఆంజనేయరెడ్డి తృతీయ స్థానం పొందారన్నారు. తమ పాఠశాల నుంచి మొత్తం 11మంది ఎంపికయ్యారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను శిక్షకులు, ఉపాధ్యాయులు జి. రవి, టి. అజయ్ కుమార్, తాళ్లూరి వైకుంఠం, వి. రాజు, జి. గోవిందు,తదితరులు అభినందించారు.

# నవోదయలో ప్రవేశానికి దరఖాస్తుల స్వీకరణ గడువు పెంపు



**పెద్దాపురం, పెన్ పవర్, సెప్టెంబర్ 24 :** జవహర్ నవోదయ విద్యాలయలో 2025-26 విద్యా సంవత్సరంలో ఆరో తరగతిలో ప్రవేశానికి ఆన్లైన్ దరఖాస్తుల గడువును పెంచినట్లు ఇన్చార్జి ప్రిన్సిపాల్ కె. రామకృష్ణయ్య ఒక ప్రకటనలో తెలిపారు. నవోదయ విద్యాలయ సమితి ఆదేశాల మేరకు వచ్చేనెల 7వ తేదీ వరకూ గడువును పెంచినట్లు చెప్పారు. అలాగే ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు తమ దరఖాస్తులో ఎలాంటి సవరణలు ఉన్నా సరే వచ్చేనెల 8, 9 తేదీల్లో సరి చేసుకోవచ్చని తెలిపారు. ఈ అవకాశాన్ని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, అలాగే ప్రవేశ పరీక్ష 18.1.2025వ తేదీన జరగనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే తలారి వెంకట్రావు జన్మదిన వేడుకలు



**కొవ్వూరు, పెన్ పవర్, సెప్టెంబర్ 24:** మాజీ ఎమ్మెల్యే, వైఎస్ఆర్సీపీ కొవ్వూరు నియోజకవర్గ ఇన్చార్జి తలారి వెంకట్రావు పుట్టినరోజు సందర్భంగా కొవ్వూరు ఆయన క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఆయన పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి చెల్లుబోయిన వేణు గోపాలకృష్ణ, మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా, వైఎస్ఆర్సీపీ నాయకులు డాక్టర్ గూడూరి శ్రీనివాస్ ముఖ్య అతిథిలుగా విచ్చేసి, తలారి వెంకట్రావుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. కొవ్వూరు నియోజకవర్గంలోని వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో తలారి వెంకట్రావు కేక్ కటింగ్ చేశారు. కార్యక్రమంలో పాల్గొన్నవారు ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు నియోజకవర్గంలోని వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల కార్పొరేషన్ సభ్యురాలిగా పద్మజాలక్ష్మి



**పెద్దాపురం, పెన్ పవర్, సెప్టెంబర్ 24 :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల కార్పొరేషన్ సభ్యురాలిగా తుమ్మల పద్మజాలక్ష్మి నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పెద్దాపురం మండలం పులిమేరు గ్రామానికి చెందిన పద్మజాలక్ష్మి ప్రస్తుతం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలిగా కొనసాగుతున్నారు. ఈ సందర్భంగా ఆమెకు పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఓపెన్ స్కూల్ ను సద్వినియోగం చేసుకోవాలి-స్టేట్ కోఆర్డినేటర్ శ్రీనివాస్



**పెద్దాపురం / సామర్లకోట, పెన్ పవర్, సెప్టెంబర్ 24 :** ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం ద్వారా పదవ తరగతి, ఇంటర్మీడియట్ కోర్సులు చదువుకునేందుకు ప్రభుత్వ అవకాశం కల్పించిందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఓపెన్ స్కూల్ స్టేట్ కోఆర్డినేటర్ ఎం. శ్రీనివాస్ పేర్కొన్నారు. సామర్లకోట పట్టణంలో స్థానిక అయోధ్యరామపురంలో గల ఓపెన్ స్కూల్ అధ్యయన కేంద్రాన్ని జిల్లా కోఆర్డినేటర్ పి. సాయి వెంకటరమణతో కలిసి మంగళవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా స్టేట్ కోఆర్డినేటర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఆసక్తి, అర్హత ఉన్నవారంతా పదో తరగతి లేదా ఇంటర్ పరీక్షలను ఓపెన్ స్కూల్ ద్వారా రాసి, అర్ధాంతరంగా ఆగిపోయిన తమ చదువును ఈనెల 28వ తేదీ వరకు ఎలాంటి ఫైన్ లేకుండా ఫీజు చెల్లించి అడ్మిషన్ పొందవచ్చని అన్నారు. స్థానిక కోఆర్డినేటర్ సాయి రామకృష్ణ మాట్లాడుతూ తమ అధ్యయన కేంద్రం ద్వారా ఇప్పటికే ఎంతో మంది ఉత్తీర్ణులై మంచి ఉపాధి, ప్రమోషన్ అవకాశాలు పొందారని తెలిపారు. అనంతరం సార్వత్రిక విద్యా పీఠం సంబంధించిన కరపత్రాలు, గోడపత్రికలను వారు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వి. రాజు, జి. గోవిందు, కె. అరుణ, కె.వి.వి. సత్యనారాయణ, ఏ.ఎల్.వి. కుమారి, శ్రీలక్ష్మి, కోడూరి శివ, ఎం.వి సత్యనారాయణ, శేషారత్నం, బ్రహ్మానందం, తదితరులు పాల్గొన్నారు.

### నెలమూరులో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం



**పెనుమంట్ర, పెన్ పవర్, సెప్టెంబర్ 24:** మండలంలోని నెలమూరులో "ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం" జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైనా జనసేన నేత కోయ వెంకట కార్తీక్ మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిన 100 రోజుల పాలనలో సూపర్ సిక్స్ మేనిఫెస్టోలో భాగంగా చేసిన అభివృద్ధి, సంక్షేమం మరియు చేయబోయే పథకాల అమలు గురించి ప్రజలకు వివరించారు. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలు . అమలుకు కట్టుబడి ఉందన్నారు. కూటమి ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నెలమూరు సర్పంచ్, ఎంపీటీసీ, ఎన్డీఏ కూటమి నాయకులు పంచాయతీ సిబ్బంది, మెడికల్ సిబ్బంది అంగన్వాడి కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే తలారి వెంకట్రావుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన తోట రామకృష్ణ



**కొవ్వూరు, పెన్ పవర్, సెప్టెంబర్ 24:** మాజీ ఎమ్మెల్యే, వైఎస్ఆర్సీపీ కొవ్వూరు నియోజకవర్గ ఇన్చార్జి తలారి వెంకట్రావు పుట్టినరోజు సందర్భంగా మంగళవారం కొవ్వూరు ఆయన క్యాంప్ కార్యాలయంలో పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తూర్పుగోదావరి జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షులు తోట రామకృష్ణ మాజీ ఎమ్మెల్యే తలారి వెంకట్రావును శాలువాతో సత్కరించి, పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దేవం గ్రామ సర్పంచ్ తిరిగిపల్లి వెంకట్రావు, తాళ్లపూడి మండల కాపు సంఘం ప్రెసిడెంట్ నామా ప్రకాశం, వైఎస్ఆర్సీపీ నాయకులు చామకూరి సత్యనారాయణ తదితరులు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో ఉన్నారు.

# నిల్వ ఉంచిన ఆహార పదార్ధాలను విక్రయిస్తే కఠిన చర్యలు: జేసీ

## ఇకనుంచి దుకాణాలను తరచూ ఆకస్మిక తనిఖీలు చేస్తాం



**పోడూరు, పెన్ పవర్, సెప్టెంబర్ -24:** జిల్లాలో భోజన హొటళ్లు, బేకరీలు, స్వీట్ దుకాణాల్లో నిల్వ ఉంచిన పదార్థాలను అమ్మితే కఠిన చర్యలు తప్పవని, ఇక నుండి ఆకస్మిక తనిఖీలు చేస్తామని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి హెచ్చరించారు. భీమవరం పట్టణంలో ఉండి రోడ్డులో స్పైస్ మ్యాజిక్ రెస్టారెంట్ను మంగళవారం జిల్లా జాయింట్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. రెస్టారెంట్ లో ఉన్న పదార్థాల ప్యాకెట్లను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో కొన్ని హొటల్స్ లో నిల్వ ఆహార పదార్థాలు వండి అమ్మడం కారణంగా ప్రజలు అనారోగ్యాల బారిన పడుతున్నారన్నారు. ఈ రోజు తనిఖీ లో భాగంగా స్పైస్ మ్యాజిక్ రెస్టారెంట్ లో మటన్ కర్రీ, చిల్లీ పౌడర్ శాంపుల్స్ తీయించడం జరిగిందన్నారు. తీసిన శాంపిల్ను ల్యాబ్ కు పంపడం జరుగుతుందని, పరీక్షలలో కల్తీ అని తేలితే రిపోర్టులు ఆధారంగా తగు చర్యలు తీసుకుంటాం అన్నారు. రోజులు కొద్ది మాంసం, ఆహార పదార్థాలను ఫ్రిజ్ లలో నిల్వ ఉంచి ప్రజలకు అందిస్తున్నారని అన్నారు. ఆహార పదార్థాలపై ఫుడ్ కలర్స్ పూసి తాజాగా ఉన్నట్లు చూపిస్తున్నారని, ముందు రోజు తయారు చేసిన పదార్థాలను ప్రజలకు పెట్టినట్లు ఎక్కడైనా నిర్ధారణ అయితే వారిపై ఎఫ్.ఎస్.ఎస్.ఏ చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆహార పదార్థాలలో అనారోగ్యానికి దారి తీసే ఫుడ్ కలర్స్ ను వాడుతున్నారన్నారు. ఫుడ్ కలర్స్ వలన క్యాన్సర్ ఉంటి రోగాలు వస్తాయన్నారు. అలాగే టేస్టింగ్ సాల్టు వినియోగం కూడా జరుగుతుందని, దీనివలన ఎన్నో అనారోగ్యాలకు గురికావడం జరుగుతుందన్నారు. ఫుడ్ కలర్స్ ను, టేస్టింగ్ సాల్ట్ ను వినియోగించవద్దని ఆదేశించారు. హొటల్లో యజమానులు ఆహార పదార్థాలు తయారు చేసే గదులు అపరిశుభ్రంగా ఉండకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని, అలాగే హొటల్ పరిసరాలు శుభ్రంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ప్రజలకు తాజాగా వేడిగా ఉన్న పదార్థాలను మాత్రమే అందించాలని సూచించారు. స్వీట్ షాపులు, బేకరీలులో నిల్వ ఉంచినవి ప్రజలకు అమ్ముతున్నారని తన దృష్టికి వచ్చిందని అలాంటి వారిపై చర్యలు తప్పవని అన్నారు. స్వీట్స్, బేకరీ ఐటమ్స్ ప్రతి పదార్థంపై తయారు చేసిన తేదీ, ఎక్స్పైరీ తేదీ కచ్చితంగా షాపు యజమానులు ప్రదర్శించాలన్నారు. తరచూ షాపులు తనిఖీలు చేయడం జరుగుతుందని, ఎఫ్.ఎస్.ఏ.ఐ లైసెన్సులు కలిగి ఉండాలని అలా లేని వారిపై చర్యలు తీసుకుంటామని జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి హెచ్చరించారు. ఈ తనిఖీలు సందర్భంలో జిల్లా ఆహార భద్రత తనిఖీ అధికారి ఏ.ఎస్.ఆర్ రెడ్డి, అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ ఎం.శ్రీనివాస్ ఉన్నారు.

# అండగా కూటమి ప్రభుత్వం






## ఆరుగొలనులో ఇది మంచి ప్రభుత్వం

**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, సెప్టెంబర్ 24:** కూటమి ప్రభుత్వం ప్రజలకు అండగా ఉంటుందని ఎమ్మెల్యే శ్రీనివాస్ తెలిపారు. మండలంలోని ఆరుగొలను గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం పేరుతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సంక్షోభంలోనూ సంక్షేమం అందించి అభివృద్ధికి రెక్కలు తొడిగి మొదటి వంద రోజుల్లోనే ఇది మంచి ప్రభుత్వం అని ప్రజల చేత అనిపించుకుంటుందనారు. ఎన్టీఆర్ హౌసింగ్ ప్రోగ్రాం కింద 2014- 2019 వ సంవత్సరం మధ్యలో ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకున్న తాడేపల్లిగూడెం మండలం లోని 1047 మంది లబ్ధిదారులకు కోటి 54 లక్షల రూపాయలు, పెంటపాడు మండలంలో ఇళ్ళ నిర్మాణం పూర్తి చేసుకున్న 652 మంది లబ్ధిదారులకు కోటి 22 లక్షల రూపాయలు ప్రభుత్వం విడుదల చేసిందని తెలిపారు. లబ్ధిదారులకు వెంటనే నిధులు చెల్లించడానికి గృహనిర్మాణ శాఖ ద్వారా తగిన చర్యలు తీసుకుంటున్నామని తెలియజేశారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను రద్దుచేసి ప్రజల ఆస్తులకు భద్రత కల్పించారని తెలిపారు . గత ప్రభుత్వ హయాంలో ఇబ్బందులను ఎదుర్కొన్న ఆరుగొలను గ్రామ క్వారీ యజమానులు, కార్మికులు అలాగే లారీ యజమానులు, డ్రైవర్లు పడుతున్నటువంటి ఇబ్బందులు గురించి మాట్లాడుతూ వారికి అన్ని రకాలుగా తన సహాయ సహకారాలను అందిస్తానని వాగ్దానం చేశారు. అనంతరం ఆరుగొలను గ్రామంలోని గర్భిణులకు శీమంతం నిర్వహించి, వారికి సారె చీర ఇచ్చి దీవించారు. ఈ కార్యక్రమంలో ఆరుగొలను గ్రామ సర్పంచ్ బుచ్చిబాబు, వార్డు మెంబర్లతో పాటు, తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ వలవల బాబ్జి, భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఈతకోట తాతాజీ, బిజెపి జిల్లా మీడియా కన్వీనర్ నరిశే సోమేశ్వరరావు, టిడిపి మాజీ ఎంపీపీ మండల అధ్యక్షుడు పరిమి రవికుమార్, తాడేపల్లిగూడెం రూరల్ మండలం జనసేన పార్టీ అధ్యక్షులు అడప ప్రసాద్ , తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పరిమి రవికుమార్, పెంటపాడు మండల అధ్యక్షులు పుల్ల బాబి పాలూరి వెంకటేశ్వరరావు, తాడేపల్లిగూడెం మండలం లోని అన్ని గ్రామ సర్పంచులు ఎంపీటీసీలు జడ్పీటీసీలు పెంటపాడు మండలం లోని అన్ని గ్రామ సర్పంచులు ఎంపీటీసీలు, జడ్పిటిసిలు, తాడేపల్లిగూడెం పెంటపాడు మండల రెవెన్యూ అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, గృహ నిర్మాణ శాఖ అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం విజయవంతం





**వి.ఆర్.పురం పెన్.పవర్.సెప్టెంబర్.24** రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు రంపచోడవరం నియోజకవర్గం ఎం.ఎల్.ఏ.మిరియాల శిరీష దేవి ఆదేశాల మేరకు మండలంలోని వడ్డిగూడెం సచివాలయం పరిధిలోని వి.ఆర్.పురం ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద మంగళవారం మండల జడ్పిటిసి వాళ్ల రంగారెడ్డి,అధ్యక్షతనలో ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా రంపచోడవరం నియోజకవర్గం ఎం.ఎల్.ఏ.శిరీషదేవి,మాట్లాడుతూ

ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమం ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వంద రోజులలో సాధించిన సంక్షేమ,అభివృది గురించి,ప్రజలకు అందించిన పథకాలు గురించి,తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు,ఎన్నికలు హయాంలో ఇచ్చిన మాట ప్రకారంనిరుద్యోగ యువతకు అండగా నిలబడుతూ మెగా డీఎస్సీ పైసంతకం 16.437 ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయడం పెన్షన్ ఒకేసారి1000 నుండి 4000 రూపాయలు పెన్షన్ ఇవ్వడం,మొదటి నెల ఒక్కొక్కరికి 7000 వేల రూపాయలు చొప్పున ఒకేరోజు 65.18 లక్షల మంది గృహల వద్ద వెళ్లి 4.408 కోట్లు పంపిణీ చేయడం జరిగిందని,దేశంలోనే ఒక తిరుగులేని సంక్షేమం,అంటూ ఆయన అన్నారు.

ప్రతి నెల ఒకటో తారీఖునహో జీతాలు ఇస్తున్నాం 1674.47 కోట్లు,వరిధాన్యం కొనుగోలు బకాయిలను చెల్లించి, అన్నదాతలను ఆదుకొంటున్నాము.స్థానిక సంస్థలకు1452 కోట్లు పంచాయితీలకు ఇవ్వడం జరిగిందంటూ తెలిపారు. ప్రజలకు నిద్ర లేకుండా చేసిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్,ను రద్దుచేసి ప్రజల ఆస్తులను భద్రత కల్పించడం జరిగిందని, హో ఐదురూపాయ లకే అన్నం పెట్టే 175 అన్న క్యాంటీన్లు ప్రారంభించడం జరిగింది.: ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్రంలో ఉన్న అన్ని పంచాయతీలను ఒక తాటి మీదకు తెచ్చి ఒకేసారి గ్రామసభ నిర్వహించి రికార్డు సృష్టించారని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే శిరీష దేవి మాట్లాడుతూ సంక్షోభంలోనూ సంక్షేమం అందించి అభివృద్ధికి రెక్కలు తొడిగిన ఘనత మన ప్రభుత్వానికి దక్కిందని,మనరంపచోడవరం నియోజకవర్గంలో నాలుగు చోట్ల అన్నా క్యాంటీన్లను సెలక్షన్ చేయించడం జరిగిందని త్వరలోనే రంపచోడవరం రెండు గోకవరం ఒకటి చింతూరు ఒకటి హెడ్ కోటర్ లో ప్రజలు ఎటువంటి ఇబ్బందులు పడకుండా ఉంటారని ఏర్పాటు చేయడం జరుగుతుందని,పోలవరం ప్రాజెక్టు కారణంగా గోదావరి వరదలు సమయంలో ఇబ్బంది పడుతున్న గ్రామాలన్నిటిని,మన రాష్ట్రముఖ్యమంత్రి, చంద్రబాబు నాయుడు,దృష్టికి తీసుకువెళ్లి, నిర్వాసితులకు ఆర్. అండ్.ఆర్.ప్యాకేజీ సర్వే జరగని, గృహలకు పూర్తిస్థాయిలో సర్వే చేపిస్తానని,భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్,సుబ్బారావు,ఎస్.డి.సి.జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పి.రాజు,సీనియర్ అసిస్టెంట్ యం.చినబాబు, కళాశాల సిబ్బంది.ఎన్డీఏ కూటమి మండల వివిధ పార్టీల నాయకులు,కార్యకర్తలు,గ్రామ సచివాలయ సెక్రెటరీ, సచివాలయ సిబ్బంది,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వీర పాపన్న కుంటకు రహదారి నిర్మాణం పనులు చేపట్టాలి.



**వి.ఆర్.పురం పెన్. పవర్.సెప్టెంబర్.24** వీరపాపన్న కుంటకు రహదారి నిర్మాణం పనులు చేపట్టాలని, సి.పి.ఎం.పార్టీనాయకులు,ప్రభుత్వాన్ని కోరారు. మండలంలోని సోమలగూడెం,లక్ష్మీనగరం,తదితర గ్రామాల్లో మంగళవారం సిపిఎంపార్టీ గ్రామశాఖ మహాసభలను సిపిఎం జండా ఆవిష్కరణ చేసి,అమరవీరులకు నివాళులు అర్పించి, ప్రారంభించడం జరిగిందని,సి.పి.ఎం.పార్టీ నాయకులు పూనెం సత్యనారాయణ,సోయంచినబాబు ప్రకటనలో తెలిపారు.ఈసమావేశంలో సి.పి.ఎం.నాయకులు పూనెం సత్యనారాయణ,మాట్లాడుతూ సోములగూడెం,లక్ష్మీనగరం గ్రామాల్లో రహదారి నిర్మాణం చేపట్టాలని,గతంలో తునికాకు సేకరించిన కార్మికులకు ఇవ్వాల్సిన బోనస్,నగదు తక్షణమే ప్రభుత్వం విడుదల చేయాలని,ఒక్కో కుటుంబానికి పదిఏను వేలరూపాయల నుంచి యాభై వేల రూపాయల వరకు బోనస్ చెల్లించాల్సి ఉన్నదని, ప్రభుత్వం తునికాకు కార్మికులకు న్యాయం చేయాలని,గ్రామాల్లో డ్రైనేజీలు ఏర్పాటు చేయాలని,గిరిజనులు సాగుచేస్తున్న పోడుభూములకు పట్టాలు ఇవ్వాలని,ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోములగూడెం,నిర్వాసితులకు,పోలవరం సర్వే జాబితాలో కొంతమంది పేర్లు నమోదు చేయలేదని,తక్షణమే నమోదు చేయాలని,ప్రభుత్వాన్ని కోరారు.ప్రజా సమస్యలపై పోలవరం నిర్వాసితుల సమస్యలపై భవిష్యత్తులో సిపిఎం ఉద్యమ కార్యచరణ చేపట్టబోతుందని,ప్రకటించారు.ఈ మహాసభల్లో సిపిఎం నాయకులు సున్నంరాజులు,పులి సంతోష్ కుమార్, వడ్లది రమేష్,పులి బొజ్జి,ఉయిక దుర్గారావు,తదితరులు పాల్గొన్నారు.

# దళితులపై దాడి చేసే వారిని కఠినంగా శిక్షించాలి - కాంతారావు



**పెన్ పవర్ గోపాలపురం సెప్టెంబర్ 24**రాష్ట్రంలో దళితులపై దాడి చేసే వ్యక్తులు ఎంతటి వారైనా వారిని కఠినంగా శిక్షించాలని వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి సభ్యులు కాంతారావు అన్నారు. కాళ్ళ మండలంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఫ్లెక్సీని చింపి అవమాన పరిచిన ప్రజా ప్రతినిధిని అలాగే దళిత డాక్టర్ పై దాడి చేసిన మరో ప్రజా ప్రతినిధిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ నియోజకవర్గంలోని నల్లజర్ల మండలంలో గాంటవారి గూడెంలో జాతీయ రహదారి పక్కన ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద ఒక్కరోజు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి సభ్యులు పిల్లి కాంతారావు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా దళితల్లో ఒక వర్గమైన మాలల పై కొందరు అగ్రవర్ణాల ప్రజాప్రతినిధులు దాడి చేయడం క్షమించరాని నేరం అన్నారు. ఈ దాడిల వెనుక ఎంతటి వారు ఉన్నప్పటికీ తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. అంబేద్కర్ ఫ్లెక్సీలు చింపిన, అలాగే దళిత డాక్టర్ను దూషించిన వ్యక్తులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. లేనిపక్షంలో ఈ ఇరువురి ప్రజాప్రతినిధుల్ని నియోజకవర్గంలో తిరగకుండా అడ్డుకుంటామన్నారు. ఆయా రాజకీయ పార్టీల అధినాయకులు ఈ సంఘటనను తీవ్రంగా పరిగణించి ఆ ఇద్దరిపై తగిన చర్యలు తీసుకోకపోతే భవిష్యత్తులో మరిన్ని నిరసన కార్యక్రమాలు చేపట్టి మరింత ఉధృతంగా చేస్తానని అన్నారు. దీక్షకి ముందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల వర్గీకరణ పోరాట సమితి ఫోర్ కమిటీ సభ్యులు వెంకట సుబ్బారావు, కూరపాటి శ్రీను, డి.శ్రీను, వడ్డీ శ్రీను, తోట రాము, కూరపాటి నాగరాజు, వాసా యెహోను, వీడే నిర్మల, బోడిగాట్రా సౌదామిని, వి. రాణి తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయం శ్రేయస్కారం-ఎమ్మెల్యే మద్దిపాటి





**పెన్ పవర్ ,గోపాలపురం సెప్టెంబర్ 24** ప్రకృతి వ్యవసాయం ఎంతో శ్రేయస్కరమని రైతులు ఆ దిశగా అడుగులు వేయ్యాలని గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పొలం పిలుస్తుంది అనే కార్యక్రమం ఏర్పాటు చేసింది. నియోజకవర్గంలోని నల్లజర్ల మండలం అనంత పల్లి గ్రామంలో మంగళవారం పొలం పిలుస్తుంది అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మద్దిపాటి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించే పంటలు ప్రజలకు రైతం గానికి ఎంతో మేలు చేకూర్చుతాయి అని అన్నారు. సేంద్రియ ఎరువులు వాడిన ఆహార ఉత్పత్తులను తినడం ద్వారా ప్రజలు ఎంతో ఆరోగ్యంగా ఉంటారన్నారు. పొలంబడి ద్వారా అధికారుల బృందం పొలాల్లోకి వెళ్లి పంటలను పరిశీలించి రైతులకు పలు సూచనలు సలహాలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. తాము ప్రజల మనిషినని ఎవ్వరికీ ఏ సమస్య ఆపద వచ్చినా ప్రజలు, అధికారులు నేరుగా తన దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే కోరారు. అనంతరం సేంద్రియ ఎరువుల ద్వారా తయారయ్యే పలు రకాల వస్తువులను ఆయన పరిశీలించారు. కొద్దిసేపు అధికారులతో మాట్లాడి ఆయా శాఖలకు సంబంధించిన పనితీరు గురించి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఏవో కమల్, త్రీ ఎఫ్ ఆల్ఫామ్స్ సభ్యులు, సంస్థ ప్రతినిధులు, గోపాలపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ సూపర్వైజర్ ఎం కొండలరావు, రెవెన్యూ ఆరోగ్య శాఖ అధికారులు సిబ్బంది టిడిపి బిజెపి నాయకులు రైతులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాల నిర్మూలన పై అవగాహన సదస్సు





**చింతూరు, పెన్ పవర్, సెప్టెంబర్ 24:**చైల్డ్ డెవలప్మెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ పి విజయ గౌరీ ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిర్మూలన పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ కాలేజీలోని ఇంటర్మీడియట్ విద్యార్థులకు బల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలు గురించి వివరించడం జరిగింది. బాల్య వివాహాల వల్ల అమ్మాయిలు విద్యా పరంగా ఆరోగ్యపరంగా చాలా నష్టపోతారని, ఈ వయసులో ఆకర్షనలకు లోను కాకుండా శ్రద్ధగా చదువుకోవాలని, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని తెలియజేశారు. పర్యవేక్షణ అధికారి డి ప్రియాంక మాట్లాడుతూ అబ్బాయిలు త్వరగా పెళ్లి చేసుకోవడం వల్ల ఆర్థిక ఇబ్బందులు వస్తాయి అని వాటిని ఎదుర్కొలేక వ్యాసనాలకు బానిస అవుతారని తెలియచేసారు. బీపీసీ రాజు గ మాట్లాడుతూ బాల్య వివాహాల వల్ల పుట్టిన పిల్లలో 50% పిల్లలు 1 సంవత్సరం నిండ కుండా చనిపోతున్నారని. వీటిని అందరం కలిసి అరికట్టాలని పిలుపునిచ్చారు. జానకల్యాణ్ వెల్ఫేర్ సొసైటీ సంస్థ సిబ్బంది విద్యార్థులకు విద్య యొక్క ప్రాముఖ్యత తెలిపి విద్యతోనే బాల్య వివాహాలను అరికట్టగలం అని, విద్యార్థుల సోషల్ మీడియాకు తక్కువ ప్రాధాన్యతను ఇచ్చి సమయాన్ని చదువుకు ఊయోగించాలని తెలియచేసారు. పర్యవేక్షణ అధికారి సంఘామిత్ర మాట్లాడుతూ యూత్ ని మత్తు పద్దర్థాలు టార్గెట్ చేస్తున్నాయి అని గంజాయి లాంటి డ్రగ్స్ కి చాలా దూరం గా ఉండాలని తెలియచేశారు. ఈ కార్యక్రమం లో సీడీపీఓ పి విజయ గౌరీ, కాలేజీ ప్రిన్సిపాల్ ఎలిజబెత్, పర్యవేక్షణ అధికారులు సంఘమిత్ర, ప్రియాంక, పార్వతి, బీపీసీ రాజు, రవి, విద్యార్థులు పాల్గున్నారు.

# పొలం పిలుస్తుంది సద్వినియోగం చేసుకోవాలి





**గంగవరం, పెన్ పవర్, సెప్టెంబర్ 24:**పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని రైతుల సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ పల్లాల కృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ డాక్టర్ తీగల ప్రభ సూచించారు .మంగళవారం మండలంలోని జడేరు మోహానాపురం గ్రామాల్లో మండల వ్యవసాయ అధికారి కె విశ్వనాథ్ ఆధ్వర్యంలో నిర్వహించిన పొలం పిలుస్తుంది కార్యక్రమం కు వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు ప్రభుత్వం ద్వారా అందుతున్న సేవలు గురించి రైతులకు వివరించారు. గ్రామంలోని వరి పొలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు. వ్యవసాయ అధికారి విశ్వనాథ్ మాట్లాడుతూ వ్యవసాయ శాఖ సిబ్బంది ఇచ్చే సూచనలు సలహాలు పాటించినట్లయితే అధిక దిగుబడులు సాధించేందుకు అవకాశం ఉందని ప్రభుత్వం ఏర్పాటు చేస్తే ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం విక్రయించినట్లయితే గిట్టుబాటు ధర లభిస్తుందని తెలిపారు. అలాగే ప్రకృతి వ్యవసాయ, పశు వైద్య శాఖ ద్వారా అందుతున్న సేవలను వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి కనిగిరి రాంబాబు, మోహానాపురం సర్పంచ్ అక్కమ్మ ,వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు రాజు ,అనిల్, వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేసిన కొండేటి





**అమలాపురం, పెన్ పవర్ సెప్టెంబర్ 24:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జిల్లా భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షునిగా ఎన్నికైన కొండేటి చిట్టిబాబు ప)మాణ స్వీకారం మంగళవారం నాడు దుడ్డువారి అగ్రహారం లో షాదీఖానాలో ఘనంగా నిర్వహించారు ముందుగా స్థానిక గడియార స్తంభ వద్దగల మహాత్మా గాంధీ విగ్రహానికి , కొండేటి చిట్టిబాబు పూలమాలలు వేసి నివాళులర్పించి బాణాసంచా కాల్చారు అనంతరం జిల్లా నలుమూలల నుంచి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు బైక్ ర్యాలీగా బయలుదేరి. ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమానికి చేరుకున్నారు ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని మాజీ జిల్లా అధ్యక్షులు కామ ప్రభాకర్ రావు అధ్యక్షత వహించి ప్రమాణ స్వీకారం చేయించారు సి డబ్ల్యు సి మెంబర్ గిడుగు రుద్రరాజు మాజీ పీసీసీ జంగా గౌతమ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు కొత్తగా నియమించిన జిల్లా ఇంచార్జ్ జగత శ్రీనివాస్ ఈ కార్యక్రమానికి విచ్చేశారు రుద్రరాజు మాట్లాడుతూ పార్టీని క్రమశిక్షణగా ముందుకు నడిపించగల సమర్థవంతమైన నాయకత్వం ఉన్నందున కొండేటి చిట్టిబాబుని నూతన అధ్యక్షునిగా నియమించటం తో జిల్లా లో పార్టీని ముందుకు నడిపించగలరని అందరినీ సమన్వయం చేసుకుంటూ వెళ్లాలని సూచించారు అనంతరం భారీ గజమాలతో సత్కరించి సన్మానించారు ఈ కార్యక్రమంలో పిసిసి ఉపా అధ్యక్షులు కొత్తూరు శ్రీనివాస్ పట్టణ అధ్యక్షులు వంటెద్దు బాబి, ఏఐసీసీ మెంబర్ చీకట్ల అబ్బాయి యార్లగడ్డ రవీంద్ర మాజీ జనరల్ సెక్రటరీ అయితాబత్తుల సుభాషిని, కుడిపూడి ,వడ్డీ నాగేశ్వరరావు,గెద్దం సురేష్ బాబు, మహమ్మద్ ఆరిఫ్,మాచవరపు శ్రీమన్నారాయణ, పాలెపు ధర్మారావు, రుద్రరాజు కృష్ణంరాజు రుద్రరాజు గోపాలకృష్ణరాజు, సరేలే ప్రసన్నకుమార్ నిమ్మకాయల ప్రసాద్,దామిశెట్టి జయ,షకీల తదితరుల పాల్గొన్నారు.

# వరద బాధితులకు, కూరగాయ విత్తనాలు పంపిణీ



**చింతూరు, పెన్ పవర్, సెప్టెంబర్ 24:**మండలంలోని వరద బాధితులకు సాపిడ్ సంస్థ డైరెక్టర్ మీరా ఖాదర్ మంగళవారం బరకాలు, కూరగాయ విత్తనాలు, సోలార్ లైట్లు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఏదిగినపుడే జరిగినప్పుడే నిజమైన గ్రామాల అభివృద్ధి జరుగుతుందని అన్నారు. మంగళవారం సంస్థ ఆవరణంలో ఆ సంస్థ రామన్నపాలెం, పాలగూడెం, చింతూరు, కన్నాపురం, మల్లెతోట, నరసింగపేట, మామిల్లగూడెం, గ్రామాలలోని రైతులకు పంపిణీ చేశారు. వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా మీరా ఖాదర్ కోరారు. అందేరి హిల్ పి శిరీష బ్రాండ్ శిరీష బ్రాండ్ సహకారంతో సోలార్ లైట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ ఊర్మి దాస్, లక్ష్మి, మేరీ, కోఆర్డినేటర్ అహ్మద్ అలీ మహిళలు, రైతులు పాల్గొన్నారు.

## నా కుమార్తెను బతికించండి ఓ తండ్రి వేడుకోలు



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, సెప్టెంబర్ 24:**నా కుమార్తెను బతికించండి..సాయం చేయండి..అని వేడుకుంటున్నాడు ఓ తండ్రి. వివరాలు ఇలా ఉన్నాయి. తాడేపల్లిగూడెం మండలం ఆరుగొలను చెందిన గుండేపల్లి నాగ రమేష్ కు ఇద్దరు కుమార్తెలు. అందులో పెద్ద కుమార్తె మధుప్రియ. ఈమె ఎనిమిదో తరగతి చదువుతోంది. ఈమెకు బ్రెయిన్ ఇన్ఫెక్షన్ తో అస్వస్థకు గురైంది. దీంతో ఆమెను తణుకు ప్రైవేట్ హాస్పిటల్ కు తరలించి వైద్య చికిత్స పరీక్షలు చేయించారు. అక్కడ వైద్యులు పరిస్థితి అదుపు తప్పిందని చెప్పడంతో ఆమెను హైదరాబాద్ మల్లారెడ్డి ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ వైద్యులు మధుప్రియ ను పరీక్షించి ఆపరేషన్ చేయాలని తండ్రికి చెప్పారు. ఇందుకు 15 లక్షల రూపాయలు ఖర్చవుతుందని తెలిపారు. హైదరాబాదులో టైల్స్ కంపెనీలో పని చేసే నాగరమేష్ అంత డబ్బు ఖర్చుపెట్టి వైద్యం చేయలేని పరిస్థితి. ఇప్పటికే మధుప్రియ చదివే పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు ఆమె ఆపరేషన్ నిమిత్తం విరాళాలు సేకరిస్తున్నారు. దాతలు ముందుకు వచ్చి సాయం అందిస్తే తన కుమార్తెను బతికించుకుంటానని కోరుకుంటున్నాడు. సాయం చేయదలచిన వారు 9014122544 కు ఫోన్ పే చేయాలని నాగరమేష్ కోరుకుంటున్నాడు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు మృతి...



**ఆలమూరు/అమలాపురం పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ 24:**ఆలమూరు మండలంలోని జొన్నాడ గ్రామంలో 216(ఏ) నెంబరు గల జాతీయ రహదారిపై మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు మృతి చెందినట్లు స్థానిక ఎస్సై ఎం.అశోక్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ప్రకారం మండలంలోని చొప్పెల్ల గ్రామానికి చెందిన వానపల్లి రాజేష్(30),దుళ్ల గ్రామానికి చెందిన వేగిరాజు సీతారామరాజు(36) అనే ఇద్దరు వ్యక్తులు ఏపీ 39 ఆర్ఏ 0774 నెంబర్ గల ద్విచక్ర వాహనంపై రావులపాలెం వైపు నుండి తమ స్వగ్రామాలు చేరుకునే తరుణంలో జొన్నాడ ఏటి కొట్టు సమీపానికి వచ్చేసరికి అదే మార్గంలో ఏపీ 39 టీవై 5840 నెంబరు గల మత్స్యకారుల వాహనం కపిలేశ్వరం వైపుకు మలుపుతీరుగుచుండగా ద్విచక్ర వాహనదారులు వెనుక నుండి బలంగా ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందారన్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం మండపేట ఏరియా ఆసుపత్రికి తరలించి,కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## జగ్గంపేట డొక్కా సీతమ్మ క్యాంటీన్ లో అన్నదానం



**జగ్గంపేట, పెన్ పవర్, సెప్టెంబర్ 24 :** జగ్గంపేటలో పాత పోలీస్ స్టేషన్ వద్ద మంగళవారం జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ ఉచిత క్యాంటీన్ ను నిర్వహించారు. ఈ ఉచిత క్యాంటీన్ కు జనసేన పార్టీ సీనియర్ నాయకులు సూరంపాలెం బాలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ ఆంధ్ర అన్నపూర్ణగా డొక్కా సీతమ్మ పేరు మీద ప్రతి మంగళవారం అన్నదానం చేస్తున్నామన్నారు. ఆ మహాతల్లి అడుగుజాడల్లో తమ అధినేత పవన్ కళ్యాణ్ నువ్వు స్ఫూర్తిగా తీసుకొని ప్రతీ మంగళవారం బాధ్యతగా ఈ క్యాంటీన్ నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సూరంపాలెం బాలు, అల్లం శ్రీనివాస్, గుత్తుల గంగాధర్, కుంచే కోటి, బావిశెట్టి శ్రీను, మాదారపు వీరబాబు, అడపా ఉమ, సూరంపాలెం జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను రైతులు సద్వినియోగించుకోవాలి -ఏవో రాజారావు



**పెన్ పవర్, గోపాలపురం సెప్టెంబర్ 24**రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పొలంబడి కార్యక్రమాన్ని రైతు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి బి. రాజారావు కోరారు. పొలం పిలుస్తుంది అనే కార్యక్రమం మండలంలోని బీమోలు, వెళ్ళ చింతలగూడెం గ్రామాలలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పొలాల్లో రైతులతో సమావేశం నిర్వహించారు. రాజారావు మాట్లాడుతూ వ్యవసాయ అనుబంధ శాఖల సేవలను రైతులు ఉపయోగించుకోవాలని అన్నారు. ప్రతి మంగళ, బుధ వారాలలో అధికారులు రోజుకి రెండు గ్రామాలలో పొలాలని సందర్శించి అక్కడ సమస్యలను గుర్తించి వాటి పరిష్కార మార్గాలను రైతులకు తెలియజేయడం జరుగుతుందని అన్నారు. తక్కువ పెట్టుబడితో అధిక ఆదాయాన్ని పొందే విధంగా చేయడమే పొలంబడి ప్రధాన ఉద్దేశం అన్నారు. అలాగే పశుసంవర్ధక శాఖ ద్వారా రైతులకు పశు కిసాన్ క్రెడిట్ కార్డులను ఇస్తున్నామన్నారు. ఒక్కొక్క రైతుకు 40000 నుండి 80000 వరకు రుణం పొందే అవకాశం ఉందని పశుసంవర్ధక శాఖ వైద్యులు దీరన్ బాబు అన్నారు. రైతుబంధు పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వ్యవసాయ మార్కెట్ కమిటీల ద్వారా రైతులకు అవసరమయ్యే పుంత రోడ్డులను నిర్మించుకునే అవకాశం ఉందని గోపాలపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ సూపర్వైజర్ ఎం కొండలరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## కవిటంలో దొంగ దొరికాడు...!

## బ్యాటరీలను అపహరిస్తుండగా పట్టుకుని దేహశుద్ధి చేసిన గ్రామస్తులు

## కేసు నమోదు.. మరికొంతమందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం



**పోడూరు, పెన్ పవర్, సెప్టెంబర్ -24:**పోడూరు మండలంలో వరుస దొంగతనాలకు పాల్పడుతున్న దొంగ దొరికాడు ఈ ఘటన మండలంలోని కవిటంలో మంగళవారం చోటు చేసుకుంది. ఈ సంఘటనపై గ్రామస్తులు, పంచాయతీ సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం.. కవిటం శివారు ఉత్తర పేట సమీపంలో మంగళవారం తెల్లవారుజామున అపరిచితువ్యక్తి అనుమానాస్పద స్థితిలో చెత్త బ్యాటరీ వాహనాల వద్ద తిరుగుతుండగా స్థానికులు పట్టుకున్నారు. ఆ వ్యక్తి నుంచి వివరాలను రాబట్టే క్రమంలో కొద్ది దూరంలో ద్విచక్ర వాహనంపై మరొక వ్యక్తి ఉండడం గుర్తించారు. ఆ వ్యక్తిని పట్టుకుని లోపు వాహనంపై వెళ్లిపోవడంతో ఉత్తర పేట కాలనీవాసులు వివరాలను రాబట్టే క్రమంలో దొంగకు దేహశుద్ధి చేసి స్థానిక సర్పంచి చిట్టిగుళ్ళ పూర్ణిమ సూచన మేరకు పంచాయతీ అధికారుల సమాచారం మేరకు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దుండగుడు నుంచి వివరాలు సేకరించే క్రమంలో మరికొంతమందిని అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. ఏడాది మే నెల 15న 12 బ్యాటరీలు, ఈనెల 7వ తేదీన 12, గతంలో మరో 12 బ్యాటరీలతోపాటు పోడూరు, పరిసర గ్రామాల్లో బ్యాటరీలు చోరీకి పాల్పడిన సంఘటనలు జరిగాయి. కవిటం లో దొరికిన దొంగే ఈ చోరీలన్నిటికీ మరి కొంతమందితో కలిసి చేసి ఉంటాడని ఆయా పంచాయతీ అధికారులు గ్రామస్తులు భావిస్తున్నారు. అయితే పోలీసులు పూర్తి వివరాలను సేకరించి భవిష్యత్తులో ఇటువంటి దొంగతనాలు పాల్పడకుండా తను చర్యలు తీసుకుంటారని ప్రజలు కోరుతున్నారు.

## రెడ్డిపల్లిలో పొలం పిలుస్తోంది. కార్యక్రమం.



**అమలాపురం రూరల్, పెన్ పవర్ సెప్టెంబర్ 24** రెడ్డిపల్లిగ్రామంలో వ్యవసాయ అధికారులు పశు సంవర్ధక శాఖ సచివాల సిబ్బంది ఆద్వర్యంలో కరాటం దొరబాబు పొలంలో పొలం పిలుస్తుంది అనే కార్యక్రమం జరిగింది ఈ సందర్భంగా ఏవో కదతి ప్రసాద్ మాట్లాడుతూ వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు రైతులు తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయాన్ని పొందే మార్గాలను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ కరాటం ప్రసన్న ప్రవీణ్ మాజీసర్పంబ్ కె. సూర్య బాస్కరరావు కొలిశెట్టి ప్రకాష్ ఎ.ఇ.ప్రేమకుమార్, గ్రామ వ్యవసాయ అధికారి ఎన్. వెంకటలక్ష్మి, ఆర్. జోవి, కార్యదర్శి సలాదికృష్ణ ఆర్. నారాయూరావు, గుర్రం దర్మరాజు అమిర్, రాజుల పూడి మహేష్ , గండం దొరబాబు పశువైద్య అధికారి, మందూరి దుర్గారావు కరాటం వెంకటేశ్వరరావు నల్లా సతిష్ తదితరులు పాల్గొన్నారు.

### పేదవాడికి ఆకలి తీర్చేందుకు అన్న క్యాంటీన్: ఎమ్మెల్యే పితాని

### గుమ్మలూరులో పొలం పిలుస్తోంది, ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాల్లో పాల్గొన్న పితాని



**పోడూరు, పెన్ పవర్, సెప్టెంబరు -24:**టిడిపి, జనసేన, బిజెపి (ఎన్ డి ఏ) కూటమి ప్రభుత్వంలో పేదవాడి ఆకలి తీర్చేందుకు 100కు పైగా అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేశామని ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ అన్నారు. మంగళవారం పోడూరు మండలం గుమ్ములూరులో ఇది మంచి ప్రభుత్వం 100 రోజుల వేడుకను పురస్కరించుకుని ప్రజా వేదిక నిర్వహించారు. ఐదేళ్ల పాలనలో టీచర్ పోస్టులు భర్తీ చేయకుండా కాలయాపన చేసిన జగన్మోహన్ రెడ్డి నిరుద్యోగులను పెంచారని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే 16,437 పోస్టులు భర్తీకి నోటిఫికేషన్ ఇచ్చామని చెప్పారు 100 రోజుల ఎన్డీఏ కూటమి పాలనలో 100 అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందించామని ప్రజా సమస్యలు తెలుసుకుని వారి సమస్యల పరిష్కారానికి కృషి చేసేందుకే ప్రజా వేదిక ఏర్పాటు చేశామన్నారు ఆచంట వేమవరంలో 25 లక్షల వ్యయంతో రహదారుల నిర్మాణం చేపడతామన్నారు. ఐదేళ్ల పాలనలో పక్షపాతం రాజకీయ కక్షలతో ఎన్టీఆర్ కాలనీ పీతాని కాలనీలకు అభివృద్ధి నేర్చుకోలేదని అన్నారు అయితే కూటమి ప్రభుత్వం కులాలకు మతాలకు అతీతంగా మౌలిక సదుపాయాలు కల్పన చేపడతామని అన్నారు. గ్రామపంచాయతీలకు పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గ్రామ పంచాయతీలకు నిధులను సమకూర్చాలని చెప్పారు. సంక్షేమం అభివృద్ధి రెండు కళ్ళుగా కూటమి ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. రాజధాని నిర్మాణానికి పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసేందుకు ఎన్డీఏ ప్రభుత్వం నిధులు కేటాయించిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జి సోనియారాణి, మండల ఎంపిపి సబ్బితి సుమంగలి, క్లస్టర్ ఇన్చార్జ్ రుద్రరాజు రమేష్ బాబు, ఆచంట మండల జడ్పిటిసి ఉప్పలపాటి సురేష్ బాబు, జనసేన మండల అధ్యక్షులు రావి హరీష్ బాబు, ఎంపీడీవో సువాసిని, ఎమ్మార్వో నజీర్ అలీ, మండల స్పెషల్ ఆఫీసర్ శ్యాంసుందర్, దొంగ సూర్యప్రసాద్, మాజీ సర్పంచ్ కుక్కల దుర్గారావు, మాజీ వైస్ ప్రెసిడెంట్ వర్ధనపు రాజామణి, పితాని సూర్యనారాయణ, జనసేన టిడిపి బిజెపి కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పర్యాటకుల భద్రతకు చర్యలు తీసుకోవాలి





### ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సింహాచలం

### సబ్ కలెక్టర్ కల్పశ్రీ

**గంగవరం./ రంపచోడవరం, పెన్ పవర్ సెప్టెంబర్ 24 :** ఏజెన్సీలోని పర్యాటక ప్రాంతాలలో పర్యాటకులకు ఎటువంటి ప్రాణనష్టం జరగకుండా ఎక్కడికి అక్కడ తగు జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం సబ్ కలెక్టర్ కల్పశ్రీ అన్నారు. మంగళవారం స్థానిక ఐటీడీఏ సమావేశపుహాల్లో అన్ని మండలాలకు సంబంధించిన తాసిల్దార్లతో, ఎంపీడీవోలతో, టూరిస్ట్ శాఖ అధికారులతో, అటవీ శాఖ అధికారులతో అదేవిధంగా వివిధ శాఖలకు సంబంధించిన ఇంజనీర్ అధికారులతో, పంచాయతీరాజ్ శాఖ అధికారులతో పర్యాటక ప్రాంతాలలో టూరిస్ట్ లకు ప్రాణానష్టం జరగకుండా తగులు చర్యలు తీసుకునే విధంగా రంపచోడవరం ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం, రంపచోడవరం సబ్ కలెక్టర్ కల్ప శ్రీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రంపచోడవరం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం మాట్లాడుతూ ఏజెన్సీలోని పర్యాటక ప్రాంతాలలో టూరిస్టులు తిలకించే జలపాతాలలో టూరిస్ట ప్రాణాలు రక్షించే విధంగా ఏపి పర్యటక ప్రాంతాలలో టూరిస్ట రక్షణ కవచాలు ఎక్కడెక్కడ ఏర్పాటు చేయవలసి ఉన్నది గుర్తించి తాసిల్దారులతో, ఎంపీడీవోలతో, సర్కిల్ ఇన్స్పెక్టర్లతో కమిటీలు ఏర్పాటు చేసి నివేదికలు సమర్పించాలని ప్రాజెక్టు అధికారి సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం, ఆదివారం రోజులలో ఏజెన్సీకి పర్యాటకులు ఎక్కువగా రావడం జరుగుతుందని అదేవిధంగా డ్రంక్ అండ్ డ్రైవ్ చేసినవారికి ఎక్కడికక్కడ కేసులు నమోదు చేసి 500 రూపాయల తక్కువ కాకుండా జరిమానా విధించాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. ఏజెన్సీలోని పర్యటక ప్రాంతాలలో ఎప్పటికప్పుడు పోలీస్ శాఖ పర్యవేక్షించాలని ఆయన అన్నారు. పర్యటక ప్రాంతాలలో టూరిస్టులు కాలువలలో దిగకుండా ఇనుప కంచె వేసే విధంగా నివేదికలు తయారు చేసి సమర్పించాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. పర్యటక ప్రాంతాలలో కొంతమంది టూరిస్టులు ఫోటోలు తీసుకొనుటకు కాలువలలో దిగుతున్నారని అదేవిధంగా కాలువలో దిగి ఫోటోలు తీసుకునుటకు ఇకనుండి కాలువలో దిగి ఫోటోలు తీసుకొనుటకు అనుమతించవద్దని అదేవిధంగా ఎవరైనా ఫోటోగ్రాఫర్లు టూరిస్టులను కాలువలో దిగిన వారిని ఫోటోలు తీసిన ఎడల తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో భారీ వర్షాలు వచ్చినప్పుడు కొండ కాలువలు ఎక్కువగా పొంగుతున్నప్పుడు ఆయా గ్రామాలకు చెందిన ప్రజలు కాలువలపై నడిచి రాకపోకలు నిలిపివేయాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. మైదాన ప్రాంతాల నుండి ఏజెన్సీలోని పర్యటక ప్రాంతాలకు వచ్చే టూరిస్టులు కొండ కాలువలలో దిగకుండా సుమారు 50, 60 మీటర్ల దూరం నుండి తిలకించాలని టూరిస్టులను ఆయన కోరారు. పర్యటక ప్రాంతాలలో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించే విధంగా ఐటీడీఏ నుండి డస్ట్ బిన్ లు ఏర్పాటు చేయడం జరుగుతుందని అదేవిధంగా ఎక్కడెక్కడ ఏమేమి ఏర్పాటు చేయాలో ఏర్పాటు చేసిన కమిటీ లు నివేదికల సమర్పించాలని ఆయన అన్నారు. పర్యాటక ప్రాంతాలలో రోడ్డుకు ఇరువైపులా జంగిల్ క్లియరింగ్ చేయాలని సంబంధిత అధికారులను ప్రాజెక్ట్ అధికారి ఆదేశించారు. ఏజెన్సీలోని నీటి నిల్వ చేసే ప్రాజెక్టులు దిగువకు నీరు వదిలినప్పుడు ఎక్కువగా సైరన్ ఉపయోగించాలని ఆయన అన్నారు. రంపచోడవరం సబ్ కలెక్టర్ కల్ప శ్రీ మాట్లాడుతూ పర్యటక ప్రాంతాలలో టూరిస్ట్ లు తిలకించే ప్రాంతాలలో టూరిస్ట్ లకు ముందు జాగ్రత్తల కొరకు అవగాహన కల్పించాలని ఆమె అన్నారు. పర్యటక ప్రాంతాలకు వచ్చే టూరిస్టులు డ్రంక్ అండ్ డ్రైవ్ చేసేవారిని గుర్తించి ఎక్కడికక్కడ కేసులు నమోదు చేసి తగు చర్యలు తీసుకోవాలని ఆమె అన్నారు, పర్యటక ప్రాంతాలకు వచ్చే టూరిస్టులు ఎక్కడపడితే అక్కడ చెత్తాచెదారం వేయకుండా తగు చర్యలు చేపట్టాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో పర్యాటకశాఖ రీజనల్ డైరెక్టర్ వి. స్వామి నాయుడు, అడవి శాఖ సబ్ డి ఎఫ్ ఓ బి. శ్రీరాములు రావు, పర్యాటక శాఖ అసిస్టెంట్ మేనేజర్ ఆర్. రంగబాబు, జి యస్ వి సత్యనారాయణ, సి హెచ్ శ్రీనివాసరావు, డివిజనల్ పంచాయతీ అధికారి అబ్బులు, తాసిల్దార్ లు కృష్ణ జ్యోతి, సిహెచ్ శ్రీనివాసరావు, సత్యనారాయణ, అనసూయ, సుబ్రహ్మణ్య చారి, డిప్యూటీ తాహసిల్దార్లు రామకృష్ణ, బాలాజీ,బి. రాజు, ఈఓపిఆర్ అండ్ ఆర్ డి జాన్ మీల్టన్, ఎంపీడీవోలు యాదగిరి శ్వరరావు, పి. జయంతి, ఆర్ అండ్ బి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సాయి సతీష్, అడ్డతీగల సర్కిల్ ఇన్స్పెక్టర్ నరసింహమూర్తి, రంపచోడవరం సబ్ ఇన్స్పెక్టర్ మోహన్ రావు, ఐటీడీఏ ఎస్ఓ మార్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను నిర్దిష్టమైన గడువులోగా పూర్తి చేయండి





### జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్

గంగవరం/ పాడేరు/ గూడెం కొత్త వీధి, పెన్ పవర్ సెప్టెంబరు 24 : జిల్లాలో మంజూరు చేసిన అభివృద్ధి పనులను నిర్దిష్టమైన గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో పాడేరు డివిజన్ అధికారులతో ప్రత్యక్షంగాను, రంపచోడవరం, చింతూరు డివిజన్ల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ను పనుల పురోగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంజనీరింగ్ అధికారులకు అప్పగించిన వంద రోజులలో పూర్తి చేయవలసిన పనులను త్వరతగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన మల్టీ పర్పస్ భవనాలు, జన్ మన్ పథకంలో మంజూరు చేసిన పనుల పురోగతిని అడిగి తెలుసు కున్నారు. భవన నిర్మాణాలు, గోకుల షెడ్డులు, బర్త్ వెయిటింగ్ హాల్సు, సిసిడిపి పనులన్నింటికి నిధులు వస్తాయని జాప్యం లేకుండా పూర్తి చేయాలని చెప్పారు. గిరిజన సంక్షేమ శాఖ పాడేరు డివిజన్కు ఏడు బర్త్ వెయిటింగ్ హాల్సు, అరకు వ్యాలీ డివిజన్కు ఏడు మంజూరు చేసామని పనులు వేగంగా పూర్తి చేయాలని స్పష్టం చేసారు. పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ విభాగానికి 170 పనులు మంజూరు చేయడం జరిగిందన్నారు. 45 పనులు పూర్తి చేసారని మిగిలిన పనులు నవంబరు నెలాఖరు నాటికి పూర్తి చేయాలని సూచించారు. 72 బిటి రోడ్లలో 14 పూర్తి చేసారని మిగిలిన రోడ్డు పనులు డిసెంబరు నాటికి పూర్తి చేయాలని స్పష్టం చేసారు.పాడేరు పి ఐ యు విభాగంలో లో 28 కి 6పనులు పూర్తయ్యాయని అన్నారు. 22 సిసి రోడ్లకు 12 పనులు వేగవంతం చేయాలని పేర్కొన్నారు. రహదారులు భవనాల శాఖ కు రూ.138 లక్షలతో 26 పనులు అప్పగించడం జరిగిందన్నారు. బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్లను డిసెంబరు నాటికి పూర్తి చేయాలని చెప్పారు. ఎస్ యం ఐ కి 146 పనులు మంజూరు చేయడం జరిగిందని మార్చి నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు.

**క్యూ ఆర్ కోడ్ ద్వారా ప్రజల ప్రతి స్పందన సేకరణ**

స్వర్ణాంధ్ర ప్రదేశ్ విజన్-24 లక్ష్య సాధన కోసం ప్రతీ ఒక్కరు భాగ స్వామ్యం కావాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణాంధ్ర సాధనకు కృషి చేస్తోందన్నారు. క్యూఆర్ కోడ్ స్కాన్ చేడం ద్వారా స్వర్ణాంధ్రా ఏ 2047 ప్రజల ప్రతి స్పందన సేకరించాలని చెప్పారు. పేదరికం లేని సమాజం, నైపుణ్యం గల యువత, అందరికీ ఆరోగ్యం, సుసంపన్నమైన సమాజం ఉండాలని కోరుతూ ప్రభుత్వం స్వర్ణ ఆంధ్ర 2047 దార్శినిక ప్రణాళిక సిద్ధం చేస్తోందన్నారు అధికారులు ప్రజల నుండి అభిప్రాయసేకరణ చేయాలని స్పష్టం చేసారు.

**పర్యాటక సేవలపై ప్రజలకు అవగాహన**

ఈనెల 27 వ తేదీన ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని అన్ని పర్యాటక ప్రాంతాలలో నిర్వహించాలని చెప్పారు. పర్యాటక రంగంలో సుస్థిరమైన అభివృద్ధిని సాధించాలని చెప్పారు. పర్యాటక ప్రాంతాలలో మెరుగైన పారిశుధ్ధాన్ని పాటించాలని అన్నారు. పాఠశాలలో యువ టూరిజం క్లబ్బులు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. శానిటేషన్ పనులు చేసే టప్పుడు స్థానిక వ్యాపారులను, వాణిజ్య సంస్థలను, ప్రజలను భాగ స్వామ్యం చేయాలని అన్నారు. స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమాలను అక్టోబరు 2 తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా ముమ్మరంగా చేయాలని ఆదేశించారు. మీకోసం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో స్వీరించిన ఫిర్యాదులు పరిష్కారాని అధికారులు చొరవ చూపించాలని స్పష్టం చేసారు.ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ్, పంచాయతీ రాజ్ ఇ ఇ టి.కొండయ్య పడాల్, గిరిజన సంక్షేమ శాఖ ఇ ఇలు డి. వి. ఆర్. ఎం. రాజు, కె. వేణు గోపాల్, రహదారులు భవనాల శాఖ ఇ ఇ బాల సుందర బాబు, జిల్లా టూరిజం అధికారి దాసు, 22 మండలాల ఎంపిడి ఓలు వర్చువల్గా పాల్గొన్నారు.

# ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం

**-కూటమి ప్రభుత్వం అందరి ప్రభుత్వం**
**-అభివృద్ధికి చిరునామా కూటమి**
**-సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యం**
**-ఉద్యోగ బదిలీల్లో పారదర్శకత**
**-పొలం పిలుస్తోంది పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి సుభాష్**



**కాజులూరు,పెన్‌పవర్, సెప్టెంబర్ 24:** మండల పరిధిలోని గొల్లపాలెం పిల్లారి శెట్టి కొండబాబు కళ్యాణ మండపంలో మంగళవారం నిర్వహించిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ 100 రోజుల్లో ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలు, పథకాలను మంత్రి వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షోభంలో ఉన్నప్పటికీ సామాజిక పింఛన్లు, అన్నా క్యాంటీన్ లు అమలు చేయడం జరిగిందన్నారు. ఉద్యోగుల బదిలీల్లో కూడా పారదర్శకతకు ఓటమి ప్రభుత్వం నిలువెత్తు నిదర్శనమని మంత్రి తెలిపారు. ప్రభుత్వ అధికారం చేపట్టిన తర్వాత రామచంద్రపురం లో నాలుగు జాబు మేళాలు నిర్వహించి నిరుద్యోగయువతకు ఉపాధి కల్పించడం జరిగిందన్నారు. ప్రతిపక్ష నాయకులు, వైసీపీ పార్టీ నేతలు తనపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మంత్రి ధ్వజమెత్తారు. ఇసుక దొంగతనంలో ప్రధాన పాత్ర వైసిపి కార్యకర్తలు ఆయన స్పష్టం చేశారు. అలాగే ఇసుక తరలించేందుకు ఉపయోగించిన లారీలు కూడా వైసిపివే అని మంత్రి అన్నారు. వైసీపీ పాలనలో ద్రాక్షారామ భీమేశ్వర ఆలయంలో చోటు చేసుకున్న అవినీతిని విజిలెన్స్ అధికారుల ద్వారా బయట పెట్టడం జరిగిందని మంత్రి వివరించారు. అలాగే రామచంద్రపురం ఏరియా ఆసుపత్రిలో మందులను అధిక ధరలకు అమ్మడంతో వాటిని కూడా నియంత్రించడం జరిగిందన్నారు. అంతేకాక అక్కడ ఉన్న మెడికల్ షాపులో మందులను ఎమ్మార్పీ రేటుకే రోగులకు ఇవ్వడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. మరో మూడు నెలల్లో ఏరియా ఆసుపత్రికి సంబంధించి వచ్చిన రోగులకు మందులు పూర్తి ఉచితంగా అందజేయనున్నట్లు ఆయన భరోసా ఇచ్చారు. అలాగే ఆరోగ్యశ్రీ ద్వారా ఎవరైనా ఆపరేషన్ చేయించుకుంటే ముందుగా సంప్రదించాలని మంత్రి సూచించారు. ఇటీవల సుమారు 140 మంది రోగులకు సత్యసాయి ట్రస్టు ద్వారా ఉచిత సేవలు అందిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ట్రస్ట్ వారే స్వయంగా ఆపరేషన్లు చేయించి రోగులకు సేవలు అందించడం అభినందనీయమని మంత్రి కొనియాడారు. తన శాఖకు సంబంధించి సుమారు ఉమ్మడి గోదావరి జిల్లాలో 80 పరిశ్రమలకు పైగా ఉన్నాయని వివరించారు. ఆ పరిశ్రమల సి ఎస్ ఆర్ ఫండ్స్ తో రోగులకు సేవలు అందించడంతోపాటు, కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో ఫిజియోథెరపీ తదితర ఎక్విప్మెంట్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని మంత్రి తెలిపారు. ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత విజయవాడ లో వరద కష్టాలను ఎదుర్కోవడం జరిగిందన్నారు. ఎలాంటి కష్టాలు వచ్చినా వాటిని దీటుగా ఎదుర్కొనేందుకు నారా చంద్రబాబు నాయుడు ధైర్యాన్ని మెచ్చుకోవచ్చని మంత్రి గుర్తు చేశారు. బుడమేరులో వచ్చిన వరద ను అక్కడ ప్రజలు మర్చిపోయే విధంగా చంద్రబాబు అహర్నిశలు కష్టపడ్డారని మంత్రి అన్నారు. అలాగే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వరద బాధితుల సహాయార్థం స్వయంగా ఆరు కోట్ల రూపాయలు విరాళం ఇవ్వడమే గాక, తన కుటుంబ సభ్యులతో మరో నాలుగు కోట్లు విరాళం ఇప్పించడం జరిగిందని మంత్రి తెలిపారు. కూటమి ప్రభుత్వంలో ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించాలన్నదే ప్రధాన లక్ష్యమని మంత్రి సుభాష్ అన్నారు. ఒకవైపు సీఎం ,డిప్యూటీ సీఎం ప్రజల కష్టాలను పాలుపంచుకుంటుంటే ప్రతిపక్ష నేత జగన్మోహన్ రెడ్డి ఆరోపణలు చేయడమే పనిగా పెట్టుకున్నారని గుర్తు చేశారు. బుడమేరులో నది ఎక్కడో, వాగు ఎక్కడో తెలియని పరిస్థితిలో జగన్ ఆరోపించడం హాస్యాస్పదం అని మంత్రి పేర్కొన్నారు. ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న పేద ప్రజలకు సాయం చేయాలని, వారికి చేసిన సేవలో మానవత్వంతో పార్టీలకు అతీతంగా సేవలందించాలని మంత్రి సూచించారు. అనంతరం పొలం పిలుస్తుంది అనే పోస్టర్ను మంత్రి ఆవిష్కరించారు. సాంకేతిక పరిజ్ఞానం రైతులకు అందుబాటులో ఉండాలని ఆయన సూచించారు. రైతన్న కష్టం తీరేలా సాగులో దిగుబడులు పెరగేలా అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. త్వరలో పార్టీ కార్యకర్తలకు, పేదలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయడం జరుగుతుందని మంత్రి హామీ ఇచ్చారు. గ్రామ వాలంటీర్లు, లస్కర్లు, ఫీల్డ్ అసిస్టెంట్ పోస్టులకు పోటీ పెరుగుతుందని మంత్రి గుర్తు చేశారు. అయితే మీ గ్రామాల్లో మీరే ఆయా అభ్యర్థులను నిర్ణయించుకోవాలని ఆయన సూచించారు.కార్యక్రమం ప్రారంభంలో గ్రామ సర్పంచ్ పోతురాజు ప్రసన్న మౌనిక, గుబ్బల యేసు రాజు, చుండ్రు వీర్రాజు చౌదరి లు మంత్రి సుభాష్ ను ఘనంగా సత్కరించారు. అనంతరం సర్పంచ్ ప్రసన్న మౌనిక మాట్లాడుతూ పంచాయతీల అభివృద్ధికి చంద్రబాబు ప్రభుత్వం లో 1400 కోట్లు మంజూరు చేయడం జరిగిందని ఆమె వివరించారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను రద్దుచేసి రైతులకు కూటమి ప్రభుత్వం బాసటగా నిలిచింది అన్నారు. వరదల సమయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజల కోసం ఎంతో కష్టపడ్డారని ఆమె గుర్తు చేశారు. అనంతరం మంత్రి టైఫాయిడ్ ఫీవర్ తో బాధపడుతున్న తోట కృష్ణ ను పరామర్శించారు. మీరంతా ఎన్నికల్లో నా వెంట నిలిచి నాకు సహకరించారు. మీకు అండగా నేనుంటాను మీరు ఎవరు కూడా ఆధర్యపడవద్దని మంత్రి తోట కృష్ణకు, అలాగే నక్క శ్రీనివాస్ కు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శర్మ, ఎమ్మార్వో , అగ్రికల్చర్ ఏవో వి అశోక్, ఏ ఈ ఎలక్ట్రికల్ సూర్యనారాయణ, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ జి ప్రసాద్, యు పి ఆర్ డి, పంచాయతీ కార్యదర్శి సిహెచ్ వేణు, అంగర కృష్ణ, గండి కిషోర్, కోట తాతబ్బాయి, ఎల్లారి శెట్టి రాంబాబు, మాదిరెడ్డి హరిబాబు, మాధవరపు చినబాబు, పోతురాజు భీమారావు, నున్న కాశి, సనపల ధనరాజు, వడ్డీ శ్రీను, అధికారులు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అష్ట దిగ్బంధనంలో జగన్.....



**స్టాఫ్‌రిపోర్టర్ పెన్‌పవర్ విజయవాడ, సెప్టెంబర్ 24:** ప్రస్తుతం ఏపీలో రాజకీయాలు పర్సనల్ స్థాయికి వెళ్లిపోయాయి. రాజకీయ ప్రత్యర్థులను శత్రువులుగా చూస్తున్నారు ప్రతీ ఒక్కరూ. అధికారంలో ఉన్నప్పుడు జగన్మోహన్ రెడ్డి తన ప్రత్యర్థి చంద్రబాబును టార్గెట్ చేయడం కావాలనే ఆయన్ను జైల్లో పెట్టించడం వంటి పనులు చేశారని టిడిపి శ్రేణులు అంటుంటాయి. ఇప్పుడు ఆ వంతు టిడిపికి వచ్చింది. సీఎం చంద్రబాబు తమ నాయకుడు జగన్మోహన్ రెడ్డిని అష్టదిగ్బంధనం చేసే ప్రయత్నాల్లో ఉన్నారని ఆరోపిస్తున్నారు వైసీపీ నేతలు. ఇందులో నిజం ఎంతో కానీ జగన్మోహన్ రెడ్డికి ఊపిరి సలపనివ్వకుండా ఒక ఇష్యుపై మరొకటి చేరుతోంది.

**(1) తిరుపతి కల్తీ లడ్డు వివాదం**

ప్రస్తుతం రాష్ట్రాన్నే కాదు దేశాన్ని సైతం ఊపేస్తున్న అంశం జగన్ ప్రభుత్వ హయాంలో తిరుపతి లడ్డూల తయారీకి వాడే నెయ్యిలో కల్తీ జరిగిందని. ముఖ్యంగా యానిమల్ ఫ్యాట్‌తో కూడిన నెయ్యిని తిరుమల లడ్డూల తయారీకి వాడారని సాక్షాత్తు సీఎం ఆరోపించారు. తర్వాత ఆధారాలను టిడిపి బయట పెట్టింది. దీనిపై జగన్ స్పందించి అసలు తిరుమల లడ్డూలో కల్తీ జరిగే ఆస్కారమే లేదని అన్నారు. కావాలనే కుట్రపూరితంగా ఆరోపణలు చేస్తున్నారంటూ ప్రధానికే ఫిర్యాదు చేశారు. ఇందులో నిజానిజాలు ఎలా ఉన్నా దేశవ్యాప్తంగా కల్తీ లడ్డూల వ్యవహారం వైరల్ అయింది. కొన్నిచోట్ల అయితే జగన్ చిత్రపటాలను కాల్చి మరీ నిరసనలు చేశాయి హిందూ సంఘాలు. ఎంత కాదన్నా ఇది జగన్ ప్రతిష్టకు ఇబ్బంది కలిగించేదే. దీనిలో నిజానిజాలు ఎప్పటికి బయట పడతాయో చూడాలి.

**(2) కాదంబరి జత్వాని కేసు – ముగ్గురు ఐపీఎస్‌ల సస్పెన్షన్**

కల్తీ లడ్డూల వివాదం కంటే ముందు బాగా రచ్చైన ఇష్యూ ముంబై మోడల్ కాదంబరి జత్వాని వేధింపుల వ్యవహారం. సన్నిహితుడైన ఒక వ్యాపారవేత్తకు ప్రయోజనం చేకూర్చేందుకు కొందరు ఐపీఎస్‌లతో ముంబై మోడల్ కాదంబరిపై తప్పుడు కేసులు నమోదు చేశారని.. దీని వెనుక వైసిపి కీలక నేతలు ఉన్నారనేది ఆరోపణ. ఏకంగా ఆ మోడల్, పేరెంట్స్‌ను ముంబై వెళ్ళి మరీ ఏపీకి తీసుకువచ్చి ముగ్గురు ఐపీఎస్ అధికారులు హింసించారని కేసు రిజిస్టర్ అయింది. తప్పుడు కేసులతో ఆమెను జైలుకు పంపించారని అంతా ఒక పథకం ప్రకారం జరిగిందని ప్రభుత్వం అంటోంది. ఏపీ సర్కార్ ప్రస్తుతం ఈ వ్యవహారాన్ని తిరుగతోడడంతో పాటు ఆ ఐపీఎస్ అధికారులను సస్పెండ్ చేసింది. వైసిపి నేత కుక్కల విద్యాసాగర్‌ను అరెస్టు చేసింది. ఈ వ్యవహారం సజ్జల మెడకు చుట్టుకునే అవకాశం ఉందంటూ కథనాలు వైరల్ అయ్యాయి. ఇది ఓ ప్లాంటెడ్ స్టోరీగా జగన్మోహన్ రెడ్డి చెబుతున్నా సామాన్య జనంలో మాత్రం జత్వాన్ని కేసులో గత ప్రభుత్వం ఏదో తప్పు చేసింది అనే అభిప్రాయం అయితే ఉంది.

**(3) ప్రకాశం బ్యారేజ్ కూల్చేసే కుట్ర ఆరోపణ**

ఏపీ ప్రభుత్వం, టిడిపి నేతలు వరదల సమయంలో జగన్ పై పదేపదే చేసిన ఆరోపణ వైసీపీకి చెందిన కొందరు వ్యక్తులు కొన్ని పడవలను ఒకదానికొకటి కట్టివేసి ప్రకాశం బ్యారేజ్‌లో ఇరుక్కునేలా చేసి బ్యారేజ్‌ని కూల్చేయాలని అనుకున్నారని గట్టిగా ప్రచారం చేశారు. మొదట్లో ఇది ఒక ప్రమాదమే అని అందరూ భావించిన వైసిపి దీనిపై చాలా ఆలస్యంగా స్పందించడం జనాల్లో అనవసర అనుమానాలు రేకెత్తించింది. ఇప్పటికీ ఈ ఆరోపణ వెనుక వాస్తవాలు ఏంటన్నది బయటికి రాలేదు.

**(4) అమరావతికి జనామోదం**

నిజానికి 2014–19 మధ్యకాలంలో సీఎం గా చంద్రబాబు అమరావతికి రూపకల్పన చేసినప్పుడు అందరి నుంచి ఏకాభిప్రాయం రాలేదు. కానీ జగన్ హయాంలో మూడు రాజధానుల పేరుతో జరిగిన ప్రహసనం చాలామందిలో చిరాకు కలిగించింది. ఏకంగా పదేళ్లపాటు రాజధానిలేని రాష్ట్రంగా ఏపీ మిగిలి పోయిందని ఫీలింగ్ బలంగా వెళ్లిపోయింది. దీనితో విసుగు చెందిన అధిక భాగం ప్రజలు అమరావతి వైపే మొగ్గు చూపారు. దానికి తోడు అమరావతికి భూములు ఇచ్చిన రైతులు చేసిన ఉద్యమానికి కూడా మిగిలిన ప్రాంతాల నుంచి సపోర్ట్ లభించింది. ప్రస్తుత ప్రభుత్వం అమరావతే రాజధాని అని డిక్లేర్ చేస్తే గతంలో లేనంతగా దానికి ప్రజామోదం లభించింది. ఇది జగన్ మూడు రాజధానుల కలకు చెక్ మేట్ పెట్టేసినట్టే.

**(5) కేంద్రంలో పలుకుబడి**

జగన్ తన హయాంలో ఎన్డీఏలో చేరకపోయినా కేంద్రం వద్ద పలుకుబడి బానే ఉండేది. పరోక్షంగా మోడీ, అమిత్ షా మద్దతు గట్టిగానే లభించేది. అయితే ఎన్నికల తర్వాత ఏకంగా కేంద్ర ప్రభుత్వమే చంద్రబాబు, నితీష్ కుమార్‌పై ఆధార పడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇప్పుడు ప్రధాని మోడీ కేవలం జగన్ కోసం చంద్రబాబునో ముఖ్యంగా పవన్‌నో దూరం చేసుకునే అవకాశం లేదు. ఇది కచ్చితంగా జగన్‌కు ఇబ్బంది కలిగించే అంశమే.

**(6) కీలక నేతల అరెస్ట్ లు**

జగన్‌కు అత్యంత సన్నిహితులుగా పేరున్న నేతలు అరెస్ట్ అవుతున్నారు. ఈవీఎంలు పగలగొట్టిన కేసులో పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అరెస్టై బెయిల్ పై బయటికి రాగా టిడిపి ఆఫీసుపై దాడి కేసులో మాజీ ఎంపీ నందిగం సురేష్ అరెస్టు అయ్యారు. ఇదే కేసులో తలశిల రఘురాం, దేవినేని అవినాష్ అలాగే చంద్రబాబు ఇంటి పై దాడి కేసులో మాజీ మంత్రి జోగి రమేష్ ఇప్పుడు న్యాయ పరమైన చిక్కులు ఎదుర్కొంటున్నారు. మునుముందు మరెంతమంది ఆయా కేసుల్లో అరెస్ట్ అవుతారో తెలియని పరిస్థితి. ఇవన్నీ పార్టీ అధినేతగా జగన్ ను ఇరుకునుపెట్టే విషయాలే

**(7) పార్టీ నుంచి జంపింగ్‌లు**

ఇటీవల కాలంలో వైసిపి నుంచి ఇతర పార్టీల వైపు జంప్ చేస్తున్న నేతల లిస్ట్ పెరిగిపోతుంది. ఎన్నికలు అయిన తర్వాత రాజ్యసభ ఎంపీలు మోపిదేవి వెంకటరమణ, బీద మస్తాన్ రావు, ఎమ్మెల్సీ పోతుల సునీత వైసిపికి రాజీనామా చేశారు. వీరిలో మోపిదేవి వెంకటరమణ జగన్‌కు అత్యంత సన్నిహితుడు. తాజాగా జగన్ బంధువు మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి, సీనియర్ నేత సామినేని ఉదయభాను పార్టీకి రాజీనామా చేసి జనసేనలో చేరుతామని ప్రకటించారు. అదే దారిలో మరి కొంతమంది ఉన్నట్టు సమాచారం. వైసిపిలో జగన్ చుట్టూ ఒక కోటరీ ఏర్పడిందని దానివల్లే తాము ఇబ్బందులు పడ్డామని పార్టీ మారుతున్న నేతలు చేస్తున్న ప్రధాన ఆరోపణ. జగన్ వాటిని పట్టించుకున్నట్టు కనిపించడం లేదు. వెళ్లేవాళ్లను వెళ్ళనీ అన్నట్లే ఆయన మాట్లాడుతున్నారు. దానితో పార్టీలో ఏం జరుగుతుందో తెలియక సామాన్య కార్యకర్తల్లో అయోమయం నెలకొని ఉంది.

**(8) కేసుల విచారణ వేగవంతం**

ప్రస్తుతం జగన్ ముందు ఉన్న అతిపెద్ద సమస్య ఆయనపై నమోదైన అక్రమాస్తుల కేసుల విచారణ వేగవంతమయ్యే అవకాశం ఉండడం. ఆయన ముఖ్యమంత్రిగా ఉన్న ఐదేళ్లు సీఎంగా తన బాధ్యతలకు ఆటంకం కలుగుతుందంటూ కోర్టుకు హాజరు కాకుండా గడిపేసారు. కానీ ఇప్పుడు తను ఓడిపోవడం గతంలోలా పైవాళ్ళ అండదండలు ప్రస్తుతానికి అందే సూచనలు కనిపించకపోవడం ఆయనకు న్యాయపరమైన ఇబ్బందులు తప్పవనే సంకేతాలు అందుతున్నాయి. అర్జునుడిలా గెలుస్తాడా.. లేక అభిమన్యుడిలా మిగిలిపోతాడా? ఎన్నికల ప్రచారంలో జగన్ పదే పదే చెప్పిన మాట"కూటమి వ్యూహాల్లో చిక్కుకుపోవడానికి తాను అభిమన్యుడు కాదు.. అర్జునుడిని " అని. అయితే ఇప్పుడు సీన్ రివర్స్ అయింది. మరి ఇప్పుడు ఎదురవుతున్న చిక్కు ముళ్లను జగన్ ఎలా ఛేదిస్తారో చూడాలి

# టెట్ అభ్యర్థుల్లో కొత్త టెన్షన్, ఒకే రోజు రెండు పరీక్షలు

**స్టాఫ్‌రిపోర్టర్ పెన్‌పవర్ విశాఖపట్టణం, సెప్టెంబర్ 24:** ఏపీలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష అక్టోబరు 3 నుంచి నిర్వహించనుంది. ఈ నేపథ్యంలో పరీక్షకు సంబంధించిన హాల్‌టికెట్లను విద్యాశాఖ సెప్టెంబరు 22న విడుదల చేసింది. అయితే కొందరికి ఒకేరోజు రెండు వేర్వేరు ప్రాంతాల్లో పరీక్షా కేంద్రాలు కేటాయించారు. హాల్‌టికెట్లనూ వేర్వేరుగా విడుదల చేశారు. దీంతో ఆ అభ్యర్థుల్లో ఆందోళన నెలకొంది. రెండు పరీక్షలూ ఒకేసారి రాయడం సాధ్యం కాదుకాబట్టి ఏదో ఒక పరీక్ష వదులుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.

? పశ్చిమగోదావరి జిల్లా, ఏలూరు మండలం, చొదిమెళ్ల గ్రామానికి చెందిన సంధ్యాభవానీకి అక్టోబరు 6న ఉదయం 9.30 నుంచి 12 గంటల వరకు పేపర్–1బి తెలుగు (1 నుంచి 5 వరకు స్పెషల్ స్కూల్స్) పరీక్షకు సమయాన్ని పేర్కొంటూ ఏలూరు సిద్ధార్థ క్వెస్ట్ సీబీఎస్ఈ పాఠశాలను పరీక్షా కేంద్రంగా కేటాయించారు. అదేరోజు, అదే సమయానికి పేపర్–1ఎ (ఒకటి నుంచి 5 వరకు రెగ్యులర్ స్కూల్స్) పరీక్షకు సమయాన్ని పేర్కొంటూ విజయవాడలోని కానూరులోని కేంద్రాన్ని కేటాయించారు. ఇటా ఒకే సమయంలో రెండుచోట్ల టెట్ పరీక్షకు హాల్‌టికెట్లను విద్యాశాఖ విడుదల చేసింది.

? మరోవైపు ముదునూరుపాడుకు చెందిన పి.జయలక్ష్మి ఎస్‌జీటీ, స్కూలు అసిస్టెంట్ పరీక్షలు రాయాల్సి ఉంది. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు మొదటి సెషన్‌లో, మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు రెండో సెషన్‌లో పరీక్షలు నిర్వహిస్తారు. ఎస్‌జీటీ పరీక్షకు ఉదయం ఏలూరులోని ఒక పరీక్షా కేంద్రాన్ని, స్కూలు అసిస్టెంట్ పరీక్షకు మధ్యాహ్నం కాకినాడలోని మరో కేంద్రాన్ని కేటాయించారు. ఏలూరు నుంచి కాకినాడ వెళ్లేందుకు కనీసం 3 గంటల సమయం




పడుతుంది. రెండు పరీక్షల మధ్య కేవలం 2.30 గంటల సమయం మాత్రమే ఉండటంతో.. ఒక పరీక్ష రాయడం మానుకోవాల్సి వస్తుందని ఆమె వాపోతున్నారు.

పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్న డీఈఓ..

ఒక అభ్యర్థికి ఒకేరోజు 2 వేర్వేరు ప్రాంతాల్లో పరీక్షా కేంద్రాలు కేటాయించడం అరుదుగా జరుగుతుంటుందని డీఈఓ అబ్రహం వివరణ ఇచ్చారు. ఇలాంటి అభ్యర్థులు హాల్‌టికెట్లతో తమ వద్దకు వస్తే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు.

**అక్టోబరు 3 నుంచి 21 వరకు టెట్ పరీక్షలు..**

ప్రకటించిన షెడ్యూలు ప్రకారం.. అక్టోబరు 3 నుంచి 21 వరకు కంప్యూటర్ ఆధారిత విధానంలో టెట్ పరీక్షలు నిర్వహించనున్నారు. ఆయారోజుల్లో ప్రతిరోజూ రెండు సెషన్లలో టెట్ పరీక్షలు నిర్వహిస్తారు. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు మొదటి సెషన్‌లో, మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు రెండో సెషన్‌లో పరీక్షలు నిర్వహిస్తారు. అయితే పరీక్షకు సంబంధించిన ప్రిలిమినరీ ఆన్సర్ కీలు మాత్రం పరీక్ష నిర్వహించిన మరుసటి రోజు నుంచి అంటే.. అక్టోబర్ 4 నుంచి విడుదల చేస్తారు. అక్టోబర్ 5 నుంచి కీపై అభ్యంతరాలు స్వీకరిస్తారు. ఇక అక్టోబర్ 27న ఫైనల్ ఆన్సర్ 'కీ' విడుదల చేసి, నవంబర్ 2న ఫలితాలను ప్రకటించనున్నారు. డీఎస్సీలో టెట్ మార్కులకు 20 శాతం వెయిటేజీ ఉంటుంది.

**మాక్ టెస్టులు అందుబాటులో..**

అభ్యర్థుల సౌలభ్యం కోసం సెప్టెంబర్ 19 నుంచి మాక్ టెస్టులను విద్యాశాఖ అందుబాటులోకి తీసుకొచ్చింది. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు ఈ ప్రాక్టీస్ టెస్టుల ద్వారా ప్రయోజనం పొందవచ్చు. ఆన్‌లైన్ మాక్ టెస్టు పరీక్షలను ఎలాంటి ఇబ్బందులు లేకుండా రాయడానికి అధికారులు ఏర్పాట్లుచేశారు. మొత్తం 13 మాక్ టెస్టులను కేటగిరీలవారీగా అందుబాటులో ఉంచారు. ఇందులో పేపర్–2ఎ (మ్యాథ్స్), పేపర్–2ఎ (సోషల్), పేపర్–2ఎ (లాంగ్వేజెస్), పేపర్–2బి, పేపర్–1బి, పేపర్–1ఎ ఎస్జీటీ నమూనా పరీక్షలు ఉన్నాయి.

# కర్నూలులో హై కోర్టు బెంచ్ బ్యాక్ స్టెప్

**స్టాఫ్‌రిపోర్టర్ పెన్‌పవర్ కర్నూలు, సెప్టెంబర్ 24:** కర్నూలులో హైకోర్టు పెడతామని దాన్నే న్యాయరాజధానిగా పిలుస్తామని ముఖ్యమంత్రిగా ఉన్న వైఎస్ జగన్ ప్రకటించారు. ఐదేళ్లలో కనీసం హైకోర్టు బెంచ్ కోసం కూడా సిఫారసు చేయలేదు. పైగా సుప్రీంకోర్టులో కర్నూలులో హైకోర్టు అనే విధానాన్ని విరమించుకున్నామని చెప్పారు. అయితే ప్రస్తుత ప్రభుత్వం మాత్రం కర్నూలు న్యాయవాదుల డిమాండ్ ను తీర్చాలని అనుకుంటోంది. అందుకే కర్నూలులో హైకోర్టు బెంచ్ ను ఏర్పాటు చేయాలని సిఫారసు చేయాలని మఖ్యమంత్రి నిర్ణయించుకున్నారు. అమరావతికి అసెంబ్లీలో ఏకగ్రీవం తీర్మానం చేసిన తర్వాత.. అక్కడ జరుగుతున్న పనులకు సంబంధించి జరిగిన ప్రచారంతో.. ఇతర ప్రాంతాల్లో వ్యతిరేకత వచ్చింది. అది టీడీపీ ఓటమికి కారణం అయింది. వైసీపీ ఈ రాజకీయాన్ని అర్థం చేసుకుని మూడు రాజధానుల విధానాన్ని గెలిచిన తర్వాత తెరపైకి తెచ్చింది. అందులో భాగంగా కర్నూలులో న్యాయరాజధానిని ప్రతిపాదించింది. అక్కడి జగన్నాథ గట్టులో హైకోర్టును నిర్మిస్తామని అప్పటి కర్నూలు మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ప్రకటించారు. కానీ ఒక్క అడుగు ముందుకు పడలేదు. గత ఎన్నికల్లో వైసీపీ వాదనను ఎవరూ నమ్మలేదు. అన్ని సీట్లలో ఓడించారు. అయితే అక్కడి ప్రజల్లో ఉన్న కోరికను మాత్రం.. నెరవేర్చాలని చంద్రబాబు నిర్ణయించుకున్నారు. హైకోర్టు బెంచ్ అనేది పూర్తిగా సుప్రీంకోర్టుకు సంబంధించిన అంశం. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలు మాత్రమే పెట్టగలదు. కానీ ప్రత్యేక బెంచ్ అవసరం ఉందని గట్టిగా సిఫారసు చేస్తే మాత్రం అనుమతి లభించవచ్చు. చంద్రబాబునాయుడు ఈ మేరకు కర్నూలులో హైకోర్టు బెంచ్ ప్రతిపాదనకు ఆమోద ముద్ర వేసి. తదుపరి కార్యాచరణను న్యాయశాఖకు అందించారు. రాజకీయంగా చంద్రబాబు ఈ సారి ఎలాంటి అపోహలకు తావు లేకుండా నిర్ణయాలు తీసుకోవాలనుకుంటున్నారు. భారతీయ జనతాపార్టీ,




జనసేన కూడా కర్నూలులో హైకోర్టు బెంచ్ కు ఆమోదం తెలిపారు. అందరి సహకారంతో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయడానికి అన్ని అవకాశాలు ఉంటాయని భావిస్తున్నారు. గట్టి ప్రయత్నాలు చేస్తే రెండేళ్లలోపే కర్నూలులో హైకోర్టు బెంచ్ రావచ్చని అంచనా వేస్తున్నారు. రాష్ట్రం ఏర్పడిన కొత్తలో అమరావతిపై ఎక్కువ దృష్టి పెట్టారు. అలాగని ఇతర ప్రాంతాలపై నిర్లక్ష్యం చేయలేదని.. అభివృద్ధి వికేంద్రీకరణ చేశామని.. పరిశ్రమల్ని రాయలసీమకు ఎక్కువగా వచ్చేలా చేశామని టీడీపీ నేతలు చెబుతూ ఉంటారు. రాజధాని అమరావతిలో 100 ఎకరాల విస్తీర్ణంలో బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ట్రస్ట్ ద్వారా ఇంటర్నేషన్ లా స్కూల్ ఏర్పాటును ముందుకు తీసుకువెళ్లాలని సీఎం సూచించారు. బెంగుళూరుకు చెందిన నేషనల్ లా స్కూల్ ఆఫ్ ఇండియా యూనివర్సిటీ, గోవాలోని ఇండియా ఇంటర్నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ లీగల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ లాంటి ప్రతిష్టాత్మక సంస్థల తరహాలో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన అత్యుత్తమ ఇనిస్టిట్యూట్ ను అమరావతిలో ఏర్పాటు చేసే ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. జూనియర్ న్యాయవాదులకు నెలకు గౌరవ వేతనం కింద రూ.10 వేలు ఇస్తామని మేనిఫెస్టోలో చెప్పామని...ఆ మేరకు చెల్లించేందుకు ప్రక్రియ ప్రారంభించాలని సీఎం అధికారలకు సూచించారు. జూనియర్ న్యాయవాదులకు శిక్షణ కేంద్రం కోసం అకాడమీ ఏర్పాటు అంశంపైనా కసరత్తు చేయాలని సూచించారు. అనంతరం ప్రాసిక్యూషన్ విభాగంపై అధికారులు ప్రజెంటేషన్ ఇచ్చారు. ఇప్పటి వరకు నమోదైన కేసులు, రుజువైన నేరాల అంశంలో శిక్షపడే శాతం పెరగాలని...దర్యాప్తు వేగవంతంగా పూర్తి చేసే పద్ధతులను అవలంభించాలని సీఎం సూచించారు. తప్పు చేసిన వారికి శిక్ష పడుతుంది అనే నమ్మకం కలిగేలా ప్రాసిక్యూషన్ ఉండాలని సీఎం అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఆస్తులు కాపాడే విషయంలో లిటిగేషన్లు పెట్టాలే కానీ...అనవసర వివాదాలు తెచ్చేలా లిటిగేషన్ ప్రభుత్వం నుంచి ఉండకూడదని సీఎం వ్యాఖ్యానించారు. న్యాయ శాఖపై మరింత సమగ్రంగా సమీక్ష చేయాల్సి ఉందన్నముఖ్యమంత్రి...మరిన్ని వివరాలతో రావాలని అధికారులను ఆదేశించారు.కానీ ప్రజల్లో ఆ వాదన ఎక్కువగా నిలబడలేదని ఫలితాలు నిరూపించాయి. ఈ సారి అలాంటి కమ్యూనికేషన్ గ్యాప్‌కు చాయిస్ ఇవ్వకుండా చేయాలని అనుకుంటున్నారు. ప్రజల్లో ఎక్కువగా ఉన్న ప్రాంతీయ డిమాండ్ లను నెరవేర్చాలనుకుంటున్నారు. అందుకే హైకోర్టు బెంచ్ ఏర్పాటుపై నిర్ణయం తీసుకున్నట్లుగా తెలుస్తోంది.

## లడ్డూ వివాదం...
# నెయ్యి సరఫరా సంస్థకు షోకాజ్ నోటీసులు



**స్టాఫ్‌రిపోర్టర్ పెన్‌పవర్ తిరుమల, సెప్టెంబర్ 24:** తిరుపతి లడ్డూ కల్తీ ఆరోపణల నేపథ్యంలో తిరుమల తిరుపతి దేవస్థానానికి నాసిరకం నెయ్యిని సరఫరా చేసిన తమిళనాడుకు చెందిన ఓ సంస్థకు ఎఫ్ఎస్ఎస్ఏఐ షోకాజ్ నోటీసులు జారీ చేసింది. ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ (ఫుడ్ ప్రొడక్ట్స్ స్టాండర్డ్స్ అండ్ ఫుడ్ అడిటివ్స్) రెగ్యులేషన్, 2011 నిబంధనలను ఉల్లంఘించినందుకు ఏఆర్ డెయిరీ ఫుడ్ ప్రైవేట్ లిమిటెడ్ సెంట్రల్ లైసెన్స్ ఎందుకు సస్పెండ్ చేయకూడదని ఫుడ్ రెగ్యులేటర్ ఆ నోటీసులో ప్రశ్నించింది. నాలుగేళ్లుగా తిరుమల తిరుపతి దేవస్థానానికి నెయ్యి సరఫరా చేస్తున్న వారిలో దిండిగల్ లోని ఏఆర్ డెయిరీ ఫుడ్ ప్రైవేట్ లిమిటెడ్ ఒకటని మంగళగిరి (ఆంధ్రప్రదేశ్) లోని ఇన్ స్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్ డైరెక్టర్ నుంచి తమకు సమాచారం అందిందని ఎఫ్ఎస్ఎస్ఏఐ తెలిపింది. టీటీడీకి సరఫరా చేసిన శాంపిళ్లను పరీక్షల నిమిత్తం గుజరాత్ రాష్ట్రం ఆనంద్‌లోని ఎన్డీడీబీ ల్యాబ్‌కు పంపింది."మీ సంస్థ ఓ/ఐ ఏఆర్ డెయిరీ ఫుడ్ ప్రైవేట్ లిమిటెడ్ (ఎఫ్ఎస్ఎస్ఏఐ సెంట్రల్ లైసెన్స్ నంబర్ 10014042001610) ప్రమాణాలను అందుకోవడంలో విఫలమైంది. మీ సంస్థను టీటీడీ ఈవో బ్లాక్ లిస్టులో పెట్టారు..' అని నోటీసులో పేర్కొన్నారు."మీ సంస్థ తయారు చేసిన "నెయ్యి" ప్రమాణాలకు అనుగుణంగా లేకపోవడం వల్ల, మీరు ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ యాక్ట్ 2006, నియమనిబంధనలను ఉల్లంఘించారు." అని పేర్కొన్నారు."ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ (ఫుడ్ ప్రొడక్ట్ స్టాండర్డ్స్ అండ్ ఫుడ్ అడిటివ్స్) రెగ్యులేషన్, 2011 యొక్క పైన పేర్కొన్న నిబంధనలను ఉల్లంఘించినందుకు మీ సెంట్రల్ లైసెన్స్ ఎందుకు సస్పెండ్ చేయకూడదో కారణం చూపాలని మిమ్మల్ని ఆదేశిస్తున్నాం" అని నోటీసులో పేర్కొన్నారు. సెప్టెంబర్ 23లోగా సమాధానం ఇవ్వాలని, లేనిపక్షంలో ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ యాక్ట్ 2006, రెగ్యులేషన్స్ ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం తిరుపతి లడ్డూలో నాసిరకం పదార్థాలు, జంతు కొవ్వును ఉపయోగించిందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సెప్టెంబర్ 18న ఆరోపించడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. ఈ ఆరోపణలపై విచారణ జరిపేందుకు ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని నియమిస్తున్నట్టు చంద్రబాబు నాయుడు ప్రకటించారు. ఈ వివాదం దేశవ్యాప్తంగా ప్రకంపనలు సృష్టిస్తున్న నేపథ్యంలో హిందూ దేవాలయాల పవిత్రతను, వాటి 'ప్రసాదాలను' పరిరక్షించేందుకు చర్యలు తీసుకోవాలని వివిధ వర్గాలు డిమాండ్ చేస్తున్నాయి.

# కొత్త పెన్షన్లు పై సర్కార్ కసరత్తు...

**స్టాఫ్‌రిపోర్టర్ పెన్‌పవర్ కాకినాడ, సెప్టెంబర్ 24:** ఏపీ ప్రభుత్వం కొత్త పింఛన్లపై కీలక నిర్ణయం తీసుకుంది. అక్టోబర్ నుంచి కొత్త పెన్షన్లు అందించేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. గత ప్రభుత్వంలో తొలగించిన లక్షల మంది లబ్దిదారుల వివరాలను సేకరిస్తోంది. గ్రామ సభలు నిర్వహించి ఆరు అంచెల తనిఖీల తర్వాత వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగుల్లో అర్హులు, అనర్హులను గుర్తించనున్నారు. లబ్దిదారుల జాబితాను సచివాలయాల్లో ప్రదర్శించి, అనర్హుల నుంచి వివరణ తీసుకుంటారు. కేబినెట్ సబ్ కమిటీ కొత్త పెన్షన్లపై త్వరలో విధివిధానాలు ప్రకటించనుంది. కొత్త పెన్షన్లకు మంజూరుకు త్వరలో నూతన దరఖాస్తులు స్వీకరించేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తుంది. ఈ క్రమంలోనే అనర్హులను తొలగించేందుకు సిద్ధమవుతుంది. అర్హత లేకపోయినా కొందరు పెన్షన్లు తీసుకుంటున్నారని వస్తున్న ఆరోపణల నేపథ్యంలో ఏపీ సర్కార్ ఈ నిర్ణయం తీసుకుంది. అనర్హుల ఏరివేతకు కసరత్తు చేపట్టింది. గత ప్రభుత్వ హయాంలో స్థానిక నేతలు సిఫార్సులతో చాలా మంది అనర్హులకు పింఛన్లు మంజూరు చేశారనే విమర్శలు వినిపించాయి. నిజమైన అర్హతలు ఉన్న వృద్ధులు, ఒంటరి మహిళలు, వితంతువులు, దివ్యాంగులకు వివిధ కారణాలతో పింఛన్లు ఇవ్వడంలేదని విమర్శలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో అర్హులు, అనర్హులను గుర్తించాలని ప్రభుత్వం నిర్ణయించింది. వైసీపీ ప్రభుత్వం హయాలో 8 లక్షల మందికి పెన్షన్లు తొలగించారనే విమర్శలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో కూటమి సర్కార్ రంగంలోకి దిగింది. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పింఛన్ అందించాలని నిర్ణయించింది. కొత్త పింఛన్లపై విధివిధానాల రూపకల్పనకు ఐదుగురు మంత్రులతో కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. పెన్షన్లకు సంబంధించి ఒక యాప్ అందుబాటులో తీసుకొచ్చే యోచనలో ప్రభుత్వం ఉంది. ఇందులో రాష్ట్రవ్యాప్తంగా పింఛన్ దారులు సమాచారం అందుబాటులో ఉండనుంది. ప్రస్తుత లబ్ధిదారుల్లో అర్హులు, అనర్హులను గుర్తించేందుకు అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ముఖ్యంగా వితంతువులు, ఒంటరి మహిళల్లో అనర్హులను గుర్తించేందుకు కోసం ప్రత్యేక విధానాన్ని రూపొందిస్తున్నారు. అర్హులు, అనర్హుల జాబితాను రూపొందించిన తర్వాత కేబినెట్ సబ్ కమిటీ పరిశీలించి సీఎంకు అందజేయనుందిపింఛన్ల విషయంలో నెలలోపు సమగ్ర నివేదికను అందించాలని అధికారులను సీఎం చంద్రబాబు ఇటీవల ఆదేశించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో అర్హత ఉన్నా చాలా మందికి పింఛన్లు ఇవ్వలేదని, అర్హత ఉన్న ఏ ఒక్కరూ పెన్షన్ కు దూరం కాకుండా మార్గదర్శకాలు రూపొందించాలని సూచించారు. దీంతో ఎన్నికల మేనిఫెస్టో ప్రకారం 50 ఏళ్లు దాటిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు పింఛన్ అందించే హామీ అమలుకు ఇప్పటికే కసరత్తు పూర్తి చేసినట్లు సమాచారం. రాష్ట్రంలో 50–60 ఏళ్ల మధ్య ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు 15 లక్షల మంది ఉన్నట్లు అధికారులు గుర్తించారు. వీరికి పింఛన్లు మంజూరుపై కార్యాచరణ రూపొందించాలని సీఎం అధికారులను ఆదేశించారు. పింఛన్ దారుల అర్హతను నిర్ధారించే అంశంపై త్వరలోనే కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు.

# నేతలు లేక... కేడర్ డీలా...

**స్టాఫ్‌రిపోర్టర్ పెన్‌పవర్ విజయవాడ, సెప్టెంబర్ 24:** వైసీపీ అధినేత వైఎస్ జగన్ పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడంపై దృష్టి పెట్టకపోవడంపై పార్టీలో నేతల మధ్య చర్చ జరుగుతుంది. ఓటమి తర్వాత నేతలు ఓపెన్ అయిపోతున్నారు. జగన్ ఇలాగే వ్యవహారశైలి కొనసాగిస్తే పార్టీ ఎదగడం కష్టమేనని అంటున్నారు. ఎన్నికల వేళ తీసుకున్న నిర్ణయాలను వెనక్కు తీసుకుని ఇప్పటికైనా నేతలకు పట్టున్న నియోజకవర్గాల్లో వారిని ఇన్‌ఛార్జులుగా నియమిస్తే క్యాడర్ ను కాపాడుకుంటారని చెబుతున్నారు. కానీ జగన్ కు మాత్రం ఇగో అడ్డం వస్తున్నట్లుంది. అందుకే ఆయన నియోజకవర్గాల ఇన్‌ఛార్జిల నియామకంపై ఎలాంటి నియామకాలు చేపట్టలేకపోతున్నారు. జిల్లా అధ్యక్షులను మాత్రమే నియమిస్తూ మళ్లీ నేతలపై పెత్తనానికి కొందరిని వదులుతున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఎన్నికలకు ముందు అప్పటి మంత్రులు, ఎమ్మెల్యేలను అనేక మందిని నియోజకవర్గాలను బదిలీ చేశారు. ఒకరి నియోజకవర్గాలకు వేరే వారిని అప్పగిస్తూ టిక్కెట్లను కేటాయించారు. కానీ మొన్నటి ఎన్నికల్లో జగన్ వ్యూహం బెడిసి కొట్టింది. కేవలం పదకొండు నియోజకవర్గాల్లో మాత్రమే వైసీపీ విజయం సాధించింది. ఎమ్మెల్యే అభ్యర్థులను మార్చినా ఫలితం లేదు. వారిపై వ్యతిరేకత ఉందని మార్చారనుకున్నారు కానీ, తన ప్రభుత్వంపై ప్రజల్లో ఇంతటి వ్యతిరేకత ఉందని ఊహించ లేకపోయారు. అంచనా ఊహకు కూడా అందకపోవడంతోనే జగన్ అలాంటి నిర్ణయం తీసుకున్నారు. అంతా ఐప్యాక్ టీం చెప్పినట్లే చేశానంటూ చేతులు దులిపేసుకున్నారు. దీంతో అయిష?టంగానే ఆ నియోజకవర్గాలకు వెళ్లిన నేతలకు ఓటమి ఎదురు కావడంతో అక్కడ పార్టీని పట్టించుకోవడం మానేశారు. పాత వారు కూడా వదిలేశారు. దీంతో ఆ నియోజకవర్గాల్లో క్యాడర్ అనాథలుగా మారిపోయారు. నేతలు లేక క్యాడర్ కూడా చెల్లాచెదురు కాకముందే అక్కడ నియోజకవర్గాలకు ఇన్‌ఛార్జులను నియమించాల్సిన అవసరం ఉందన్నది పార్టీ నేతల అభిప్రాయం. పాత వారికే తిరిగి అవకాశమిస్తే వారు తిరిగి ఆ నియోజకవర్గాల్లో పార్టీని బలోపేతం చేస్తారంటున్నారు. కానీ జగన్ మాత్రం పార్టీని పట్టించుకోకుండా వదిలేశారు. దీంతో ఆ నియోజకవర్గాల్లో నేతలు లేకపోవడంతో క్యాడర్ ను కూటమి ఎమ్మెల్యేలు లాగేసుకుంటున్నారు. ఈ పరిస్థితుల్లో వైఎస్ జగన్ ఇలా చేతులు ముడుచుకుని కూర్చుంటే రేపు స్థానిక సంస్థల ఎన్నికల్లో కనీస పోటీ ఇచ్చేందుకు కూడా అవకాశముండదన్న కామెంట్స్ వినపడుతున్నాయి. ఇప్పటికీ వైసీపీని అభిమానించే క్యాడర్ అనేక మంది ఉన్నప్పటికీ వారికి అండగా నిలిచే నేత లేక డీలా పడిపోయింది. మరోవైపు అధికారంలో ఉన్నపార్టీ హామీలను అమలుపర్చకపోవడంతో ప్రజల్లో కొంత అసంతృప్తి బయలుదేరింది. దానిని క్యాష్ చేసుకునేందుకు లీడర్లు అవసరం. కానీ జగన్ ఇలా కాలయాపన చేస్తూ వెళితే పార్టీ చేతుల్లో నుంచి చేజారిపోతుందన్న ఆందోళన నేతల్లో కనిపిస్తుంది కాని జగన్ లో మాత్రం వీసమెత్తు కనిపించడం లేదని, తిరిగి తనవల్లనే పార్టీ పుంజుకుంటుందన్న ధోరణిలో ఉన్నారంటున్నారు నేతలు. మరి జగన్ తీసుకునే నిర్ణయంపైనే పార్టీ ఆధారపడి ఉంటుందన్నది పార్టీ బలంగా వినిపిస్తున్న టాక్.

# భారత క్రికెట్‌కు జస్ప్రీత్ బుమ్రా 'కోహినూర్ వజ్రం': రవిచంద్రన్ అశ్విన్



భారత క్రికెటర్లలో అత్యంత ఫిట్ ప్లేయర్ తానేనని పేసర్ జస్ప్రీత్ బుమ్రా చెప్పడం పట్ల నెట్టింట మిశ్రమ స్పందన వస్తోంది. ఇతర క్రికెటర్ల అభిమానులు అతడిపై ట్రోల్ చేస్తున్నారు.

తాజాగా ఈ విషయమై రవిచంద్రన్ అశ్విన్ స్పందించాడు. భారత క్రికెట్‌కు బుమ్రా ఓ కోహినూర్ వజ్రం అని పేర్కొన్నాడు. భారత జట్టు కిరీటంలో కలికితురాయి అని బుమ్రాపై ప్రశంసల జల్లు కురిపించాడు. అతనిపై విమర్శలు చేసినవారికి అశ్విన్ కాస్త చురకలు కూడా అంటించాడు.

### అసలు ఏం జరిగిందంటే..?

ఇటీవల ఓ ఇంటర్వ్యూలో బుమ్రా తన ఫిట్నెస్‌పై మాట్లాడాడు. టీమిండియాలో ఎవరు అత్యుత్తమ ఫిట్‌నెస్‌తో ఉంటారు? అని అడిగితే, దానికి బుమ్రా తన పేరే చెప్పుకున్నాడు. దానికి కారణం కూడా చెప్పాడు.

"మీరు వెతుకుతున్న సమాధానం నాకు తెలుసు. కానీ నేను ఫాస్ట్ బౌలర్ కాబట్టి నా పేరు చెప్పాలనుకుంటున్నాను" అని బుమ్రా అన్నాడు. అయితే, అందరూ కోహ్లీ పేరు చెబుతాడని అనుకున్నారు. దీంతో ఫిట్‌నెస్ విషయంలో కోహ్లీ కంటే ఎక్కువ స్థాయిలో ఉంటాడా అని ప్రశ్నిస్తూ సోషల్ మీడియాలో కామెంట్స్ వెల్లువెత్తాయి. భారత క్రికెట్‌లో ఫిట్‌నెస్ ప్రమాణాలను గణనీయంగా మెరుగుపరిచిందే కోహ్లీ అని, ఎప్పుడూ గాయాల బారినపడే బుమ్రా ఎలా ఫిట్‌గా ఉన్నట్లు? అంటూ కాంట్రావర్సీకి దారితీసింది.

### ఈ ఫిట్‌నెస్ చర్చపై బుమ్రాకు అశ్విన్ మద్దతు

ఈ చర్చలో బుమ్రా వ్యాఖ్యలను స్పిన్నర్ సమర్థించాడు. 2022లో గాయం కారణంగా బుమ్రా ఫిట్‌నెస్‌పై విమర్శలు చేసే ముందు టిప్పర్ లారీ, మెర్సిడెస్ బెంజ్ మధ్య వ్యత్యాసాన్ని అభిమానులు అర్థం చేసుకోవాలని అశ్విన్ పేర్కొన్నాడు. ఇక గాయం కారణంగా ఆ ఏడాది ఆస్ట్రేలియాలో జరిగిన టీ20 ప్రపంచకప్‌కు స్టార్ పేసర్ దూరమైన విషయం తెలిసిందే.

### బుమ్రాను టిప్పర్ లారీతో పోల్చిన అశ్విన్

అశ్విన్ తన అభిప్రాయాన్ని వివరించడానికి బుమ్రాను టిప్పర్ లారీతో పోల్చాడు. "బుమ్రా గాయపడ్డాడని మీరు టక్కున చెబుతారు. అతను ఫిట్‌గా ఎలా ఉండగలడు? బాస్.. టిప్పర్ లారీ, మెర్సిడెస్ బెంజ్ మధ్య చాలా తేడా ఉంది. టిప్పర్ లారీ దేశం మొత్తం తిరుగుతుంటుంది. భారీ లోడ్‌ను కూడా మోసుకెళ్తుంది. ఫాస్ట్ బౌలర్ కూడా టిప్పర్ లారీ లాండివాడే. ఒక్కోసారి బ్రేక్‌డౌన్ అవుతుంది. అదే బెంజ్ కారును చాలా జాగ్రత్తగా నడుపుతుంటాం" అని అశ్విన్ చెప్పుకొచ్చాడు.

### బుమ్రాను 'కోహినూర్ ఆఫ్ ఇండియా' అని ప్రశంసించిన అశ్విన్

బుమ్రాను అశ్విన్ భారత క్రికెట్‌కు కోహినూర్ వజ్రంగా పేర్కొన్నాడు. ఫాస్ట్ బౌలర్‌ను తన ఆలోచనలను స్వేచ్ఛగా వ్యక్తీకరించడానికి అనుమతించాలని అతను కోరాడు. "మీరు ఈ విషయాన్ని ఎందుకు పెద్దది చేయాలనుకుంటున్నారు? జస్ప్రీత్ బుమ్రా ఒక ఫాస్ట్ బౌలర్. అతను మండే ఎండలలో కూడా గంటకు 145 కి.మీ. వేగంతో బంతులను సంధించగలడు. భారత క్రికెట్‌కు అతడు రత్న కిరీటం" అని అశ్విన్ అన్నాడు.

# ఇరానీ ట్రోఫీ..శార్దూల్ ఈజ్ బ్యాక్.. రహానేకే పగ్గాలు

ఇరానీ ట్రోఫీకి రంగం సిద్ధమైంది. లక్నో వేదికగా భారతరత్న శ్రీ అటల్ బిహారీ వాజ్‌పేయి ఎకానా క్రికెట్ స్టేడియంలో అక్టోబర్ 1 నుంచి 5 వరకు జరుగుతుంది. రంజీ ట్రోఫీ విన్నర్ ముంబైతో ఈ మ్యాచ్ లో రెస్టాఫ్ ఇండియా తలబడుతుంది. ముంబై జట్టును రంజీ ట్రోఫీ విజేతగా నిలిపిన రహానే ఇరానీ కప్ లోనూ ముంబైకు కెప్టెన్ గా కొనసాగనున్నాడు. శస్త్ర చికిత్స తర్వాత చాలా నెలల తర్వాత శార్దూల్ ఠాకూర్ ఈ మ్యాచ్ ఆడనున్నాడు.

శ్రేయాస్ అయ్యర్, ముషీర్ ఖాన్, షామ్స్ ములానీ , తనుష్ కొటియన్ లాంటి స్టార్ ప్లేయర్లు ఈ మ్యాచ్ లో ఆడనున్నారు. ప్రస్తుతం భారత జట్టు స్క్వాడ్ లో ఉన్న సర్ఫరాజ్ ఇరానీ కప్ కోసం కాన్పూర్ నుండి లక్నోకు వెళ్లే అవకాశముంది. కాన్పూర్ టెస్ట్ ప్రారంభమైన తర్వాత కూడా సర్ఫరాజ్ లక్నోకు బయలుదేరవచ్చు. చివరి నిమిషంలో ఎవరైనా గాయపడితే తప్ప సర్ఫరాజ్ జట్టు నుంచి రిలీజ్ అవ్వడం దాదాపుగా ఖాయంగా కనిపిస్తుంది. స్టార్ ప్లేయర్లు అందరూ చేరడంతో ముంబై బలంగా కనిపిస్తుంది.టీమిండియా మాజీ వైస్ కెప్టెన్ అజింక్య రహానే ఇటీవల ఇంగ్లండ్ కౌంటీ చాంపియన్‌షిప్‌లో గాయం కారణంగా జట్టుకు దూరమయ్యాడు. ఇరానీ కప్ మ్యాచ్ నాటికి రహానే పూర్తి ఫిట్‌నెస్ సాధించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇరానీ ట్రోఫీని చివరి మూడు సార్లు రెస్టాఫ్ ఇండియానే గెలిచింది. ముంబై చివరిసారిగా 1998 లో ఇరానీ కప్ ను అందుకుంది. ఈ సారి స్టార్ ప్లేయర్లు అందరూ అందుబాటులో ఉండడంతో ముంబై టైటిల్ గెలిచే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి.





# బంగ్లాతో రెండో టెస్ట్.. సచిన్, బ్రాడ్‌మన్ రికార్డులపై కన్నేసిన కోహ్లీ



టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ బంగ్లాదేశ్ తో జరగబోయే రెండో టెస్ట్ మ్యాచ్ లో రెండు రికార్డ్స్ పై కన్నేశాడు. వీటిలో ఒకటి మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ రికార్డ్ కాగా.. మరొకటి ఆల్ టైం గ్రేట్ బ్యాటర్ బ్రాడ్ మాన్ ది. ఇప్పటివరకు కోహ్లీ తన అంతర్జాతీయ క్రికెట్ లో 26965 పరుగులు చేశాడు. మరో 35 పరుగులు చేస్తే అంతర్జాతీయ క్రికెట్ లో వేగంగా 27000 పరుగులు పూర్తి చేసుకుంటాడు. ఇప్పటివరకు ఈ రికార్డ్ సచిన్ పై ఉండగా... కోహ్లీ ఈ రికార్డ్ బ్రేక్ చేయడం ఖాయంగా కనిపిస్తుంది.

సచిన్ టెండూల్కర్,కుమార్ సంగక్కర,రికీ పాంటింగ్ మాత్రమే ఇప్పటివరకు అంతర్జాతీయ క్రికెట్ లో 27000 పరుగులు చేశారు. ఫీల్డర్ గాను టెస్ట్ క్రికెట్ లో మరో మూడు క్యాచ్ లు తీసుకుంటే సచిన్ ను అధిగమిస్తాడు. అదే జరిగితే టెస్ట్ క్రికెట్ లో భారత్ తరపున అత్యధిక క్యాచ్ లు అందుకున్న మూడో ఫీల్డర్ గా నిలుస్తాడు. ఈ ఫార్మాట్‌లో రాహుల్ ద్రవిడ్ భారత్ తరఫున అత్యధిక క్యాచ్‌లు (210) అందుకున్నాడు. వీవీఎస్ లక్ష్మణ్ 135 క్యాచ్‌లతో రెండవ స్థానంలో ఉన్నాడు.టెస్ట్ క్రికెట్ లో ఇప్పటివరకు 29 సెంచరీలు చేసిన కోహ్లీ.. మరో సెంచరీ చేస్తే బ్రాడ్ మాన్ సెంచరీల రికార్డ్ అధిగమిస్తాడు. బ్రాడ్ మన్, కోహ్లీ సంయుక్తంగా 29 సెంచరీలు సెంచరీలు చేశారు. ప్రస్తుతం టెస్ట్ క్రికెట్ లో కోహ్లీ పెద్దగా ఫామ్ లో కనిపించడం లేదు. గత రెండేళ్లలో అతని యావరేజ్ బాగా తగ్గిపోయింది. ఇటీవలే బంగ్లాతో ముగిసిన తొలి టెస్టులో తొలి ఇన్నింగ్స్ లో 6.. రెండో ఇన్నింగ్స్ లో 17 పరుగులు మాత్రమే చేసి విఫలమయ్యాడు. సెప్టెంబర్ 27 నుంచి కాన్పూర్ వేదికగా రెండో టెస్ట్ ప్రారంభమవుతుంది.

## ఇషా అద్భుతమైన రెడ్



# రాశీ వన్స్ మోర్.. స్టన్నింగ్ పిక్స్ చూశారా?

ఢిల్లీ బ్యూటీ రాశీ ఖన్నా.. యూత్ లో మంచి ఫాలోయింగ్ సంపాదించుకున్న విషయం తెలిసిందే. మద్రాస్ కేఫ్ మూవీతో సినీ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన అమ్మడు.. మనం సినిమాతో టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చింది. ఊహలు గుసగుసలాడే చిత్రంతో హీరోయిన్ గా మారింది. ఆ సినిమాలో తన యాక్టింగ్ తో అందరినీ ఆకట్టుకుంది. ఆ తర్వాత వరుసగా తెలుగు చిత్రాల్లో యాక్ట్ చేసింది. మధ్యలో విలన్ మూవీతో మలయాళం సినీ ఇండస్ట్రీలో తన లక్ ను టెస్ట్ చేసుకుంది.



ఇమైక్కా నొడిగల్ సినిమాతో కోలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చిన రాశీ ఖన్నా.. ఓ రేంజ్ లో క్రేజ్ సంపాదించుకుంది. బాలీవుడ్ లో కూడా అడుగుపెట్టి తన సత్తా చాటింది. అలా కోలీవుడ్, బాలీవుడ్, మాలీవుడ్ లో నటిస్తోంది అమ్మడు. ప్రస్తుతం చేతి నిండా ప్రాజెక్టులతో బిజీగా ఉంది. 2024లో ఇప్పటికే యోధ, అరణ్మనై 4 సినిమాలతో పలకరించింది. త్వరలో గోద్రా రైలు దహన కాండ ఆధారంగా రూపొందుతోన్న ది సబర్మతీ రిపోర్ట్ మూవీతో ప్రేక్షకుల ముందుకు రానుంది రాశీ ఖన్నా. %ూశ్రీంశీ =ఝఃం% - మహేష్ కొత్త లుక్.. ఈ హాలీవుడ్ స్టార్ స్ఫూర్తి? నవంబర్ 15న విడుదల కానున్న ఆ మూవీలో కీలక పాత్ర పోషిస్తోంది అమ్మడు. తెలుగులో చివరగా పక్కా కమర్షియల్ సినిమాతో సందడి చేసింది. ఆ తర్వాత ఇప్పటి వరకు కనిపించలేదు. ఇప్పుడు తెలుసు కదా మూవీ చేస్తోంది. స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ హీరోగా తెరకెక్కుతున్న ఆ సినిమాలో కేజీఎఫ్ బ్యూటీ శ్రీనిధి శెట్టి హీరోయిన్ గా నటిస్తోంది. రాశీ ఖన్నా సెకండ్ హీరోయిన్ గా మెరవనుంది. లాంగ్ బ్యాక్ తర్వాత టాలీవుడ్ లో సందడి చేయనుంది అమ్మడు. %ూశ్రీంశీ =ఝఃం% - అతడిపై దాడి ఆరోపణలు నిరాధారం.. ఖండించిన నటి అయితే కెరీర్ పరంగా ఎంత బిజీగా ఉన్నా.. సోషల్ మీడియాలో ఓ రేంజ్ లో మైమరపిస్తుంటోంది రాశీ ఖన్నా. క్లీవేజ్, థైస్ షోతో నెట్టింట ఎప్పటికప్పుడు హీట్ పుట్టించే పిక్స్ షేర్ చేస్తుంటోంది. గ్లామర్ డోస్ బాగా పెంచేసి.. రకరకాల ఫోటో షూట్స్ పోస్ట్ చేస్తూ కుర్రకారు గుండెల్లో గుబులు పుట్టిస్తుంటోంది. తన అందచందాలతో నెట్టింట భారీ ఫాలోవర్స్ ను పెంచుకుంటోంది. తన గ్లామరస్ పిక్స్ తో ఆకట్టుకుంటూ.. కుర్రాళ్ల మతులు పోగుడుతుంటోంది రాశీ ఖన్నా. %ూశ్రీంశీ =ఝఃం% - పొట్టి వైట్ సూట్ లో రష్మిక స్టన్నింగ్! తాజాగా క్రేజీ పిక్స్ షేర్ చేసింది. ఫ్లోరల్ డ్రెస్ వేసుకున్న బ్యూటీ.. టీ తాగుతూ నేచర్ ను ఎంజాయ్ చేస్తున్న ఫోటో పోస్ట్ చేసింది. మరోసారి థైస్ షోతో సెగలు రేపింది. వేరే లెవల్ లో అందాలు ఆరబోసింది. నవ్వుతోనే మాయ చేసింది. ప్రస్తుతం ఆమె కొత్త పిక్స్ సోషల్ మీడియాలో తెగ చక్కర్లు కొడుతున్నారు. మేడమ్ సార్ మేడమ్ అంతే అని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. లవ్ సింబల్స్ తో కామెంట్ సెక్షన్ నింపేస్తున్నారు. లైకుల వర్షం కురిపిస్తున్నారు.

## నలుపు రంగులో అనన్య కొత్త లుక్



On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, And Published at Flat No: F5 C/o M.Ramesh kumar,1st Floor, Prasanthi Appt,Sriram Nagar, Station Road, Bhanugudi, Kakinda, East Godavari -533003, Andhra Pradesh, Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2017/73154, e-mail:penpower9@gmail.com